తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 283 పేజీలు: 10+4 వెల: 6.50


ప్రముఖ తమిళనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత 5లో

పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ 6లో




# నేటినుంచి అసెంబ్లీ

## వార్షిక బడ్జెట్ సమర్పించనున్న ప్రభుత్వం

## సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వైసిపి వెల్లడి

**విజయవాడ నవంబరు10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. నాలుగు నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మొదటిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుత ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ నవంబరు చివరితో ముగియనుండడంతో అసెంబ్లీ సమావేశాల తొలిరేజే పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష వైసీపీ హాజరుకావటం లేదు. కూటమి ప్రభుత్వంలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీలే హాజరుకానున్నాయి. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు మాజీ సిఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు.
తన నివాసం నుంచే మీడియా ద్వారానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. తనకు అసెంబ్లీలో మాట్లాడ టానికి ఎక్కువ సమయం మైక్ ఇవ్వాల్సి వస్తుందేమోననే ప్రతిపక్ష హోదా ఇవ్వడం >>2

# వృద్ధి రేటు లక్ష్యం 15%



## కొత్త పాలసీలతో వివిధ రంగాలను గాడిన పెడుతున్నాం

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి

## ఆర్థికంగా ఉన్నతస్థాయిలోని వారు బడుగులకు చేయూతనివ్వాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్‌రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవ సాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై ఆయా శాఖల అధికారు లతో వర్చువల్‌గా ఇంట్రాక్ట్ అవుతున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులకు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు.
గత పభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని....దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సిఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకు వస్తున్నామని..వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సిఎంఅన్నారు. ప్రజల జీవనప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సిఎం అన్నారు.
వ్యవసాయం రంగంలో సమగ్రయాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సిఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 201415 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 >>2

# అధికారులను బెదరిస్తే ఊరుకోం



## తప్పుచేసినవారిని శిక్షించేందుకు వెనుకాడం

## ప్రాంతాల వారీగా డిఫెన్స్ కమిటీలు అవసరం: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అధికారులకు ఇంకోసారి హెచ్చ రికలు వంటివిచేస్తే సుమోటోగాచర్యలు తీసుకుంటాం. కేసులు పెడతామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీతపడినా బెదరిం పులకు దిగినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. తన వ్యక్తిగత కార్యాలయంలో అధికా రులు, స్వచ్ఛంధ సేవా కార్యకర్తలతో మాట్లాడారు. పలువురు ప్రజలనుంచి వినతి పత్రాలను స్వీకరిం చారు. కొందరి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించే ప్రయత్నం చేసారు.ఈ అంశా >>2



# కొత్త సిజెఐ నేడు ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివైచంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీనితో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్‌ఖన్నా 51వ భారత ప్రధాన >>2

## అమరావతి నిర్మాణ నిధులకు

# కేంద్రం ఆమోదం

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణ నిధులపై కీలక పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌డిఎ రాజధాని అమరావతి నిర్మాణ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంకు, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా 15 వేల కోట్ల రూపాయల మేర రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టంచేసింది. అమరావతి అభి వృద్ధి ప్రణాళిక అమలుచేయాలని, ఈ నిధులతో రాజధాని అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టా లని స్పష్టం చేసింది.
ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధికి చేపట్టా ల్సిన ప్రణాళికలు అమలు చేయాలని సిఆర్‌డిఎను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రధాన రహదా రులు, డక్ట్‌లు, డ్రెయిన్‌లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరులాంటి సదుపాయాలకు సంబం ధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు. రాజ ధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, >>2





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9676667885. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9121179380. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. **VISHNU CARS:** (TADA) CALL: 9121295081.

*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Car colour shown may vary from actual body colour due to printing on paper. Applicable Terms and condition available at Maruti Suzuki Dealerships. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offer valid for limited models and in select states only. Offers may vary subject to the model and variant purchased. Inclusive of offers available at the time invoicing. **3 years or 100 000 km whichever is earlier.



ఆదివారం జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# వృద్ధి రేటు లక్ష్యం 15%

>> ఉండగా....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా..గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి..ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఏపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే...గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని....వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో P4 విధానాన్ని అమలులోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు....సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్ లా దోహద పడాలన్నారు.



ఆదివారం అక్షయనవమి సందర్భంగా అయోధ్యలోని సరయూ నదిలో అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలాచరించిన దృశ్యం

# బెదిరిస్తే ఊరుకోం

>> లను జనసేన పార్టీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో వివరించారు. సప్త సముద్రాలు దాటినా, రిటైర్ అయినా వదిలిపెట్టమని ఐపిఎస్ అధికారుల లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరిస్తామని తెలిపారు. క్రిమినల్స్‌కి కులాలు, మతాలు ఉండవు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే కులాల వెనుక దాక్కుంటామంటే కుదరదు. ఏ కులం అయినా, మతం అయినా తప్పు చేస్తే శిక్షించి తీరాలని ముఖ్యమంత్రి గారికి, డిజిపి గారికి చెప్పాము. దీంతో పాటు ఆడ బిడ్డల సంరక్షణలో ముందుగా మట్టు పక్షం వారి పర్యవేక్షణ ఉండాలి. ఫ్రంట్ స్కౌర్ మాదిరి విలేజ్ డిఫెన్స్ సిస్టం ఉండాలి. ప్రాంతాల వారీగా మహిళా పెద్దల కలయికతో డిఫెన్స్ కమిటీలు రావాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. దీంతోపాటు విద్యార్థినులకు విద్యాలయాల్లో నిరంతర స్వీయ రక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. అటవీ అమర వీరుల త్యాగాలను వృథా కానివ్వకుండా అటవీ సంపద దోపిడికి స్మగ్లర్స్, అరాచక మూకలను ఎదుర్కొని ప్రాణాలర్పించిన వీర మరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృథా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా మనం పని చేయాలి. అటవీ సంపద పరిరక్షణలో ఒక ఐఎఫ్ఎస్ అధికారితో పాటు 23 మంది సిబ్బంది తమ ప్రాణాలు కోల్పోయారు. విధి నిర్వహణలో అశువులు బాసిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతి ప్రసాదించిన వన సంపదను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబం. భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశుపక్ష్యాదులను రక్షించే బాధ్యత మనందరిదీ. సిబ్బంది, నిధుల కొరత ఉన్నా వాటిని అధిగమించి అటవీ శాఖను బలోపేతం చేస్తాం. అటవీశాఖలో సిబ్బంది కొరత ఉన్నా అధికారులు నిబద్ధతతో పని చేస్తున్నారు. రాజకీయ నాయకులు వాళ్ల ముందర కాళ్లకు బంధాలు వేయకుండా వాళ్ల పని వాళ్లను చేసుకోనిస్తే సరిపోతుంది. కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులు ఎవరూ వాళ్ల బెదిరింపులకు బెదిరిపోరన్నారు. 20ఏళ్లు తమ ప్రభుత్వం ఉంటుందని మభ్యపెట్టి గత ప్రభుత్వంలో పోలీసు అధికారులతో ఘోర తప్పిదాలు చేయించారని, రోడ్డు మీద నిరసనను చూస్తున్న మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బందిపెట్టినా బాధ్యతగా వ్యవహరించమని కోరడం తప్ప ఏనాడూ... అంతు చూస్తామని మాట్లాడలేదన్న విషయాన్ని గుర్తు చేశారు.

## రేపు, ఎల్లుండి రాయలసీమ, దక్షిణకోస్తాలో మోస్తరు వర్షాలు!

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐఎండి సూచనల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్‌తెలిపారు. దీని ప్రభావంతో రాగల 36 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తదుపరి రెండు రోజుల్లో అల్పపీడనం పశ్చిమ దిశగా నెమ్మదిగా కదులుతూ తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు కదులుతుందని వెల్లడించారు.
ఆవర్తనం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా తూర్పుమధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉందన్నారు. దీని ప్రభావంతో మంగళ, బుధ, గురువారాల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉందన్నారు. వర్షాలు నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయం పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కొత్త సిజెఐ నేడు ప్రమాణం

>> న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతోప్రమాణ స్వీకారంచేయిస్తారు. రాష్ట్రపతిభవన్ ఇందుకు వేదిక అవుతున్నది. ఎన్నికల బాండ్లు, 370వ అధికరణం రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు చెప్పిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా కూడా ఒకరుగా ఉన్నారు. ఢిల్లీలో ఒక ప్రముఖ కుటుంబంనుంచి వచ్చిన జస్టిస్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవరాజ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్‌ఆర్‌ఖన్నాకు సమీప బంధువు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ ఖన్నా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్‌సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా పనిచేసారు. ఢిల్లీ బార్‌కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదుచేసుకున్న జస్టిస్ ఖన్నా తొలిరోజుల్లో తీస్ హజారీ కాంప్లెక్స్‌లోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేసారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా సుదీర్ఘకాలంకొనసాగారు. 2004లో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ స్టాండింగ్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాదిశాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపొందారు. నవంబరు 11న చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా బాధ్యతలుచేపట్టనున్న జస్టిస్ ఖన్నా 2025 మే 13వరకూ ఆ పదవిలో కొనసాగుతారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఖన్నా ఒకరు. కేంద్ర ప్రభుత్వం 370వ రాజ్యాంగ అధికరణం రద్దుచేయడాన్ని జస్టిస్ ఖన్నా సమర్థించారు. ఇవిఎంలు సురక్షితమైనవని, బోగస్ ఓట్ల నిర్మూలనకు కీలకపాత్రపోషించినట్లు జస్టిస్ ఖన్నా నాయకత్వంలోని ధర్మాసనమే గతంలో తీర్పు చెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తొలిసారిమధ్యంతర బెయిల్ ఇచ్చింది. పెండింగ్‌కేసులు తగ్గించడం, సాధ్యమైనంత సత్వరమే తీర్పులు ఇచ్చేందుకు ఆయన ప్రాధాన్యం ఇస్తారు.

# నేటినుంచి అసెంబ్లీ

>> లేదని జగన్ పేర్కొన్నారు. అసెంబ్లీ కంటే ముందు సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ ఆర్థిక సంవత్సరం మిగిలి ఉన్న కాలానికి బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. బిఎసి అనంతరం అసెంబ్లీ సమావేశం జరగనుంది. బిఎసిలో అసెంబ్లీ నిర్వహణ, మినిట్స్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలలో ముందుగా గవర్నర్ ప్రసంగిస్తారు. ఆపై అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. అనంతరం అసెంబ్లీ వాయిదా పడుతుంది. రెండు రోజుల తర్వాత మళ్లీ ఎపి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఎపి ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం రాష్ట్ర గవర్నర్‌ను కలిసి బడ్జెట్‌కు సంబంధించిన ఏజెండా అంశాలను వివరించారు. సోమవారం నుండి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ శాసనమండలి సమావేశాల ప్రత్యక్ష ప్రసారాలను అసెంబ్లీ మీడియా పాయింట్ నుండి మీడియా వీక్షించే విధంగా సమాచార, పౌర సంబంధాల శాఖ అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆ శాఖ జెడి సూర్యచంద్రరావు తెలిపారు. అసెంబ్లీ నుండి పాసు పొందిన మీడియా ప్రతినిధులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తిచేసారు.

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో డిజిపితో స్పీకరు అయ్యన్న పాత్రుడు సమీక్ష

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం నుండి జరుగనున్న శాసనసభ సమావేశాల నేపథ్యంలో బందోబస్తు, ఇతర ఏర్పాట్ల పై రాష్ట్ర డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమల రావు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులతో ఆదివారం తన చాంబర్లో శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్షించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ చర్యలు లేకుండా చూడాలన్నారు.అసెంబ్లీ ప్రాంగణంలోకి నల్లబ్యాడీలు ధరించి రావడం వంటి చర్యలను అడ్డుకోవాలన్నారు. ఇక నిన్నటి వరకు ఆస్ట్రేలియాలో జరుగుతున్న కామెన్‌వెల్త్ సమావేశాల్లో పాల్గొని శాసనసభ స్పీకరు అమ్యన్న ,మండలి ఛైర్మన్ మోషెన్ రాజు ఇండియా చేరుకున్నారు.

## ఇప్పటిదాకా 7లక్షల రష్యా సైనికుల మృతి
### బ్రిటన్ -చీఫ్‌ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ వెల్లడి

**లండన్, నవంబరు 10:** రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభం అయి సుమారు మూడేళ్ల పూర్తికావస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం షురూ చేసినప్పటినుంచి అత్యంత దారుణమైన ప్రతిఘటనను అక్టోబరులో రష్యాబలగాలు చవిచూసాయని బ్రిటన్‌సాయుధ దళాల అధిపతి వెల్లడించారు. అక్టోబరులో రెఓజుకు సగటున 1500 మంది రష్యన్‌సైనికులు మరణించడం లేదా తీవ్రంగా గాయపడటం జరిగిందని బ్రిటన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్‌స్టాఫ్ టోనీ రాడాకిన్ వెల్లడించారు.
రష్యా యుద్ధంలో మరణించిన తమ సైనికుల సంఖ్యను బయటికిచెప్పడంలేదని ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి దండయాత్రను ప్రారంభించినప్పటినుంచి గతనెలలో అత్యధికంగా సైనికులను కోల్పోయింది దని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆశయం కారణంగా సుమారు ఏడులక్షలమంది రష్యా సైనికులు ప్రాణత్యాగాలు చేసారన్నారు. చాలా తక్కువ భూభాగంకోసంఅధిక సైన్యాన్ని నష్టపోయిందని, రష్యా ప్రభుత్వం, రక్షణ భద్రతపై ప్రజావ్యయంలో 40శాతానికిపైగా ఖర్చుచేస్తోందని బ్రిటన్ అధికారి వెల్లడించారు. ఇపుడు పుతిన్ దేశంపై అధికభారం వేసారని, ఉక్రెయిన్‌కు బ్రిటన్ మద్దతిస్తూనే ఉంటుందని అది అధ్యక్షుడు పుతిన్‌గ్రహించుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి మా భరోసా ఎల్ల వేళలా ఉంటుందని అన్నారు. రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో ఉక్రెయిన్‌కు మద్దతుదారుల్లోబ్రిటన్‌కూడా ఒకటి. ఉక్రెయిన్‌కు బిలియన్లకొద్దీ పౌండ్లతో సైనిక సాయంతోపాటు ఆయుధాలు, బలగాలకు శిక్షణను అందిస్తోంది.

## సిఐడి కస్టడికి కుక్కల విద్యాసాగర్

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి నటీ జత్వానీ కేసులో కీలక నిందితునిగా అరెస్టు అయిన వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు విద్యా సాగర్‌ను మూడు రోజుల కస్టడీ విచారణకు కోర్టు అనుమతించింది. గుంటూరులోని సిఐడి ఆఫీస్‌కు కస్టడీ పరిధిలో కుక్కల విద్య సాగర్‌ను తరలించారు. గుంటూరు సిఐడి ఆఫీస్‌లో మూడు రోజుల పాటు సిఐడి పోలీసులు విచారించనున్నారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న కొంతమంది ఐపిఎస్ అధికారులకు ముందస్తు బెయిల్ అంశంపై హైకోర్టులో విచారణ జరుగుతుంది,.అప్పటి వరకు వారిపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 545613
2nd Prize Rs.7000/- 81553
3rd Prize Rs.3500/-
16184 30845 56897 62671 72145
76510 84366 87354 90522 92393
4th Prize Rs.200/-
1920 2826 3426 3502 4335
5358 6311 6563 6700 8946
5th Prize Rs.100/-
0877 1223 2993 3616 4115
5305 5322 6000 7917 9958
6th Prize Rs.50/-
0021 1762 3216 4484 6582 8430
0048 1844 3220 4499 6819 8484
0080 2019 3379 5391 6899 8892
0158 2042 3400 5421 6958 8916
0169 2158 3475 5432 7071 9017
0505 2194 3582 5461 7129 9065
0529 2302 3647 5586 7340 9082
0628 2344 3731 5635 7417 9141
0666 2417 3815 5698 7418 9541
0860 2575 3942 5727 7466 9558
0911 2644 4060 5852 7498 9578
1118 2676 4063 5873 7638 9618
1232 2933 4116 6181 7691 9772
1248 3038 4130 6213 7927 9909
1310 3095 4189 6300 7985 9962
1593 3111 4353 6303 8009
1654 3206 4483 6554 8131

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 771235
2nd Prize Rs.7000/- 66713
3rd Prize Rs.3500/-
08638 14871 45663 50605 79146
83959 88881 93489 96623 99308
4th Prize Rs.200/-
1423 1622 1917 2351 2808
5509 5654 7120 7394 9382
5th Prize Rs.100/-
0165 3364 4047 4493 5069
5566 5770 8345 8988 9152
6th Prize Rs.50/-
0006 2075 3504 5358 6720 8089
0291 2185 3587 5577 6900 8288
0352 2262 3603 5596 7027 8435
0406 2283 3627 5776 7044 8457
0428 2309 3818 5822 7063 8518
0559 2600 3861 5868 7096 9030
0693 2647 3886 5942 7107 9037
0694 2663 4229 5964 7380 9370
0753 2781 4233 6040 7506 9404
0769 2804 4296 6073 7536 9492
0826 2833 4370 6136 7585 9528
0957 2898 4373 6140 7682 9578
0975 2955 4676 6248 7753 9742
1585 2958 4941 6311 7778 9875
1667 3256 5079 6313 7880 9916
1875 3322 5155 6579 8020
2032 3449 5264 6667 8037

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 999152
2nd Prize Rs.7000/- 50930
3rd Prize Rs.3500/-
10893 17376 17651 38562 76035
82092 90923 91194 91216 94780
4th Prize Rs.200/-
0052 1108 3161 3705 3950
5626 6723 7136 8244 8765
5th Prize Rs.100/-
0693 1164 3124 3181 7491
7653 8636 9619 9682 9916
6th Prize Rs.50/-
0283 1716 3376 5241 7129 8569
0340 1741 3563 5255 7147 8619
0361 1769 3574 5307 7196 8670
0369 1808 3720 5612 7213 8688
0371 1878 3786 5797 7262 8836
0440 1886 3792 5993 7265 9032
0515 2115 3803 6115 7375 9114
0633 2190 3811 6144 7391 9167
0647 2350 4085 6146 7758 9178
0734 2453 4201 6421 7883 9192
0816 2475 4306 6597 7910 9211
0831 2548 4376 6629 7918 9424
1193 2636 4391 6725 8099 9547
1331 2669 4440 6920 8145 9653
1531 2706 4462 6968 8258 9854
1590 2731 4834 6972 8400
1624 2809 5017 7057 8410

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 499399
2nd Prize Rs.7000/- 34364
3rd Prize Rs.3500/-
08036 15474 19119 58076 59343
70252 80309 86199 86571 99911
4th Prize Rs.200/-
0161 0639 4519 4668 5017
5029 7669 8284 9291 9508
5th Prize Rs.100/-
0102 1114 1732 3772 4814
5025 5293 5330 8158 9560
6th Prize Rs.50/-
0051 2429 3932 5264 6760 8764
0201 2724 4286 5429 6869 8938
0298 2742 4345 5480 7054 9085
0519 2813 4444 5812 7234 9191
0563 2847 4448 5813 7441 9272
0584 2872 4457 5928 7543 9317
0755 3134 4463 6086 7549 9504
0764 3157 4533 6106 7574 9571
0912 3218 4547 6107 7647 9572
1024 3219 4579 6109 7663 9753
1514 3242 4600 6169 7806 9754
1558 3274 4706 6191 7826 9849
1751 3565 4898 6263 7965 9871
1813 3628 5023 6279 8099 9914
1869 3680 5068 6299 8226 9948
2054 3785 5146 6580 8244
2324 3915 5224 6648 8639

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 153583
2nd Prize Rs.7000/- 80188
3rd Prize Rs.3500/-
25530 42136 45000 52307 53584
58863 62414 89568 94916 98172
4th Prize Rs.200/-
0284 1496 2612 3440 4652
5421 6653 8808 9121 9755
5th Prize Rs.100/-
0620 1372 1530 2214 2639
3500 5142 7852 8455 9051
6th Prize Rs.50/-
0076 1464 3558 5322 6733 9192
0139 1656 3565 5337 6736 9327
0172 1841 3760 5383 6952 9329
0195 1949 3829 5429 7114 9342
0243 1987 3863 5447 7152 9429
0295 2089 3877 5868 7217 9461
0300 2218 4103 5976 7384 9483
0376 2328 4145 6146 7575 9491
0381 2573 4233 6153 7975 9525
0483 2576 4362 6188 8053 9597
0493 2664 4372 6227 8643 9649
0587 2885 4394 6354 8702 9824
0673 2954 4649 6523 8706 9859
0765 2989 4721 6582 8716 9938
1014 3082 4819 6594 8737 9982
1135 3468 5075 6670 8904
1177 3483 5259 6709 8998

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 468190
2nd Prize Rs.7000/- 80091
3rd Prize Rs.3500/-
09751 11879 16771 17195 17370
25199 26790 28018 73276 83306
4th Prize Rs.200/-
1506 1750 2317 2672 4943
5100 5296 7521 8044 9895
5th Prize Rs.100/-
2873 2877 2895 4225 5113
5889 6015 6244 8670 8937
6th Prize Rs.50/-
0042 1619 3385 4954 6523 8369
0158 1958 3644 5079 6823 8416
0176 1996 4005 5205 6962 8428
0177 2161 4201 5275 7014 8492
0221 2170 4231 5306 7109 8498
0240 2279 4365 5319 7141 8788
0298 2340 4406 5769 7148 8823
0319 2640 4415 5777 7215 8986
0599 2872 4545 5783 7403 9004
0820 3028 4633 6054 7405 9178
0883 3156 4657 6101 7621 9343
0892 3178 4689 6112 7667 9495
1149 3182 4821 6273 7853 9529
1288 3328 4847 6292 7902 9645
1318 3334 4850 6354 8098 9781
1324 3346 4862 6365 8169
1478 3370 4938 6460 8198

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 967962
2nd Prize Rs.7000/- 56565
3rd Prize Rs.3500/-
37552 63563 89275 90080 92367
93889 96086 97339 98251 98618
4th Prize Rs.200/-
0421 2668 3818 4557 5926
6988 7215 8454 9015 9663
5th Prize Rs.100/-
2993 3809 4257 4529 5240
7216 7668 8481 8842 9574
6th Prize Rs.50/-
0100 1482 3740 5706 7221 8511
0221 1502 3785 5745 7254 8577
0253 1588 3912 5754 7270 8588
0264 2290 3942 5903 7389 8686
0292 2340 4149 6084 7390 8877
0299 2353 4180 6133 7411 8884
0314 2405 4253 6134 7447 8947
0326 2570 4275 6433 7558 9383
0339 2861 4380 6460 7765 9516
0368 2956 4579 6471 7778 9570
0485 3013 4659 6724 7953 9637
0534 3034 4689 6830 8001 9680
0712 3100 5095 6870 8081 9826
0824 3139 5294 7061 8177 9863
0970 3167 5301 7077 8329 9993
1107 3228 5511 7120 8376
1399 3631 5683 7205 8410

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 528651
2nd Prize Rs.7000/- 58518
3rd Prize Rs.3500/-
02318 05781 17597 21942 30953
43305 67450 70905 71451 72263
4th Prize Rs.200/-
0083 0569 0990 1370 1583
2797 3065 6081 7261 8754
5th Prize Rs.100/-
1258 1386 1591 2374 3124
6841 7436 8772 9627 9657
6th Prize Rs.50/-
0005 1195 2669 4830 6207 8765
0264 1231 2715 5112 6566 8852
0286 1367 2859 5169 6630 8867
0293 1379 3059 5294 6694 8891
0295 1397 3404 5465 6723 9073
0506 1434 3520 5487 6924 9081
0553 1504 3557 5521 7075 9092
0564 1578 3699 5539 7231 9217
0629 1699 3970 5612 7440 9337
0770 1868 4252 5689 7551 9450
0812 1924 4330 5807 7604 9581
0854 2063 4374 5834 7632 9605
0879 2200 4516 6057 7741 9698
0961 2234 4565 6095 7792 9769
1021 2348 4582 6112 8174 9856
1100 2380 4602 6196 8196
1101 2631 4697 6204 8331

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 722414
2nd Prize Rs.7000/- 65822
3rd Prize Rs.3500/-
01061 11564 23479 36386 49673
56233 77052 79737 80499 96843
4th Prize Rs.200/-
0766 1202 1278 4053 4131
6005 6644 7148 8324 8349
5th Prize Rs.100/-
2900 2940 3624 5061 5258
6522 7113 7226 8086 8368
6th Prize Rs.50/-
0098 2065 3869 5823 7233 8575
0107 2103 3886 5867 7238 8646
0168 2126 3993 5916 7239 8766
0322 2138 4041 5948 7254 8853
0408 2295 4171 5986 7309 8873
0438 2367 4235 6148 7342 8917
0524 2368 4339 6155 7389 8973
0957 2467 4423 6223 7518 9250
1010 2590 4499 6256 7784 9253
1283 2982 4609 6392 7798 9269
1348 3013 4624 6437 7986 9565
1476 3262 4756 6612 8111 9630
1524 3349 4871 6935 8122 9690
1526 3475 5016 6958 8123 9791
1621 3517 5130 6994 8251 9976
1914 3797 5704 7042 8405
1959 3824 5790 7191 8513

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 534107
2nd Prize Rs.7000/- 35641
3rd Prize Rs.3500/-
12388 23665 27857 29590 41752
67333 73622 75501 94489 98138
4th Prize Rs.200/-
2496 3335 4315 7338 7594
8085 8205 9362 9638 9910
5th Prize Rs.100/-
0843 1774 1984 2781 4436
5442 6745 7362 9433 9938
6th Prize Rs.50/-
0146 2626 3997 6356 7288 8609
0155 2694 4180 6490 7454 8630
0465 2730 4329 6533 7502 8653
0609 2839 4335 6652 7621 8659
0672 3024 4413 6676 7676 8763
1001 3051 4640 6686 7686 8859
1130 3229 4718 6721 7775 8967
1150 3230 4762 6743 7816 9027
1346 3358 5035 6756 7856 9240
1410 3380 5043 6770 7895 9531
1667 3390 5414 6807 7940 9568
1762 3452 5422 6911 8032 9709
2272 3568 5522 6960 8140 9863
2350 3598 5736 7138 8241 9877
2414 3646 5770 7171 8258 9983
2444 3866 5851 7188 8336
2568 3867 5980 7199 8537

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 719375
2nd Prize Rs.7000/- 57732
3rd Prize Rs.3500/-
17479 25741 39670 41182 58065
69808 71537 84586 85760 91573
4th Prize Rs.200/-
0058 2375 2378 4750 5440
5895 7054 7313 7704 7909
5th Prize Rs.100/-
1291 1836 2305 2884 5003
5761 6371 6704 9168 9900
6th Prize Rs.50/-
0064 2069 4302 5623 6815 8354
0144 2079 4472 5708 6825 8355
0171 2717 4549 5966 7178 8709
0277 3001 4705 6014 7272 8827
0293 3046 4811 6041 7277 8911
0378 3076 4836 6049 7330 9001
0431 3112 4859 6104 7379 9220
0830 3210 4917 6210 7410 9232
0922 3316 4954 6252 7490 9264
0963 3442 5019 6262 7535 9324
1398 3511 5079 6281 7645 9405
1607 3693 5088 6304 7757 9464
1697 3819 5160 6387 7789 9523
1701 3918 5235 6556 7815 9570
1727 3974 5287 6623 7911 9942
1790 3998 5450 6679 8080
1988 4047 5456 6710 8116

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 218996
2nd Prize Rs.7000/- 37604
3rd Prize Rs.3500/-
14689 26483 31846 49754 56723
68877 79524 83611 84500 86745
4th Prize Rs.200/-
0958 0982 1386 1475 2992
3868 5017 5122 6447 7594
5th Prize Rs.100/-
1105 1237 1996 2475 2932
3013 3132 7026 7076 9419
6th Prize Rs.50/-
0095 1368 3453 4574 6654 7871
0101 1426 3546 4599 6710 8208
0114 1444 3664 4838 6755 8233
0181 1479 3671 4920 6774 8275
0219 1519 3787 5003 6836 8318
0274 1601 3822 5018 6867 8380
0456 1613 3910 5094 6914 8540
0480 1737 3996 5147 6922 8550
0568 1857 4036 5321 6951 8582
0593 2103 4063 5401 6960 8814
0653 2137 4128 5720 7054 8878
0842 2212 4219 5757 7215 9074
0849 2283 4337 5827 7292 9370
0895 2490 4340 5892 7566 9632
1015 2598 4353 6240 7646 9722
1045 2791 4370 6313 7657
1313 2819 4523 6548 7793

## బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలి
### విఆర్ఓ సంఘం రాష్ట్రాధ్యక్షుడు భూపతిరాజు

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త:** ఈనెల 11న జరిగే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించి దశల వారిగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడులు సిఎం చంద్రబాబు నాయుడును, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దశలవారీగా తమ సమస్యలు పరిష్కరిస్తారని ఆశించి ఎన్నికల్లో పనిచేశాయని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలవుతున్నా, ఎన్నో క్యాబినెట్ సమావేశాలు జరిగినా ఉద్యోగుల సమస్యలపై చర్చించలేదన్నారు. ఈనెల 11న జరిగే బడ్జెట్ సమావేశాల్లో అయినా ఉద్యోగుల సమస్యలపై చర్చించి పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్‌ను అభ్యాన్స్‌లో పెట్టారు గానీ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, ఇప్పుడున్న ఉద్యోగులు సిపిఎస్‌లో వున్నారా, జిపిఎస్‌లో వున్నారా అనేది గందరగోళంగా వుందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు వెంటనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటన, పిఆర్‌సి కమిషన్ నియామకం, పెండింగ్ డిఎలు, బకాయిలు. సరెండర్ లీవులు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు.

## నిర్మాణ నిధులకు కేంద్రం ఆమోదం

>> ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా 15 వేల కోట్ల రూపాయల మేర రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టంచేసింది.

**సిఆర్‌డిఎ ప్రతిపాదనలకు ఆమోదం:** అమరావతి రాజధాని సుస్థిర అభివృద్ధికి సిఆర్‌డిఎ సమర్పించిన పతిపాదనలు ఇచ్చారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్టు వెల్లడించారు. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఎపి సిఆర్‌డిఎ కమిషనర్‌కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

**అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు సిఆర్‌డిఎ కమిషనర్ వద్దే:** అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులతో పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. సిఆర్‌డిఎ కమిషనర్ అధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం, మంగళవారం ఢిల్లీలో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రుణ సహకారంపై సిఆర్‌డిఎ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒప్పందం కుదుర్చుకోనున్నారు. ఇప్పటికే ఎడిబి ఇచ్చే నిధుల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో సీఆర్‌డీఏ ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి చేసింది.అందుకు అనుగుణంగా ఇప్పుడు రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసంపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

## వైసిపికి నల్లపరెడ్డి రాజీనామా

**కోట, నవంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆదివారం తన పదవికి, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి జిల్లా కోటలోని ఎన్‌సిఆర్ నివాసంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వినోద్‌కుమార్‌రెడ్డి ఈమేరకు ప్రకటనచేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపిపిగా, మండల కన్వీనర్‌గా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వైసీపీలో జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేశానని చెప్పారు. అయితే వ్యక్తిగత కారణాలతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులందరినీ కలుపుకొని పోతానని, పార్టీ నాయకులంతా తమ కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, జలీల్‌బాషా, నెల్లూరు మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు మొబిన్‌బాషా, షంషుద్దిన్, దారా సురేష్, వార్డు సభ్యులు వైసీపీకి రాజీనామా చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 11-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
దశమి సా.6.47
శతభిష ఉ.9.39
వర్జ్యం : మ.3.35-5.03
దు.మ.12.22-1.08, 2) మ.2.39-3.25
శుభసమయం:ఉ.6.15-7.15
2) సా.5.15-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. దూరప్రాంతనుండి వచ్చిన వార్త ఆశ్చర్యపరుస్తుంది.

**మిథునం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**కర్కాటకం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారుతారు.

**కన్య :** సోదరుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కాంట్రాక్టులు దక్కుతాయి. సంబంధబాంధవ్యాలు మెరుగుపడతాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. సన్నిహితుల సాయంతో ముందడుగువేస్తారు.

**ధనుస్సు:** సంతానం విదేశాలలో విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లభాలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కుంభం:** ఎంతటి వారినైనా మాటలతో ఆకట్టుకుంటారు. రాజకీయ రంగాలవారికి కొంత కలిసివచ్చే కాలం.

**మీనం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. జీవిత భాగస్వామినుండి ధన లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై
# సస్పెన్షన్ వేటు

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గవర్నర్ ఆదేశాల నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ జనరల్ ఢిల్లీలో ఉన్న సమయంలో, ఆయన పేరుతో డీజీపీ కార్యాలయానికి విజయ రాజు లేఖ రాసినట్టు గుర్తించారు. గత అసెంబ్లీ చీఫ్ మార్షల్ దియో ఫిలస్ పై అసెంబ్లీలో ఎలాంటి రిమార్కు లేదని విజయరాజు ఆ లేఖలో పేర్కొన్నారు. అప్పటికే దియో ఫిలస్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక వచ్చినప్పటికీ, విజయరాజు డీజీపీకి లేఖ రాయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తన పేరు మీద లేఖ రాయడం, దియో ఫిలస్ సత్ప్రవర్తనతో కూడిన వ్యక్తి అని విజయరాజు పేర్కొనడం పట్ల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆ మేరకు నివేదికను గవర్నర్‌కు పంపించారు. గవర్నర్ సిఫారసుల మేరకు అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి విజయ రాజుపై సస్పెన్షన్ వేటు వేశారు.

## తెలుగు రాష్ట్రాలకు కొత్త రైల్వే ప్రధాన వైద్యాధికారి

**గుంతకల్లు రైల్వే,నవంబరు 10,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రధాన వైద్యాధికారిణి(పిసియండి) గా ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసు క్యాడర్‌కు చెందిన డాక్టర్ నిర్మలా నరసింహన్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్మెంట్ ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ సికె వెంకటేశ్వర్లు ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో సదరన్ రైల్వే పిసిఎండిగా పనిచేస్తున్న నిర్మలా నరసింహన్‌ను రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ సిఎండిగా నియమించింది. కాగా డాక్టర్ నిర్మలా నరసింహన్ స్థానంలో ప్రస్తుతం సదరన్ రైల్వేలో పనిచేస్తున్న డాక్టర్ రంగనాథన్ కళ్యాణి మునుస్వామి(యస్ కళ్యాణి)ని సదరన్ రైల్వే సిపిఎండిగా నియమించినట్లు ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు.



# వ్యవస్థీకృత నేర రాజకీయాల్లో చంద్రబాబు
## బరితెగింపు: జగన్

**విజయవాడ నవంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్గనైజ్డ్ క్రైమ్‌తో కూడిన పాలిటిక్స్ సాగిస్తూ చంద్రబాబు మరింతగా బరి తెగించారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు.ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలన, మోసాలు, వైఫల్యాల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చంద్రబాబు సృష్టించిన అబద్ధాన్ని ఎల్లో మీడియా మోయడం ఆ తర్వాత ఆ పార్టీల నాయకులు ,వారిని మోస్తున్న అధికారులు ప్రజల్లో అశాంతిని రేపేలా చేయడం ఒక పన్నాగం ప్రకారం జరిగాయని ఎత్తి చూపారు. సోషల్ మీడియాపై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ఎండగడుతూ శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే దొంగే ఎదుటివారిని పట్టుకుని దొంగా అన్నట్టుగా చంద్రబాబు తీరు ఉంది. నలభై ఏళ్లుగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న చంద్రబాబు ఇప్పుడు కూడా అదే చేస్తూ ఎదుటివారి మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తన స్కాంలు బయట పడుతున్నాయని తాను చేసిన అవినీతి బయటకు వస్తోందని తన పాలనా వైఫల్యాలను ప్రజలముందు ఉంచుతున్నారనే దురహంకారంతో ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా గొంతు విప్పుతున్నవారిని, ముఖ్యంగా చంద్రబాబు తప్పులను నిలదీస్తున్న యువతను లక్ష్యంగా చేసుకుని చట్టవిరుద్ధంగా అన్యాయంగా అక్రమంగా అరెస్టుఉ చేస్తున్నారు. తన అడుగులకు మడుగులొత్తే పోలీసులను వాడుకుంటూ వారిపై భౌతికదాడులు చేయిస్తూ హింసిస్తున్నారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైం కాదా? ఎలాగూ చంద్రబాబు చేతిలోనే దాదాపుగా అన్ని పేపర్లు ఉన్నాయి. కాస్తోకూస్తో ప్రజాసమస్యలపై గొంతు విప్పే టీవీలను కూడా వ్యవస్థీకృతంగా దెబ్బతీశారు. కేబుల్ ఆపరేటర్లపైఒత్తిడి తెచ్చి వాటి ప్రసారాలను ప్రజలకు చేరనీయకుండా పలుమార్లు కట్ చేశారు. ఒక చంద్రబాబు కొరుకుడుపడనిది ఒకే ఒక్కటి. అదే సోషల్ మీడియా. అందుకే చంద్రబాబు ఇలా బరితెగిస్తున్నారు. ఇలా ఒక చేత్తో తన మీడతియాను మరో చేత్తో వ్యవస్థలను ఆ వ్యవస్థల్లోని తన మనుషులను వాడుకుని నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు చేస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చూస్తూనే ఉన్నాం. మరి ఆర్గనైజ్డ్ క్రైమ్స్‌కు పాల్పడుతున్నది ఎవరు? అనేది తెల్చి చెప్పాలన్నారు.

# పదవులను బాధ్యతగా భావించాలి
## అహంకారం వద్దు: నామినేటెడ్ పదవులు పొందినవారికి సిఎం చంద్రబాబు సూచన

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సీఎం చంద్ర బాబునాయుడు సూచించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆయన నామినేటెడ్ పదవులు పొందినవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. అందు బాటులో ఉన్నవారికి పలు మార్గ దర్శకాలు జారీ చేసారు. పోరాటం, కష్టం, త్యాగం, పని తీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని వెల్ల డించారు. 30వేల దరఖాస్తులు పరిశీలించి తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో అవకాశం కల్పించామన్నారు. వేధింపులకు గురైన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చామన్నారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు జరిగాయని పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 ఛైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేసింది. రెండో లిస్టులో ఏకంగా 62 మందికి ఛైర్మన్ పదవులు సలహాదారు పదవులు కట్టబెట్టిందన్నారు. 60 రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు కాగా క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొ న్నారు. గత 5 ఏళ్ల పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన్నట్లు గుర్తు చేశారు.



# చేనేతలను అన్ని విధాలా ఆదుకుంటాం
## కొలనుకొండలో పద్మశాలి భవన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబరు 10,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుం టామని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి-విజయవాడ బైపాస్ లోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇం టర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకు స్థాపన కార్యక్రమానికి విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్‌కు శంకుస్థాపన చేశారు.పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంప తులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు పిఐడబ్ల్యూఏ సభ్యులు,కూటమి నేతలు,కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.17ఏళ్ళక్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తుంది.పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు.చేనేత మహి ళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని తెలిపారు.

పిఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలసి ఫోటోలు దిగారు.



# ఫిబ్రవరి 23న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష
## త్వరలో అధికారిక ప్రకటన

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2 ప్రధాన పరీక్షను ఫిబ్రవరి 23న నిర్వహించాలని ఏపీపీఎస్సీ ఆలోచిస్తున్నట్లు సమాచారం ఇందుకుగాను అసెంబ్లీ మీడియా పాయింట్ నుండి అసెంబ్లీ శాసన మండలి సమావేశాల ప్రత్యక్ష ప్రసారాలు ప్రభుత్వాన్ని సంప్రదించిన తరువాత అధికారిక ప్రకటనను విడుదల చేయనున్నట్లు సమాచారం. గ్రూప్ 2 ప్రధాన పరీక్ష తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 5వ తేదీన జరగాల్సి ఉంది. డీఎస్సీ నోటిపికేషన్ జారీ, పరీక్షా కేంద్రాల గుర్తింపు. అభ్యర్థుల సన్నద్ధతను దృష్టిలో పెట్టుకొని ఈ తేదీని నిర్ణయించినట్లు ఏపీపీఎస్సీ గతంలో వెల్లడించింది. అయితే డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా పడడంతో పాటు అభ్యర్థుల నుంచి వస్తున్న వినతులు మేరకు గ్రూపు 2 ప్రధాన పరీక్ష తేదీని జనవరి 5వ తేదీనుంచి ఫిబ్రవరి 23వ తేదీకి మార్చేందుకు ఏపీపీఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతేడాది డిసెంబర్ 7న 897 ఉద్యోగాల భర్తీకి గత ప్రభుత్వం గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రూప్2 కు 483535 మంది అభ్యర్థులు అప్లికేషన్లు పెట్టుకోగా ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 4 లక్షల 4వేల 37 మంది హాజరయ్యారు వారిలో 92250 మంది అబ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హతసాధించారు.ఈ ఏడాది జులై 28న మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే అభ్యర్థుల విజ్ఞప్తితో కూటమి సర్కార్ పరీక్ష తేదీని వాయిదా వేశారు. పెండింగ్‌లో ఉన్న ఖాళీల భర్తీకి కార్యాచరణ రూపొందించి వచ్చే ఏడాది జనవరి 5న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. అయితే సమయం తక్కువగాఉండటం వల్ల మరింత సమయం ఇవ్వాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాప్రతినిధులు సైతం పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్ పర్సన్‌ను కలిసి ఫిబ్రవరిలో మెయిన్స్ పరీక్షను నిర్వహించాలని కోరారు. నిరుద్యోగ అభ్యర్థులు ప్రజా ప్రతినిధుల నుంచి పెద్దెత్తున విజ్ఞప్తులు రావడంతో గ్రూపు 2 మెయిన్స్ పరీక్ష తేదీని మార్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. జనవరి 5వ తేదీ జరగాల్సిన పరీక్షను నెలరోజులకుపైగా గడువు పెంచి ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని ఏపీపీఎస్సీ యోచిస్తోంది. దీనిపై ప్రభుత్వాన్ని సంప్రదించాక అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరిట రూ.18లక్షలు స్వాహా
## ఈ స్కామ్‌లో సిబిఐ కోర్టు సంచలన తీర్పు
## నిందితులకు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష

**గుంతకల్లురైల్వే,నవంబరు 10,ప్రభాతవార్త:** అత్యాశ ఎప్పుడు అనర్థమే" అన్నారు పెద్దలు. తమ ఆశలను,కలలను సాకారం చేసుకొనేందుకు కష్టించి చెమటోడ్చి పనిచేసి తమ కలలను సాకారం చేసుకోవాలి గానీ అన్నం పెట్టే కన్నతల్లి లాంటి మాతృసంస్థ కళ్లకే గంతలు కట్టి మోసంతో అక్రమంగా రూ.18లక్షలను స్వాహా చేసిన రైల్వే సిబ్బందికి బెంగళూరు సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2.35లక్షల జరిమానాను విధించారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నైరుతి రైల్వే,బెంగళూరు డివిజన్, పెనుకొండ రైల్వే స్టేషన్‌లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో పర్సనల్ బ్రాంచ్ క్లార్క్‌గా పనిచేస్తున్న షాదాబ్ ఖాన్‌తో పాటు బెంగళూరులోని సీనియర్ డిపిఓ కార్యాలయంలో డిస్పాచ్ సెక్షన్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న యం నాగరాజ్,సీనియర్ డిఎఫ్ఎం కార్యాలయంలో అకౌంట్స్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పద్మినీలు ముగ్గురు కలిసి రైల్వేకు నష్టం కలిగించే మోసపూరిత ముందస్తు వ్యూహంలో భాగంగా పెనుకొండలోని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేసే 16మంది కార్మికుల పేరిట దరఖాస్తులు, ట్యూషన్,హాస్టల్ సబ్సీడీ ఫీజులకు సంబంధించి ఎలాంటి బిల్లులు,రశీదులు లేకుండానే రీయింబర్స్‌మెంట్ పేరిట ఫీజుల మొత్తం రూ.18లక్షలను ఎడిట్ లిష్టు,వేతనాలకు సంబంధించిన బిల్లులలో మోసపూరితంగా చేర్చి స్వాహా చేశారన్న ఆరోపణలపై సిబిఐ 2016ఏప్రిల్ 27న కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అనంతరం అదేఏడాది నవంబరు 21న విచారణ అనంతరం సిబిఐ నిందితులపై నమోదైన అభియోగాలపై విచారణ చేసి దోషులుగా గుర్తించి చట్టప్రకారం తగిన శిక్ష విధించాలని పేరొ ్కంటు చార్జ్‌షీటు దాఖలు చేసింది. దీంతో సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ట్రైల్స్ నిర్వహణ అనంతరం నిందితులను దోషులుగా నిర్ధారించి నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2.35లక్షల జరిమానాను విధించిందని సిబిఐ అధికార వర్గాలు తెలిపాయి.

# కోర్టు భవనాల నిర్మాణం పటిష్టంగా జరగాలి
## హైకోర్టు న్యాయమూర్తులు

**విజయనగరం, నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ లేని విధంగా విజయనగరం జిల్లా కోర్టుకు ఆధునిక వసతులతో భవన సముదాయం నిర్మాణానికి రూ.వంద కోట్లుమంజూరైన నేపథ్యంలో ఈ జిల్లాకు గతంలో అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా పని చేసిన పలువురు న్యాయమూర్తులకు, జిల్లా వాసులైన హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా బార్‌అసో సియేషన్ మానవేంద్రనాద్‌రాయ్ మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ దృడ సంకల్పం వల్లే ఈ ప్రాజెక్టు ఇంత వేగంగా కార్యరూపం దాల్చిం దన్నారు. బార్ సభ్యుల కృషితో పాటు తన తోటి హైకోర్టు న్యాయమూర్తుల సహకారం, జిల్లా వాసిగా



న్యాయమూర్తులను సత్కరిస్తున్న విజయనగరం బార్ అసోసియేషన్ సభ్యులు

కూడిన నూతన భవన సముదాయం మంజూరైందని, భవన నిర్మాణాలు సుదీర్ఘకాలం పాటు నిలిచేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు సూచించారు. ముఖ్యంగా యువ న్యాయవాదులే ఈ భవనాల్లో న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేయనున్నందున వారిపైనే భవనాల నిర్మాణం, నిర్వహణ బాధ్యత అధికంగా ఉంటుందన్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ చూపిన ఐక్యత, పట్టుదల, సంకల్పంతోనే నూతన భవనాల మంజూరు సాకారమైందని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులుగా, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా తమవంతు పాత్రను నిర్వర్తించామని హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రానికి న్యాయమూర్తులను అందించడంలో విజయనగరం ముందంజలో ఉందన్నారు. విజయనగరంజిల్లా కోర్టు నూతన ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక అభినందన సభ ఆదివారం నిర్వహించారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాద్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దోనాడి రమేష్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ కె.మన్మధరావు, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తదితరులను శాలువ, మెమెంటోతో విజయనగరం, విశాఖ, పార్వతీపురం జిల్లాల బార్ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ చీకటి సొంత జిల్లాకు న్యాయవ్యవస్థ పరిధిలో ఏదైనా చేయాలనే తపన తోడై భవనాల మంజూరు త్వరగా సాకారమైందన్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యతగా జరిగేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. యువ న్యాయవాదులకు నూతన కోర్టు భవనం ఒక దేవాలయం, విద్యాలయం వటిదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు ఎ.హరీష్ తదితరులు కూడా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి ఆశీస్సులతో ఆనందం: పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ భతృహరిమహతాబ్,సభ్యులు తెలిపారు.ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ శుభాలు కలగాలి: మంత్రి పార్థసారథి

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ బాగుండాలని, అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని నిరతంరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారధి ఆకాంక్షించారు. ప్రజలకు అన్ని విధాలా మంచిజరగాలని ప్రార్థించారు. ఆదివారం ఉద యం మంత్రి దంపతులు తలనీలాల మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శిం చుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 13న కైశికద్వాదశి ఆస్థానం
## వేకువజామునే ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో 13వతేదీ బుధవారం వేకువజామున కైశిక ద్వాదశి ఆస్థానం జరగనుంది. ఆ రోజు సూర్యోదయానికి ముందే ఆలయంలో కొలువైన శ్రీదేవిభూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు వేంచేపుచేసి మాఢవీధుల్లో ఊరేగిస్తారు. ఏడాదిలో ఒక్క కైశికద్వాదశిరోజు మాత్రమే ఈ ఊరేగింపు ఉంటుంది. అనంతరం ఆలయం లోపల బుధవారం ఉదయం 6గంటల నుండి 7.30వరకు ఆస్థానం పురాణపారాయణం నిర్వహిస్తారు.

## అభివృద్ధి,సౌకర్యాలు కల్పనపైనే తొలి ప్రాధాన్యత
## 18న టిటిడి ధర్మకర్తలమండలి తొలి సమావేశం

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణ, పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకమైన తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి తొలిసమావేశం ఈనెల 18వతేదీ తిరుమలలో జరగనుంది. తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పలు అభివృద్ధికి సంబంధించి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన టిటిడి బోర్డు ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇదేగాక తిరుమల తిరుపతిదేవస్థానం ఉద్యోగుల సంక్షేమం, ఇళ్లస్థలాల అంశం , డిసెంబర్ 31వతేదీ అర్ధరాత్రి 2025 నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభం దర్శనాలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ప్రధానంగా సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యం చేసే అంశం, శాశ్వతతాగునీటి సమస్య పరిష్కారం, స్వతహాగా నెయ్యి తయారీ వంటి అంశాలపై చర్చించ నున్నారు. గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తల మండలిలో కల్తీ నెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారి పట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది. మరీ ఛైర్మన్ బిఆర్‌నాయుడు నేతృత్వంలో జరగనున్న తొలిసమావేశంలో ఎలాంటి నిర్ణయాలకు ప్రాధాన్యత ఉంటుందనేది చూడాల్సిందే. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాయుడు తన తొలి ప్రసంగంలోనే తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే కొలువుదీరిన నూతన బోర్డులో సభ్యులకు దర్శనాలకు సంబంధించి కోటా కూడా వెల్లడైంది.

ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయిం చేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగు నెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

## రేపు దత్తక్షేత్రంలో శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం

**తిరుమల,నవంబరు10ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో వెలసిన అవధూత శ్రీదిగంబర దత్తాక్షేత్రస్వామి మందిరంలో 12వతేదీ రేపు ఉదయం శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం నిర్వహిస్తున్నారు. ఆలయం ప్రాంగణంలో ఉదయం 9గంటల నుండి దత్తాత్రేయ స్వామి బృందావనాన్ని భక్తుల చేతులమీదుగా 108 ఘటాలతో క్షీరాభిషేకం చేసే అవకాశం ఉందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



## 15న కొండపై కార్తీకదీపం

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారు వాకిలిలోపల కులశేఖరపడి, రాముల వారిమేడ, ద్వారపాలకులు,



బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహ స్వామి ఆలయం, వరదరాజ స్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్క రిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు.

# అసెంబ్లీ సమావేశాలకు జగన్‌తప్పనిసరిగా హాజరుకావాలి: సిపిఐ కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రభుత్వం తొలిరోజే పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో వైకాపా అధినేత జగన్ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుల తరపున ప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో అధికార పార్టీని ప్రశ్నించే వారే లేరని తెలిపారు. తెదేపా, భాజపా, జనసేన కూటమిగా అధికార పక్షంలో ఉన్నారని చెప్పారు. వైకాపా ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రజల తరపున సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. దురదృష్టవశాత్తు రాష్ట్ర రాజకీయాల్లో వ్యక్తిగత మహిళలపై విమర్శలు ఎక్కువైపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత విమర్శలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలంటే జగన్ తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలన్నారు.



వార్త

కొంత మందిని అదృష్టం వరిస్తుంది, చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.

-ఎమర్సన్

# ట్రంప్‌రాకతో చైనాకు తప్పని చిక్కులు!

అగ్రరాజ్యం అమెరికాలో పాలన మార్పిడి జరగడంతోనే ఇప్పుడు ఆసియా అగ్రరాజ్యానికి ముచ్చెమటలు పడుతున్నాయి. అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన ఆసియాదేశంలో ఇప్పుడు కొత్త అధ్యక్షుడి పాలనలో అమెరికాతో ఉన్న సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలన్న లక్ష్యంపైనే అంతర్మథనం జరుగుతోంది. ఆసియా అగ్రరాజ్యం అయిన చైనాకు ట్రంప్ హయాంలో సంబంధాలు బెడిసికొట్టిన సంగతి తెలిసిందే. చైనా ఉత్పత్తులపై 200శాతం వరకూ సుంకాలు విధించడం ఆపై చైనా కూడా అమెరికా దిగుమతులపై తన సుంకాలను పెంచుకుంటూపోవడంతో రెండు దేశాల మధ్య ఒక విధంగా ట్రేడ్‌వార్ నడిచింది. దీనికి తోడు ఇప్పుడు తైవాన్ సమస్య కూడా ఒకటి మరింతగా చైనాకు చిక్కులు తెచ్చిపెట్టేదిగా ఉంది. స్వతంత్ర దేశంగా కొనసాగుతున్న తైవాన్ చైనా అంతర్భాగమని, సైనిక చర్యను చేపట్టి అయినా సరే తాము విలీనంచేసుకోక తప్పదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతంలోనే స్పష్టం చేసారు. అనుకున్నట్లుగానే ఇప్పటికీ చైనా గగనతలంపై యుద్ధవిమానాలు చక్కర్లు కొట్టడం, తైవాన్ జలాల్లోకి చైనా యుద్ధనౌకలు కూడా మొహరించడం జరుగుతూ వస్తోంది. ఈనేపథ్యంలో ఇప్పటివరకూ తైవాన్‌కు వెన్నుదన్నుగా ఉన్న అమెరికా వైఖరి ఇప్పుడు ఎలా ఉంటుందనేది చైనాను పీడిస్తున్న సందిగ్ధం. వాస్తవానికి ట్రంప్ హయాంలో తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అమెరికా గుర్తించలేదు. అయితే అంగబలం, అర్థబలం, ఆయుధ బలం పరంగా ఆదేశానికి అండగా నిలిచింది. అదికాస్తా బైడెన్ హయాంకు వచ్చేసరికి తైవాన్‌కు మరింతగా అండదండలు లభించాయి.కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి.అమెరికాలో పాలన పునరేకీకరణ జరిగింది. మళ్లీ రిపబ్లికన్లు పాలనా పగ్గాలు చేపట్టడంతో అమెరికా ఆర్థిక పరిపుష్టితో పాటు ఇతర దేశాలతో తమకున్న దౌత్యసంబంధాలను పునఃసమీక్షించుకోవాల్సిన అనివవార్య పరిస్థితులు వచ్చాయి. ఈకోణం నుంచి చూస్తే ఇప్పుడు చైనా తనంత తానుగా కొరివితో తలగోక్కునే పరిస్థితిని ఎంతమాత్రం కోరుకోదు. ప్రధానంగా ముందునిలిచిన ట్రేడ్‌వార్‌కు సామరస్య పూర్వకమైన పరిష్కారం అన్వేషించుకోవాలి. అలాగే తైవాన్ సమస్యను కూడా శాంతియుత చర్చల మార్గంలోనే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.అందువల్లనే ఇప్పుడు ట్రంప్ గెలిచిన వెంటనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఈ రెండు సమస్యలపైనే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో చైనా ఉత్పత్తులపై 360 బిలియన్ డాలర్లమేర సుంకాలు విధించారు. అలాగే చైనా ఎగుమతిచేసే అన్ని ఉత్పత్తులపైనా 60శాతం అదనపు సుంకాలు తప్పవని కూడా ఆనాడే హెచ్చరించారు. అందుకు అనుగుణంగానే తన వ్యాపార దృక్పథం వీడని ట్రంప్ అమెరికా ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధించే దేశాలకు గుణపాఠం తప్పదంటూ హెచ్చరికలు కూడా తన ప్రచారంలో వినిపించారు. ప్రత్యేకించి చైనా,భారత్‌లను పదేపదే ప్రస్తావించారు కూడా. అయితే తదనంతరం భారత్‌పట్ల తన వైఖరిని సరిదిద్దుకున్నారు. ఇప్పుడు చైనా ఉత్పత్తులపై విధించే అదనపు సుంకాల కారణంగా ఆదేశ ఆర్థికవృద్ధిలో 2.5 పర్సంటేజి పాయింట్లు తేడా వస్తోంది. ట్రంప్ హయాంలో విధించిన 360 బిలలియన్ డాలర్ల సుంకాలతో దిగివచ్చిన జిన్‌పింగ్ ఇరుదేశాల మధ్య సంప్రదింపులు జరిగాయి. చైనా తన మేధోసంపత్తి హక్కులను మెరుగుపరుచుకునేందుకు అంగీకరించింది. అలాగే 200బిలియన్ డాలర్ల అమెరికా ఉత్పత్తులు కొనుగోలుకు కూడా ముందుకు వచ్చింది. ఇప్పుడు చైనాపై అమెరికా మూడు కీలక అంశాలపైనే ఒత్తిడితెచ్చే అవకాశంఉంది.ఉక్రెయిన్ యుద్ధం విరమించేందుకు రష్యాతో చైనా రాయబారంతోపాటు తైవాన్‌కు చైనా నుంచి స్వేచ్ఛను కల్పించడం.ఇకమూడోది ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ దూకుడుకు చైనా మధ్యవర్తిత్వంతో కళ్లెం వేయడం అనే అంశాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. వాస్తవానికిఉత్తరకొరియా, ఉక్రెయిన్‌ల పరంగా చైనాయే మధ్యవర్తిత్వానికి మంచిదని అమెరికా ముందు నుంచీ భావించింది. ఇప్పుడు చైనాతో సంబంధాలు బలపడేందుకు అమెరికా కూడా ఈ మూడు దేశాల వ్యవహారంలో చైనా జోక్యం కోసం ఒత్తిడిని పెంచే అవకాశం ఉందది. తైవాన్‌పై చైనా దండయాత్ర చేస్తే అమెరికా తన మద్దతును మరింత పెంచడంతోపాటుచైనా దిగుమతులపై 150 నుంచి 200శాతం సుంకాలు అదనంగా విధించే ప్రమాదం ఉంది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అమెరికా గుర్తించకపోయినా అన్ని విధాలుగా అండదండలందిస్తోంది. 1979నుంచి చైనాతో దౌత్యసంబంధాలు కొనసాగుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో లేవు. తైవాన్‌తో చైనా వ్యవహారశైలిపై ట్రంప్ అధ్యక్షుడుగాఉన్న కాలంలోనే తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. ఇప్పుడు అదే పరిస్థితి వస్తే సుంకాలను మాత్రం రెట్టింపుస్థాయిలో పెంచడంతోపాటు తైవాన్ జోలికి వెళ్లకుండా అడ్డుకట్ట వేసేందుకు అన్ని అస్త్రాలను ప్రయోగిస్తారు.అయితే రెండోసారి ఎన్నికైన ట్రంప్ ముందున్న దూకుడు ప్రదర్శించకపోవచ్చు. జిన్‌పింగ్ తనను ఎంతో గౌరవిస్తారని, తాను ఎంత ఘటికుడినో అన్న విషయం ఆయనకు తెలియంది కాదని ప్రచారంలో చెప్పారు. అదే నిజమైతే తైవాన్‌పట్ల అమెరికా కొంత సడలింపు ధోరణి ప్రదర్శించినా ఆశ్చర్యపోనవసరంలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ట్రంప్ అమెరికా ఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ నినాదం మరింత బలపరుచుకోవాలంటే అన్ని దేశాలతో మంచి సంబంధాలు నెలకొల్పుకోడానికే ప్రాధాన్యతనిస్తారని ఆయన ఎన్నికల ప్రచారమే స్పష్టం చేసింది. ఇక చైనా కూడా అదే దిశగా ముందుకు వెళ్లకపోతే రానున్న కాలంలో రెండుదేశాల మధ్య ట్రేడ్‌వార్ పతాక స్థాయికి వెళ్లకతప్పదని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు.

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణకువతో మెలగాలి.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## సమయ పాలన పాటించాలి

ఈ రోజుల్లో సమయం అందరికీ చాలా విలువైనది. అందరివీ బిజీ జీవితాలు.ఉరుకులు పరుగులమయం. చాలా మంది డాక్టర్లు నేడు సమయ పాలన పాటించడం లేదు. అది ప్రైవేటు ఆసుపత్రిలో కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ చెప్పిన టైముకి రారు. పేషెంట్‌లు గంటల తరబడి క్యూలో నిలబడి కూర్చుని ఉన్నారుఅనే కనీస అవగాహన కుడా డాక్టర్లకు ఉండదు. రోగులు వృద్ధులు చిన్న పిల్లలు అంతసేపు కూర్చో లేక చాలా ఇబ్బంది పడతారు. కానీ డాక్టర్లకు ఇవ్వేమీ పట్టవు. రోగులతో పాటు వచ్చే సహాయకులు ఉద్యోగవ్యాపారాలలో కొంత బ్రేక్‌చేసుకుని వస్తారు. తక్కువ ఫీజుతీసుకునే వారి నుండి భారీఫీజులు వసూలు చేసే ఆసుపత్రులలో కూడా ఇదే పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇదే తీరు. సమయం విలువ ఎటువంటిదో డాక్టర్లు గుర్తించాలి.కేవలం వారిసమయం మాత్రమే కాదు పేషెంట్స్ టైం కూడా విలువైనదే అని గ్రహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## కేసులను సత్వరమే పరిష్కరించాలి!

చోరీకి గురి కాబడిన 251 వాహనాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్వాధీనం చేసుకున్న ఏలూరు పోలీసులను ముఖ్యమంత్రి అభినందించారు.ఇలా స్వాధీనం కాబడిన వాహనాలు,పలుకేసుల్లో,వివాదాల్లో పట్టుబడిన వాహనాలు ఏళ్ళతరబడి పోలీస్ స్టేషన్ల వద్ద ఉండి,కేసులు పరిష్కారం కాక తుప్పుపట్టి పోతున్నాయి.చోరీకి గురికాబడిన వాహనాలను వాటి యజమానులకు తక్షణం అప్పజెప్పాలి.అలాగే వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల కేసుల సత్వర పరిష్కారానికి పోలీసులు చొరవచూపాలి.వాహన యజమానులు రాకపోయినా,సహకరించకపోయినా నిబంధనల మేరకు వాటిని వేలం వేయాలి.ముఖ్యమంత్రి గారు అన్నట్టు అవి తుప్పుపట్టి పోతే ఎవరికీ ఉపయోగం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి

రెండు తెలుగురాష్ట్రాల్లోఅండర్ బ్రిడ్జిలనునిర్మించాలి.ఇంకా చాలా చోట్ల అండర్ బ్రిడ్జిలు నిర్మించుటకు సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. రైల్వేశాఖ అండర్ బ్రిడ్జిలకు ప్రాధాన్యం ఇస్తుంది. అండర్ బ్రిడ్జిల నిర్మాణం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగదు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## పెరుగుతున్న సైబర్ నేరాలు

సైబర్ నేరాలురోజురోజుకు బాగా పెరిగిపోతున్నాయి. కనీసం రోజుకు 5 కోట్ల రూపాయలను ఈ నేరగాళ్లు అమాయకుల వద్దనుంచి కొల్లగొడుతున్నారు.ఏ లింకులు ముట్టవద్దని పదే పదేప్రభుత్వాలు ప్రకటనలిస్తున్నా పెడచెవిన పెట్టి నేరగాళ్ల పాలన పడికష్టపడి కూడా పెట్టుకున్న సొమ్ము వృధాగా పోగొట్టుకొంటున్నారు.ఇందులో బాగా చదువుకున్న వారు కూడా ఉండటం విచారకరం. పోలీసులు కూడా పరిష్కరించ లేని సమస్యగా మారుతోంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా ఎక్కువ సాంకేతిక విజ్ఞానాన్ని సైబర్ క్రిమినల్స్ సమ కూర్చుకున్నారనిపిస్తోంది.కృత్రిమ మేధస్సు వల్లలాభాలు ఎన్నిఉన్నా కష్టాలు, నష్టాలు అంతకుమించే ఉన్నాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఉన్నత చదువులు అందని ద్రాక్షే నా?

అగ్రరాజ్యం అమెరికాలో "డొనాల్డ్ ట్రంప్" ఎన్నికతో భారతీయ విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. విద్యార్థి వీసాలను తగ్గిస్తారనే వదంతులు మరీ ముఖ్యంగా "హెచ్ 1బీ" వీసాలు, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు మారనున్నాయి అనే వార్తలతో మన విద్యార్థులలో ఆందోళన చోటుచేసుకుంటుంది. ట్రంప్ మొదటి నుంచి ఇతర దేశాల నుంచి వలస వచ్చిన వారిపై కఠినమైన వ్యాఖ్యలు చేస్తున్నారు.అధికారంలోకి వచ్చిననాడే అక్రమ వలసలను అడ్డుకుంటామనిప్రకటించారు.అయితే ఎడ్యుకేషన్ వీసాల పట్ల "డొనాల్డ్ ట్రంప్" సానుకూలంగానే ఉంటారని, ఇది కొంత అనుకూలమని ఒక పక్క నిపుణులు అనడం గమనార్హం!

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## పొదుపు పాటించాలి

ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రభుత్వం, పోలీసు నిఘా వ్యవస్థ,అలెర్ట్ సూచనలు ఇస్తున్నప్పటికీ బ్యాంక్ ఖాతాలో డబ్బు పోతున్నది. ఫోన్‌తో లింక్ ఉన్న ఎస్ బి ఖాతాలకు ఇది ఎక్కువగా జరుగుతోంది. భారత్ తపాలశాఖ కూడా పొదుపు ఖాతాలకు ఆన్లైన్ సదుపాయం కల్పించింది. అయితే ఫోన్ బ్యాంకింగ్ పూర్తిగాలేదు.కానీ మన ఖాతాలకు ఏటీఎం సదుపాయం ఉంది. ఇండియాలో సంతకం సరిపోతే 25000 పరిమితి వరకు విత్‌డ్రా ఇస్తారు. కావున మధ్య తరగతి పొదుపు కోరేవారు పకడ్బందీ, రక్షణ, సదుపాయం ఉన్న ఖాతాలను తీసుకోవాలి. ఈ ఖాతాలో ఎటువంటి సైబర్ మోసాలు లేవు. అయితే కొంత నెమ్మదిగా వ్యవహారం జరుగుతుంది

-బొల్లోజు మెఘానాథమ్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇ వ్యర్థాలు మానవాళికి ప్రమాదమే!

**ఇవ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు, విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భజల కాలుష్యానికి దారితీస్తుంది. ఇది మానవ ఆరోగ్యాన్ని మరింత ప్రభావితం చేస్తుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాటి ఉపయోగక రమైన జీవితం తరువాత అవి ఇవ్యర్థాలుగా మారినప్పుడు వాటిని శాస్త్రీయ పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో నిల్వ చేసి ప్రాసెస్ చేస్తే ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎటువంటి హాని జరగదు. సరైన యాజమాన్య నిర్వహణా పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఉపయోగకరమైన భాగాలు లేదా పదార్థాన్ని తిరిగి పొందడానికి ప్రాసెసింగ్ కోసం అశాస్త్రీయ ముడి పద్ధతులను ఉపయోగిస్తే మానవాళికే కాకుండా పర్యావర ణానికి కూడా ముప్పు కలుగుతుంది. తగురీతిలో రీసైక్లింగ్ చేయకపోతే సీసం వంటి తెలిసిన న్యూరోటాక్సి కెంట్లతో సహా 1000వేర్వేరు రసాయన పదార్థాలను పర్యావరణంలోకి విడుదలవుతాయి.**

డి జె మోహన రావు

పంతొమ్మిది వందల నలభై ఎనిమిది సంవత్సరంలో ట్రాన్సిస్టర్ అనే చిన్న ఎలక్ట్రానిక్ పరికరాన్ని కనుగొన్న తరువాత ఎలక్ట్రానిక్స్ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ప్రతీ ఎలక్ట్రానిక్ పరికరంలో ప్రాసెసర్ అవసరం. ఇందులో లక్షల సంఖ్యలో ట్రాన్సిస్టర్లు ఉంటాయి.ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖమయం చేశాయి. అయితే వీటి జీవితకాలం కొంతవరకే ఉంటుంది. తరువాత వీటిని బయట పడేయవలసిందే. వేగవంతమైన సాంకేతిక పురోగతి కొత్త ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి కారణంగా పాతవి సులభంగా కొత్త మోడళ్లతో భర్తీ చేయబడుతున్నాయి. ఏదైనా ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాలు ఉద్దేశించబడిన ఉపయోగానికి అనర్హంగా మారినప్పుడు, దాని గడువు తేదీని దాటిన తరువాత వాటి ఉపయోగం ఉండదు. ఇటువంటి వాటిని ఎలక్ట్రానిక్ వ్యర్థాలు లేదా ఇ వ్యర్థాలు అంటారు. గృహ వినోదపరికరాలు, స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్స్, స్మార్ట్ టివిలు, సర్వర్లు, మానిటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, జిరాక్స్ యంత్రాలు, డివిడిలు, బ్లూరేలు, రిమోట్లు, స్మార్ట్ వాచీలు, చార్జర్లు మొదలైన ఉపకరణాల నుండి ఇవ్యర్థాలు వస్తాయి. గ్లోబల్ ఈవేస్ట్ మానిటర్ 2024 ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఇవ్యర్థాలు ఉత్పత్తి చేయబడ్డాయి. సంవత్సరానికి తలసరి సగటున 7.8కిలోలకు సమానం. వీటిలో కేవలం 22.3 మాత్రమే అధికారికంగా సేకరించి రీసైకిల్ చేస్తున్నారు. 2010 నుండి 2022వరకు అధికారికంగా సేకరించి రీసైకిల్ చేయాల్సిన ఇవ్యర్థాల పరిమాణం 0.8కోట్లటన్నుల నుండి 1.38కోట్ల టన్నులకు పెరిగాయి. 2022లోయూరప్ అత్యధిక ఇవ్యర్థాలను (తలసరి 17.6 కిలోలు) ఉత్పత్తి చేసింది. వీటిలో అధికారికంగా 42.8 శాతాన్ని రీసైక్లింగ్ చేసింది.రీసైక్లింగ్ రేటు తలసరి 7.5కిలోలను కలిగి ఉంది. ఆఫ్రికా దేశాలలో ఈ రేటు ఒక శాతం కంటే తక్కువ ఇవ్యర్థాలను అధికారికంగా సేకరించి రీసైక్లింగ్ చేసింది.2030 నాటికి 8.2 కోట్ల టన్నులు ఇవ్యర్థాలు ఉత్పత్తి అవుతాయని అంచనా. సగటున ప్రతీ సంవత్సరం 25 లక్షల టన్నులు పెరుగుతున్నాయి. ఇవ్యర్థాలు సకల జీవరాసులతో సహా పర్యావరణానికి కూడా భారీప్రమాదాన్ని కలిగిస్తాయి. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఘన వ్యర్థాలలో ఇవి ఒకటి. వీటిలో విషపూరిత పదార్థాలు ఉండడం వలన వీటిని ప్రమాదకరమైన వ్యర్థాలుగా పరిగణిస్తారు. వీటిలో ప్లాస్టిక్, లోహాలు, కాథోడ్ రే ట్యూబ్స్, ప్రింటెడ్ కేబుల్స్, సర్క్యూట్ బోర్డులు ఉన్నాయి.రాగి, వెండి,బంగారం, ప్లాటినం వంటి విలువైన లోహాలు ఉంటాయి. శాస్త్రీయంగా ప్రాసెస్ చేసిన తర్వాత వీటిని తిరిగి పొందవచ్చు. లిక్విడ్ క్రిస్టల్, లిథియం, పాదరసం, నికెల్, సెలీనియం, పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్ (పిసిబి), ఆర్సెనిక్,బేరియం, బ్రోమినేటెడ్ ఫ్లేమ్ రిటార్డెంట్స్, కాడ్మియం, క్రోమ్, కోబాల్ట్, రాగి,సీసం వంటి విష పదార్థాలు ఉండటం చాలా ప్రమాదకరం. భారీ లోహాలు సూక్ష్మ పరిమాణంలో ఉండటం కూడా పర్యావరణానికి గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా అనధికారిక రీసైక్లింగ్ రంగంలో కోట్లమందిలో గర్భిణీలు,బాలకార్మికులు కూడా ఉంటున్నారని, వీరికి ఎక్కువ ప్రమాదం అని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ), అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)ల నివేదికలు తెలుపుతున్నాయి. అనధికారిక ఇవ్యర్థాల రీసైక్లింగ్ అనేక ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను చూపిస్తుంది. గర్భంలోని పిల్లల నుండి కౌమారదశలో ఉన్న పిల్లల వరకు వారికేంద్ర నాడీవ్యవస్థ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. ఇవ్యర్థాల నుండి కొన్ని హానికరమైన విషాలు ఊపిరితిత్తుల నిర్మాణ అభివృద్ధిని, పనితీరును ప్రభావితంచేస్తాయి. పిల్లల అభివృద్ధి చెందుతున్న వ్యవస్థలలో మార్పులు కోలుకోలేని హాని కలిగిస్తాయి. జీవితాంతం వారిని ప్రభావితం చేస్తాయి. లెడ్ (సీసం) మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపు



తుంది. చిన్నారుల ఎదుగుదలను అడ్డుకుటుంది. బేరియం మెదడు వ్యాపు వ్యాధికి దారితీస్తుంది. కణజాలాన్ని నాశనం చేస్తుంది. గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. హెక్సావాలెంట్ క్రోమియం డిఎన్ఎ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఫాస్ఫరస్ జ్ఞాపకశక్తిని నశింపజేస్తుది. బెరీలియం క్యాన్సర్‌వ్యాధికి దారితీస్తుందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. మెర్క్యురీ మెదడు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మహిళల్లో పిల్లల్నికనే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇవ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరిత రసాయనాలు వాతావరణంలోకి విడుదలవుతాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో కనిపించే సీసం, జింక్, బేరియం మొదలైనవి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అలాగే, ఇవ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు, విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భజల కాలుష్యానికి దారితీస్తుంది. ఇది మానవ ఆరోగ్యాన్ని మరింత ప్రభావితం చేస్తుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాటి ఉపయోగకరమైన జీవితం తరువాత అవి ఇవ్యర్థాలుగా మారినప్పుడు వాటిని శాస్త్రీయ పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో నిల్వ చేసి ప్రాసెస్ చేస్తే ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎటువంటి హాని జరగదు. సరైన యాజమాన్య నిర్వహణా పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఉపయోగకరమైన భాగాలు లేదా పదార్థాన్ని తిరిగి పొందడానికి ప్రాసెసింగ్ కోసం అశాస్త్రీయ ముడి పద్ధతులను ఉపయోగిస్తే మానవాళికే కాకుండా పర్యావరణానికి కూడా ముప్పు కలుగుతుంది. తగురీతిలో రీసైక్లింగ్ చేయకపోతే సీసం వంటి తెలిసిన న్యూరోటాక్సి కెంట్లతో సహా 1000వేర్వేరు రసాయన పదార్థాలను పర్యావరణంలోకి విడుదలవుతాయి. ఒక దేశం నుంచి మరో దేశానికి ఇ వ్యర్థాల రవాణాను నియంత్రించాలని అంతర్జాతీయ నిబంధనలున్నప్పటికీ తక్కువ మధ్య ఆదాయ దేశాలు (ఎల్‌ఎంఐసీ)లకు చట్టవిరుద్ధంగా రవాణా నిరంతరం కొనసాగుతోంది. భారత పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఇవేస్ట్ (మేనేజ్మెంట్) నిబంధనలు 2022ను తక్షణమే అమల్లోకి తీసుకురావడానికి 2024మార్చి 8న ఇవేస్ట్ (మేనేజ్మెంట్) సవరణ నిబంధనలు 2024ను తీసుకు వచ్చింది. అంతర్జాతీయంగా బాసెల్ కన్వెన్షన్ ప్రమాదకరవ్యర్థాల రవాణా వాటినిపారవేయడాన్ని నియంత్రిస్తుంది.ఇవ్యర్థాలు వాటి నిర్వహణతోసహా ప్రమాదకర వ్యర్థాల చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశించిన సమగ్ర పర్యావరణ ఒప్పందం ఇది. 2019లో బాసెల్ కన్వెన్షన్ నిషేధ సవరణ అమల్లోకి వచ్చింది.ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఒఇసిడి),యూరోపియన్ కమిషన్ దేశాలు, లైచెన్స్టెయిన్ దేశాలనుండి ఇవ్యర్థాలతో సహా ప్రమాదకరమైన వ్యర్థాలను కన్వెన్షన్లో భాగస్వామ్యమైన ఇతర దేశాలకు తరలించడాన్ని ఇది నిషేధిస్తుంది. బాసెల్ కన్వెన్షన్ ఇ వ్యర్థాల పర్యావరణ పరంగా పటిష్టమైన నిర్వహణపై అభివృద్ధి చేయడానికి మార్గదర్శకత్వం అందించడానికి కార్యక్రమాలు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది. వ్యర్థాలు, వ్యర్థాలు కాని వాటి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడానికి, ఇవ్యర్థాల సరిహద్దుల కదలికను గుర్తించడానికి ఇది దేశాలకు మార్గదర్శకాలను అందిస్తుంది. యునైటెడ్ స్టేట్స్ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఇవేస్ట్ ఉత్పత్తిదారుగా మన దేశంఉంది. భారతదేశం 2019లో 32 లక్షల టన్నుల ఇవ్యర్థాలను ఉత్పత్తిచేసింది.చైనా (ఒక కోటిటన్నులు),యునైటెడ్ స్టేట్స్ (69 లక్షల టన్నులు) ఉత్పత్తి చేసింది. 2018 19లో దేశంలో ఉత్పత్తి చేయబడిన ఈవ్యర్థాలలో కేవలం 10,2017-18లో ఉత్పత్తి చేయబడిన వాటిలో 3.5 మాత్రమే భారతదేశం సేకరించింది.ఫ్రాస్ట్‌సుల్లివన్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం ఇవ్యర్థాల పరిమాణం 2025 నాటికి కనీసం ఒక కోటి టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. భారతదేశంలో దాదాపు 450 రిజిస్టర్డ్ ఇవేస్ట్ రీసైక్లర్‌లున్నాయి. ఇవేస్ట్ మేనేజ్‌మెంట్ రంగం 2025 వరకు ఆదాయంలో 14 వార్షిక వృద్ధి రేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. మన దేశంలో ఒక సంవత్సరకాలంలో సుమారుగా కంప్యూటర్ పరికరాల నుండి70శాతం, స్మార్ట్‌ఫోన్లు ఇతర టెలికాం పరికరాల నుండి 12శాతం, విద్యుత్ పరికరాల నుండి7శాతం, వైద్యపరికరాల నుండి 8శాతం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి 3శాతం ఇవ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి.ప్రతిసం॥ సుమారు 31 శాతం పెరుగుదల నమోదవుతుంది. మొదటి మూడు స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి.నగరాలలో ముంబాయి తొలిస్థానంలో,ఢిల్లీ, బెంగుళూర్లు రెండు, మూడు స్థానాలలో నిలుస్తున్నాయి. ●

# ప్రకృతి వ్యవసాయమే తప్పనిసరి కావాలి

సిద్ధగౌని సుదర్శన్

భారుగుతున్న జనాభాకు తగిన ఆహారపు అవసరాలను తీర్చడం కోసం వ్యవసాయంలో రసాయనిక మందులు ఎక్కువగా వాడుతున్నారు. వీటివల్ల పర్యావరణ కాలుష్యం అవుతుంది. మనిషి ఆరోగ్యం కూడా తీవ్రంగా దెబ్బతింటుంది. ఈసమస్యకు పరిష్కారం ప్రకృతి వ్యవసాయం. ప్రకృతి వ్యవసాయం అనేది సేంద్రియ పద్ధతుల ఆధారంగా వ్యవసాయం చేసే విధానం. ఇది భూమి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుతుంది. వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతితో దూసుకుపోతున్నది. అయితే ఇది మనం లోతుగా గమనించినట్టయితే, తెలంగాణ ఏర్పడిన తర్వాత, వరి ఉత్పత్తి 2015-16 నుంచి 2021-2022 మధ్య కాలంలోనే 45.71 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 202 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. అంటే 342 శాతం పెరిగిందన్న మాట. ఈ అభివృద్ధి వెనుక ఒక పెద్ద కారణం రసాయనిక మందులు మీద విపరీతంగా ఆధారపడటమే. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, న్యూఢిల్లీ (ఎన్‌ఏఏఎస్) నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం స్టేట్ ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్ అనే రిపోర్టులో కెమికల్స్, పురుగుమందుల వాడకం ప్రమాదకర స్థాయిలో పెరిగి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో ఉంది. ఇక్కడ ప్రతి హెక్టారుకు సుమారు 900కిలోల పురుగు మందులు వాడుతున్నారు. హర్యానా (హెక్టారుకు 1,100 కిలోలు),పంజాబ్ (హెక్టారుకు 1,250 కిలోలు) ఇంకా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలు పండించే రైతులకు, ఆహారాన్ని తీసుకునే ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదంగా మారుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఎన్‌ఏఏఎస్ తాజా అధ్యయనంప్రకారం, సహజ వ్యవసాయ విధానాలు భారతదేశంలోని రైతుల ఆర్థిక భద్రతను మెరుగుపరచడంలో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయి. ఇక్కడ కొన్ని గణాంకాలుచూస్తే



ప్రకృతి వ్యవసాయం వలన ఎరువులు,పురుగు మందులపై వ్యయం తగ్గిపోవడం ద్వారారైతుల ఆదాయంలో సుమారు 20-30శాతం పెరుగుదల జరుగుతుందని అధ్యయనంలో తేలింది.సహజ వ్యవసాయం ఉపయోగించే రైతులలో పంటల దిగుబడులు సుమారు 15-20శాతం పెరిగినట్లు నివేదిక తేల్చింది. ఇది సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన ఫలితాలను చూపిస్తున్నది. కొన్నిరాష్ట్రాల్లో, సహజ పద్ధతులు అవలంబించడం ద్వారా పురుగు మందుల వినియోగం సుమారు 50శాతం తగ్గినట్లు నివేదిక తెలియజేస్తోంది. ఇది పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను స్పష్టంగా తెలుపుతున్నది. టీడీఎఫ్ జైకిసాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతివ్యవసాయన్ని ప్రోత్సహించడానికి మన విత్తనాలు, మన పంటలు మన ఆరోగ్యం అనే నినాదంతో నల్గొండజిల్లా మర్రిగూడమండల రైతులకు ప్రకృతి వ్యవసాయంపైన శిక్షణాశిబిరం నిర్వహించారు. విపరీతంగా రసాయనిక మందులు వాడటం వల్ల పంటలు పండించే రైతులకు, ఆహారాన్నితీసుకునే ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదంగా మారుతుం దని, వాటి నుంచి బయటపడి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లే ప్రయత్నాలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 6 లక్షల మంది రైతులు జీరోబడ్జెట్ ప్రకృతి వ్యవసాయం విధానాన్ని అనుసరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సహజవ్యవసాయ రైతులసంఖ్య లక్షల్లో ఉండగా, తెలంగాణలో ప్రస్తుతం వివిధ ప్రాజెక్టుల కింద సహజ వ్యవసాయాన్ని స్వీకరించిన రైతుల సంఖ్య వేలల్లో మాత్రమేఉంది.రాష్ట్రంలో దీనిపైమరింత అవగాహన, ప్రోత్సాహంపెరిగితే, వచ్చే కొన్నేళ్లలోనే లక్షల సంఖ్యలో రైతులు సహజ వ్యవసాయం వైపుకు మళ్లేఅవకాశం ఉందని తెలంగాణ డెవప్‌మెంట్ ఫోరం సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో పురుగు మందుల వినియోగం తగ్గించడంపై దృష్టిసారిస్తూ,సేంద్రీయ, సహజమైన పద్ధతులపై రైతులను ప్రోత్సహించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టింది. ●

# 'సబర్మతి' ఆదర్శంగా 'మూసీ' పునరుజ్జీవం

జయసూర్య

ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, తెలంగాణాలో హైదరాబాద్ సమీపంలోని మూసీ పరీవాహక అభివృద్ధి, రెండు భారీ ప్రాజెక్టులుగా యిద్దరు ముఖ్యమంత్రులు లక్ష్య సాధనా కార్యాచరణలో నేడు ముందుకు సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అత్యవసరమైన రాజధాని నిర్మాణానికి, తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరం మధ్యలో ప్రవహిస్తున్న మూసీ ప్రవాహ ప్రక్షాళనకు సంబంధం లేని మాట నిజమే. కాని ఇద్దరు ముఖ్యమంత్రులు తమ ప్రభుత్వాలు సుసంపన్న ఆర్థిక సుస్థిరత, కొండంత ఆదాయ సమృద్ధి సాధించే భవిష్య భాగ్యోదయాన్ని అభిలషిస్తూ అడుగులు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలే కాదు ప్రస్తుత భారతావనిలోని యించుమించు అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం, ఇబ్బడి ముబ్బడిగా ఆదాయాన్ని పెంచుకోవడానికి పర్యాటక రంగాన్ని పురావస్తు చారిత్రక ప్రాధాన్యత రంగంవైపు మలుపు తిప్పుతున్నాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, ఒడిషా యించుమించు అన్నిరాష్ట్రాలు ప్రాచీనపౌరాణిక క్షేత్రాల, నదీ నదాల ప్రాధాన్యత యాత్రికులను పర్యాటక విశేషంగా ఆకట్టుకొంటోంది. సర్దార్ పటేల్, బాబాసాహెబ్ డా॥ అంబేద్కర్ వంటి మహనీయ, విస్మరించబడిన నేతలు ఎందరినో వెలుగులోకి తెచ్చే సత్కృషి కొనసాగుతోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాధి నేతలు చారిత్రక ప్రాధాన్యతా ప్రాంతాలలో మహోన్నత నేతల శిలావిగ్రహాలను, గుజరాత్‌లో సర్దార్ పటేల్ నమూనాలో నెలకొల్పి, ఒకే దెబ్బలో రెండు పిట్టలుగా నాయకుల ఆరాధన, పర్యాటక ఆదాయం సమృద్ధిగా పొందగల ప్రాజెక్టులకు శ్రీకారం ప్రారభించారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన, బాపుఘాట్ రెండింటీ పునరుజ్జీవ పునర్వికాస లక్ష్యం చేపట్టింది. మహాత్మాగాంధీ భౌతిక అవశేషాలు కొన్ని పదిలపరచబడిన బాపుఘాట్, ఇంతవరకు విస్మరించబడి చారిత్రక పవిత్రత సంతరించుకున్న స్మృతిస్థలంగా వెలుగులోకి రావడం, భవిష్యత్‌పర్యాటక కేంద్రంగా అపురూప అత్యున్నత శిలా విగ్రహం ప్రతిష్ఠించే కార్యాచరణ సఫలం అయితే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రాజకీయ పునరుజ్జీవ చర్య నిర్వర్తిం చినట్టే. ఉస్మాన్‌సాగర్ (మూసా)నుండి 11 కి.మీతో, హిమా యత్ సాగర్



(ఈసి)9.5 కిమీతో రెండు ప్రవాహాల వెంబడి 20.5 కి.మీలు ప్రాజెక్ట్ ప్రథమ దశతో బాపుఘాట్ 'వెజిటేరియన్' పర్యావరణ మిత్రత్వ కేంద్రంగా మహాత్ముని జీవితాదర్శాన్ని ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ నగరం ప్రతిబింబింప చేస్తుంది. అదేవిధంగా కుతుబ్ షాహీ స్మృతి స్థలాల నుండి లంగర్ హౌజ్ వరకు పర్యాటక ప్రాధాన్యత గల మహోన్నత చరిత్ర గల మహానగరం కావడంకారణంగా ప్రపంచ ప్రసిద్ధి పర్యాటక కేంద్రంగా ఆకట్టుకొంటుంది. ప్రకృతి వైపరీత్యాలలో ప్రధానంగా జల ప్రవాహాలవరదలు, కాలుష్య నదీ ప్రవాహాల కాలుష్యంతో భారత దేశంలోనే కాదు ప్రపంచంలోని మహానగరాలు అతలాకుతలం అవుతున్నాయి. మనదేశంలో విపరీత జనాభా కారణంగా త్రాగు నీరు స్వచ్ఛత కోల్పోయి మురికి నీటి కాలుష్యం, మురికివాడలు విస్తరణ జనారోగ్యం మృత్యు బీభత్సంవైపు నడుస్తోంది. కోస్తాతీర రాష్ట్రాలైన తమిళనాడు. ఆంధ్రప్రదేశ్, వంటి రాష్ట్రాలు అతివృష్టి, అనావృష్టి, భూతాప విపరీత దుస్థితి కారణంగా మానవ మనుగడ ప్రమాద భరితమైంది. అమరావతి నగర నిర్మాతలకు, ఇటీవల బుడమేరు ఒక విషాద అనుభవాన్ని గుర్తుచేస్తోంది. నగరం మధ్యలో ప్రవహిస్తూ జనజీవన ఆరోగ్యాన్ని హరించే మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవం గురించి తప్పుపట్టవలసిన పనిలేదు. అదీగాక నగరాల మురికి నీటి జలాలు నదులలో కలపడం తప్ప మరో మార్గం లేకపోవడంతో, కృష్ణా,గోదావరి వంటి నదులలో కాలుష్యం మరింత చేరుతోంది.మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవ పథకం రాష్ట్ర ప్రభుత్వానికి పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం అందించే రూప కల్పన, హైదరాబాద్ నగర స్వరూప స్వభావాలను మార్చి వేయగలదనడంలో సందేహం లేదు. మూసీ పునరుజ్జీవ కార్యాచరణలో, ప్రభుత్వం ఇళ్లు కోల్పోయే నిర్వాసిత నిరుపేదల పునరావాస, పునరాశ్రయ పథకాలను సమగ్రంగా అందరికీ అమలుపరిచి బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి ప్రతి కంటి కన్నీరు తుడిచే తక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్టీ రాజకీయాలతో సంబంధం లేని స్వచ్ఛమైన సామాజిక జన సంక్షేమానికి, నిరుపేదల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి వ్యవహరించాలి. మహాత్ముని జీవితాదర్శం అదే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ట్రంప్ గెలిచాక కెనడా సరిహద్దుల్లో వలసల కట్టడి

**టొరంటో, నవంబరు 10:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి గెలవడంతో వలసల్లో ఆంక్షలు పెరుగుతాయన్న భయంతో ఇప్పటికే అనేక మంది పారిపోనానికే ఉన్న కెనడాకు వలసపోతున్నారు. ఇందుకోసం ఇప్పటినుంచే కెనడాకు పోతున్నారు. అందువల్లనే ఎన్ని ఫలితాల రోజునుంచే సరిహద్దుల్లోభద్రత పటిష్టంచేసామని వివరించారు. బోర్డర్‌లో సైనికులు, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉన్నారని వివరించారు. కెనడా సరిహద్దును నిశితంగాపరిశీలిస్తున్నామని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్‌ప్రతినిధి సార్జెంట్ ఛార్లెస్ పొయిరర్ తెలిపారు. ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనూ అమెరికా నుంచి కెనడాలోకి భారీగా వలసలు చోటుచేసుకున్నాయని కెనడా అధికారులు చెప్పారు. తాజాగా ట్రంప్ మరోసారి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టనుండటంతో మరోసారి వలసలు పెరగనున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. గూగుల్‌లో కెనడా ఇమ్మిగ్రేషన్ కెనడాలోకి ఎలా వెళ్లాలి అనధికారికంగా వెళ్లడానికి మంచి లొకేషన్ ఏది అంటూ ఆయా వివరాలకు సంబంధించి శోధిస్తున్న వారి సంఖ్యదాదాపు పదిరెట్లు పెరిగిందని అన్నారు. అయితే బోర్డర్ దాటి తమ దేశంలోకి అడుగుపెట్టడం అంత సులువేమీ కాదని ధీమా వ్యక్తం చేసారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అధికారులు సిబ్బంది మొత్తం సరిహద్దుపైనే ఫోకస్ పెంచారని సరిహద్దుల్లో కెమేరాలు,సెన్సార్లు, డ్రోన్లను మొహరించామని చెప్పారు. చొరబాట్లను అడ్డుకోవడంతో పాటు దేశంలోని వలసదారుల సంఖ్యనుకూడా తగ్గించాలని ట్రూడో సర్కారు నిర్ణయించింది. 2024లో 4.85 లక్షలమందిని కెనడా శాశ్వత నివాసులుగా గుర్తించింది. వచ్చే ఏడాది ఈ సంఖ్యను 3.80 లక్షలకు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 నాటికి దేశంలోకి 3.65 లక్షలమంది వలసదారులను మాత్రమే అనుమతించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలుతెలిపాయి. కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నామని, కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకువస్తున్నామని, నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదో వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే అక్రమంగా వలస వచ్చినవారిని వెనక్కి పంపుతానని స్పష్టంచేసారు. మొత్తం వలస విధానాన్నే మార్చనున్నానని ప్రపంచంలోనే అత్యంతభారీ డిపోర్టేషన్ చేపడతానని అన్నారు. శరణార్థివిధానాలు సమీక్షిస్తున్నారు. దీనితో ఇతర దేశాలనుంచి అమెరికాకు అక్రమంగా వచ్చినవారిలో తీవ్ర ఆందోళన నెలకొంది.

**సరిహద్దుల్లో భద్రత మరింత పటిష్టం**





# పాంపియో, నిక్కీహేలీకి చోటు లేదు..



## అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 10:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన క్రమంలో తన కేబినెట్‌లో నిక్కీ హేలి, మైక్ పాంపియోలకు స్థానం లేదని ట్రంప్ వెల్లడించారు. ట్రూత్‌సోషల్ వేదికగా ఒక పోస్టుచేస్తూ ఐక్యరాజ్యసమితి మాజీ రాయబారి నిక్కీహేలి, మాజీ విదేశాంగ కార్యదర్శిమైక్ పాంపియోను నూతన కార్యవర్గంలోకి ఆహ్వానించడంలేదని, ఇంతకుముందు వారితో కలిసి పనిచేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది, దేశానికి చేసిన సేవకు వారికి ధన్యవాదాలని ట్రంప్ పోస్టుచేసారు. మరోవైపు ట్రంప్ ప్రకటనపై నిక్కీహేలి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితిలో అమెరికాను సమర్ధించే అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసిపనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉందని, రాబోయే నాలుగేళ్లలో అమెరికాను మరింత బలంగా సురక్షితంగా ముందుకు తీసుకెళ్లడంలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్‌లో పోస్టుచేసారు. నిక్కీ హేలి భారత సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు. సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన ఆమె ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే ట్రంప్‌కు పోటీగా బరిలోకి వచ్చారు. ఆ తర్వాత ఆయనకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. మైక్ పాంపియో ట్రంప్ అత్యంత సన్నిహితుల్లో ఒకరు. అధ్యక్షుడి కేబినెట్‌లో వీరిద్దరికి అవకాశం ఉంటుందని కథనాలు వచ్చినా అందుకు భిన్నంగా ట్రంప్ తన నిర్ణయాన్ని ప్రకటించడం విడ్డూరంగా ఉంది.

# ప్రముఖ తమిళనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత



**చెన్నై, నవంబరు 10:** ప్రముఖ చలనచిత్రనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూసారు. వృద్ధాప్యం కారణంగా కొన్నాళ్లుగా ఆయన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈక్రమంలోనే చెన్నైలోని ఆయన నివాసంలో శనివారం రాత్రి పొద్దుపోయాక తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. తమిళనటుడు అయిన ఢిల్లీ గణేశ్ తెలుగు సినిమాల్లో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించారు. తెలుగు హిందీ, తమిళ్ మలయాళ భాషల్లో 400కు పైగా సినిమాల్లో నటించారు. పలు సీరియళ్లు వెబ్ సిరీస్‌లలోనూ ఆయననటించారు. చివరిసారిగా కమల్‌హాసన్ సినిమా భారతీయుడు–2 లో కూడా నటించారు. ఢిల్లీ గణేశ్ మృతిపై తమిళసినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆదివారం చెన్నైలో గణేశ్ అంత్యక్రియలు పూర్తిచేసారు. సినిమాల్లో నటించాలనే ఆసక్తితో ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండస్ట్రీలోకి వచ్చారు. సుమారు పదేళ్లు భారత వైమానిక దళంలో ఆయన సేవలందించారు. తొలుత బాలచందర్ దర్శకత్వంలో నిర్మించిన తమిళ సినిమా పట్టిన ప్రవేశంలో నటించారు. 1977లో విడుదలయిన ఈ సినిమా ఆయనకు మంచి పేరుతెచ్చింది. తర్వాత తెలుగులోనూ పలుచిత్రాల్లో నటించారు. జైత్రయాత్ర, నాయుడమ్మ, పున్నమినాగు తదితర సినిమాల్లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. 1994లో తమిళనాడుప్రభుత్వం ఢిల్లీ గణేశ్‌ను కలైమామణి అవార్డుతో సత్కరించింది. తెలుగు తమిళభాషల్లో ఆయన 400కుపైగా చిత్రాల్లో నటించారు. 80 ఏళ్ల వయస్సున్న ఢిల్లీగణేశ్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. మృదంగం ప్లేయర్ గురుమూర్తిగా సింధుభైరవిలో ఆయన చేసిన నటనకు ఎంతోపేరు తెచ్చింది. అలాగే నాయగన్‌లో అయ్యర్; పాల్టాట్ మణిలో కుక్‌గాను, మైఖేల్ మదన కామరాజులో ఐయ్యర్ గాను, అవ్వై షన్ముగిలో సేతురామ అయ్యర్ గాను, థెనాలిలో సైకియాట్రిస్టుగాను, అపూర్వ సగోతరగళ్ సినిమాలో విలన్ ఫ్రాన్సిస్ అంబరసుగాను నటించి ప్రేక్షకులను మెప్పించారు.

# కమలాహారిస్ అపజయానికి బైడెన్ వ్యవహారశైలే కారణం

## డెమోక్రాట్ మద్దతుదారుల్లో అంతర్మథనం



**వాషింగ్టన్, నవంబరు 10:** బైడెన్ ఎన్నికల రైసులో కొనసాగి ఉంటే.. ట్రంప్ తేలిగ్గా 400 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకునేవారని శ్వేత సౌధం అంతర్గత సర్వేల్లో తేలిందట. ఈ విషయాన్ని మాజీ అధ్యక్షుడు ఒబామాకు గతంలో స్పీచ్ రైటర్‌గా పనిచేసిన జాన్‌ఫ్రావూ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన సేవ్ అమెరికా అనే పాడ్ కాస్ట్‌ను నిర్వహిస్తున్నారు. బైడెన్ అమెరికా ఎన్నికల రేసులో నిలబడి అతిపెద్ద తప్పు చేశారని అభిప్రాయపడ్డారు. 'బైడెన్ రేసు నుంచి వైదొలగి ఎన్నికల పగ్గాలు కమలాహారిస్ చేతికి అందించినప్పుడు మాకో విషయం తెలిసింది. అధ్యక్షుడి అంతర్గత సర్వే నివేదికల ప్రకారం ట్రంప్ 400ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకోనున్నట్లు ఆ నివేదికలు వెల్లడించాయి. అసలు బైడెన్ రేసులో ఉండటం అత్యంత ఘోరమైన నిర్ణయం. ఆయన డెమోక్రట్లకు పూర్తిగా పూర్తిగా నష్టం జరిగే వరకూ ఈ విషయాన్ని అంగీక రించలేదు. పైగా నా పాలన చరిత్రాత్మకం, అమెరికా ఆర్థికవ్యవస్థ ఎన్నడూలేనంత బలంగా ఉందని చెప్పారు. అంతేకాదు అధ్యక్షుడిబృందం కమల హారిస్‌కు వెన్నుపోటు పొడిచింది. ఆమె గెలవలేదని విలేకర్లకు లీకులు ఇచ్చింది' అని జాన్‌ఫ్రావూ పేర్కొన్నారు.

**బైడెన్‌ను తప్పుపట్టిన నాన్సీ పెలోసీ:** అమెరికా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బైడెన్ ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నేత నాన్సీ పెలోసీ కూడా జోబైడెన్‌ను తప్పుపట్టారు. ఆమె న్యూయార్క్ టైమ్స్‌తో మాట్లాడుతూ 'అధ్యక్షుడు తొందరగా వైదొలగి ఉండాల్సింది. అప్పటికే రేసుల్లో ఇతర అభ్యర్థులు ఉండేవారు అప్పుడు ఓపెన్ ప్రైమరీలు జరిగేవి. హారిస్ పేరును బైడెన్ నామినేట్ చేసే సమయానికి ఇక ప్రైమరీలు నిర్వహించడానికి సమయంలేదు. కొంచెం ముందుగా జరిగి ఉంటే పరిస్థితులు వేరేగా ఉండేవి. హారిస్ పోరాటం ఎంతో మందిలో ఆశలను పెంచాయి' అని పేర్కొన్నారు. ట్రంప్ తాజాగా ఆరిజోనా, నెవడాలో విజయం సాధించడంతో ఆయన మెజార్టీ 312కు చేరింది. స్వింగ్ స్టేట్స్ మొత్తం ఆయనకు పట్టం కట్టాయి.



# భారత్ పర్యటనకు వస్తున్న రష్యా మొదటి ఉపప్రధాని

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ భారత్‌లో పర్యటిస్తారని ఆదేశ దౌత్యకార్యాలయం ప్రకటించింది. నవంబరు 11న ముంబయిలోజరిగే రష్యన్ ఇండియన్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ సెషన్‌లో ఆయన పాల్గొంటున్నట్లు రష్యా దౌత్యకార్యాలయం ప్రకటించింది. ఇరుదేశాలపారిశ్రామికవేత్తల మధ్య సహకారం రవాణా లాజిస్టిక్స్, ఫైనాన్స్ డిజిటల్ టెక్నాలజీల సంబంధాలను విస్తరించడమే ఈకార్యక్రమ లక్ష్యమని వెల్లడించింది. బిజినెస్ కౌన్సిల్‌ఫర్ కోఆపరేషన్ విత్ ఇండియా ఫెడరేసన్ ఆఫ్ ఛాంబర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తున్నట్లు రాయబార కార్యాలయం వెల్లడించింది. సమావేశాలతో రెండుదేశాలమధ్య సంబంధాలు మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈనెల 12న అంతర్‌ప్రభుత్వ రష్యా ఇండియన్ కమిషన్ నిర్వహించే కీలక సమావేశంలో డెనిస్ మంటురోవ్ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమవుతారు. వాణిజ్య,ఆర్థిక,శాస్త్రీయ,సాంకేతికసాంస్కృతిక సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరుగుతాయని రష్యా హైకమిషనర్ కార్యాలయం ప్రకటించింది. భారత పర్యటనలో రష్యా ఉప ప్రధాని ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోను పాల్గొంటారని రాయబార కార్యాలయం వివరించింది.

# ఇజ్రాయెల్ ప్రధాని ఆఫీస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌పై లైంగిక ఆరోపణలు



**టెల్ అవీవ్, నవంబరు 10:** ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాచి బ్రేవర్మన్‌పై తీవ్ర ఆరోపణలు ఎగిసిపడ్డాయి. సైన్యంలో ఉన్నతస్థాయి అధికారిని కొన్ని విడియోలు చూపించి బెదిరించి యుద్ధసమయంలో కీలక సమావేశాల మినిట్స్ మార్చేసినట్లు ఒక పత్రిక ఆరోపించింది. ఇందుకోసం బ్రేవర్మన్ సదరు ఐడిఎఫ్ అధికారికి సంబంధించిన సున్నితమైన దృశ్యాలను ప్రధాని కార్యాలయ సిసిటివినుంచి సంపాదించారని తేలింది. ఒక ఐడిఎఫ్ అధికారికి ప్రధాని కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగినితో సంబంధం ఉంది. ఇందుకు సంబంధించిన విడియోలు బ్రేవర్మన్ సంపాదించి ఆ అధికారిపై దర్యాప్తుచేయాలని ఐడిఎఫ్ చీఫ్ హలావీని కోరారు. దీనిపై సైన్యం దర్యాప్తు నిర్వహించి వారి సంబంధంలో అధికార దుర్వినియోగం ఏమీ లేదని తేల్చింది. అయితే ప్రధాని కార్యాలయ సిబ్బంది సదరు వమిళా ఉద్యోగినిపై అనుమానం ఉందని చెప్పి ఆమె ఫోన్ తీసుకుని ఐడిఎఫ్ ఆఫీసర్‌తో సంభాషణలు వెలికితీసింది. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులు నెతన్యాహు ఆఫీస్ సిబ్బందిని కూడా ప్రశ్నించారు. వారం క్రితమే ప్రధాని ఆఫీసు నుంచి అత్యంత సున్నితమైన సమాచారం లీకయిందన్న ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో బ్రేవర్మన్ సిసిటివి దృశ్యాలను యాక్సెస్ చేసినట్లు తాజా విమర్శలు వచ్చాయి. గతవారం ఆర్మీ ఇంటెలిజెన్స్‌కు చెందిన కీలక పత్రాల్లోని సమాచారం విదేశీ పత్రికలకు లీక్ చేసిన ఆరోపణలపై నలుగురు ఐడిఎఫ్‌సిబ్బంది, నెతన్యాహు ప్రతినిధిని అరెస్టు చేసారు. ఈ లీక్ కారణంగానే హమాస్‌తో బందీల విడుదల ఒప్పందం కుదరలేదన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.

# తల్లిపాలను విరాళమిచ్చి గిన్నిస్ రికార్డు సాధించిన అమెరికా మహిళ



**న్యూయార్క్, నవంబరు 10:** తన రొమ్ముపాలను సుమారు 3.5లక్షలమంది పసికందుల ఆకలి తీర్చిన అమెరికా మహిళా గిన్నెస్ రికార్డును సాధించింది. అమెరికాలోని బ్రెస్ట్‌మిల్క్‌బ్యాంకుకు ఆతల్లి ఆలిస్సా ఒగ్లెట్రీ 2600 లీటర్ల పాలను బ్రెస్ట్‌మిల్క్ బ్యాంక్‌కు డొనేట్‌చేసింది. మిల్క్ బ్యాంకుకు పంపడంతోపాటు తన స్నేహితులు, తెలిసినవాళ్లు చుట్టుపకనకలవాళ్ల పిల్లలకు కూడా తన పాలన ఇచ్చినట్లు అమెరికాలోని ఈ టెక్సాస్ నివాసి ఆలిస్సా ఒగ్లెట్రీ వెల్లడించింది. 2010లో కొడుకు పుట్టిన తర్వాత తనకు పాలు తక్కువగా వచ్చాయని, పిల్లాడు తాగిన తర్వాత పా లను పిండి మిల్క్‌బ్యాంక్‌కు ఇవ్వడం ప్రారం భించానని చెప్పింది. ఒక నర్సు సాయంతో తానీ విరాళం ప్రారంభించానన్నారు. తల్లిపాలు సరి పోకపోవడం, కవలలు జన్మించిన సందర్భాల్లో పుట్టిన వెంటనే తల్లిని కోల్పోయిన పిల్లలను బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకులు ఆదుకుంటాయని ఆమె తెలిపింది. ఆ బ్యాంకులకు డొనేట్ చేయడం ద్వారా అవసరంలో ఉన్న చిన్నారుల ఆకలి తీర్చ వచ్చుని ఆలిస్సా వెల్లడించింది. ప్రైస్తుతం ఆమె వయసు 36 ఏళ్లు. 2010 నుంచి ఆమె బ్రెస్ట్ మిల్క్ డొనేట్ చేస్తున్నారు. నాలుగేళ్లలో 1569 లీటర్ల బ్రెస్ట్ మిల్క్‌డొనేట్ చేసి 2014లో ఆలిస్సా గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. టెక్సాస్‌లోని బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకుకు ఆమె డొనేషన్‌ప్రస్తుతం 2645 లీటర్లకు చేరింది. ఒక్క లీటర్ తల్లిపాలతో 11 మంది పసికందుల ఆకలి తీర్చవచ్చుని మిల్క్‌బ్యాంక్ సిబ్బంది చెప్పారు. ఈ లెక్కన ఆలిస్సా ఇప్పటివరకూ డొనేట్ చేసిన పాలతో ఏకంగా 3.50లక్షలమంది చిన్నారుల ఆకలి

# బాలాసాహెబ్‌ను అవమానించిన కాంగ్రెస్‌తో ఉద్ధవ్‌థాకరే

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్‌షా ధ్వజం**



**ముంబయి, నవంబరు 10:** శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ థాకరేను అవమానించిన వారితోనే ఉద్ధవ్‌థాకరే అంటకాగుతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధ్వజమెత్తారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలాసాహెబ్, సావర్కర్‌లను అవమానించిన వారిపక్షాన్నే ఇప్పటికీ కొనసాగుతున్నారన్నారు. బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసిన అమిత్‌షా మాట్లాడుతూ ఎంవిఎలో భాగమైన శివసేన థాకరే, కాంగ్రెస్; ఎన్సీపీలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రతిపక్షాలు బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదని బాలాసాహెబ్ సావర్కర్లను అవమానించిన కాంగ్రెస్ పక్షంలోనే ఉద్ధవ్‌థాకరే నిలిచారని విమర్శల దాడిచేసారు. సావర్కర్‌గురించి రెండుమాటలు మాట్లాడాలని రాహుల్ గాంధీని ఉద్ధవ్‌థాక్రే కోరగలరా అని ప్రశ్నించారు.అ యోధ్య రామమందిరం, పౌరసత్వ చట్టసవరణ, ఉమ్మడి శిక్షా స్మృతి ఇలా ఎన్నో అంశాల్లో కాంగ్రెస్‌నుంచి వ్యతిరేకత వచ్చిందని, అలాంటి వారితోనే ప్రస్తుతం శివసేన అధినేత ఉన్నారన్నారు. కల్లబొల్లి వాగ్దానాలతో లాభంలేదనే అంశాన్ని ఎన్సీపీ ఎస్పీ అధినేత శరద్ పవార్‌కు తెలియచేయాలనుకుంటున్నామని అమిత్‌షా విమర్శలతో దండెత్తారు. యుపిఎ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన మహారాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం ఏంచేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ఉనికిలో ఉన్నంతకాలం మతపరమైన రిజర్వేషన్లు ఉండవని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేసారు. ఒబిసిలు, దళితులు, గిరిజనుల రిజర్వేషన్‌పరిమితిని తగ్గించి ముస్లిలకు రిజర్వేషనున్న కల్పించాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో ఎక్కడా మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించే నిబంధనలు లేవన్నారు. కాంగ్రెస్‌ను ఒబిసి వ్యతిరేక పార్టీ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకోసం ఆయన జార్ఖండ్‌లోని పలామూ, తూర్పు సింగ్భుం పొట్కాలోని ఎన్నికల సభల్లో పాల్గొని ప్రసంగించారు. జార్ఖండ్‌లోని జెఎంఎం కూటమి అత్యంత అవినీతికూటమి అని బంగ్లాదేశ్ చొర బాటుదారులకు సోరెన్‌ప్రభుత్వం రెడ్‌కార్పెట్ వేస్తోందని, వారిని ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారని విమర్శించారు. అవినీతి కాంగ్రెస్ జెఎంఎం నేతలను జైలు ఊచలు లెక్కపెట్టిస్తామని హెచ్చరించారు. లూటీకి గురయిన ప్రతి పైసాను తిరిగి వసూలు చేస్తామని అమిత్‌షా స్పష్టం చేసారు.



# సీనియర్ కాంగ్రెస్ నేత ఆప్‌లో చేరిక

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఐదుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన పార్టీ సీనియర్ నాయకుడు మతీన్ అహ్మద్ పార్టీకి రాజీనామాచేసి ఆమ్ ఆద్మీపార్టీలోచేరారు. ఆప్ జాతీయకన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆయన పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయిజ. అందుకు ముందుగానే ఈసీనియర్ కాంగ్రెస్ నాయ కుడు 1993 నుంచి 2013వరకూ ఢిల్లీలోని సీలంపూర్ స్థానంనుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్‌స్థానంనుంచే ఆయన ఆప్ తరపున పోటీచేస్తారని ఆప్‌నేతలే చెపుతున్నారు. మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలశ్యం అయినా ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు. మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరిజరబేర్ అహ్మద్, ఆయన భార్య కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుప్తాచౌదరి అక్టోబరులోనే కేజ్రీవాల్ సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. దీనితో ఢిల్లీలోని సీలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దషాక్ తగిలినట్లయింది.




# 23 మంది మత్స్యకారులను అరెస్టు చేసిన శ్రీలంక నేవీ

## పడవలు కూడా స్వాధీనం

**చెన్నై, నవంబరు 11:** తమ సముద్రజలాల్లోకి ప్రవేశించి అక్రమంగా చేపలవేట కొనసాగిస్తున్నారన్న అభియోగాలపై శ్రీలంక నావికాదళం అధికారులు 23మంది తమిళనాడు మత్స్యకారులను అరెస్టుచేసి వారి పడవలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ సముద్రజలాల సరిహద్దును కూడా దాటుకుని వారు వచ్చారని నేవి చెప్పింది. నెడుంతీవు ద్వీపం వద్ద శ్రీలంక నేవీ పెట్రోలింగ్ పడవ వారిని చుట్టు ముట్టింది.వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారిని అక్కడినుంచి కంకేశన్ తురై నేవల్ క్యాంప్‌కు తరలించింది. ఆతర్వాత జాఫ్నా మత్స్యశాఖఅ ధికారులకు అప్పగిస్తామని నేవీ అధికారులు తెలిపారు. ఇదే తరహాలో గత అక్టోబరులో కూడా 16 మంది మత్స్యకారులను రామేశ్వరంలో అరెస్టుచేసారు. అంతర్జాతీయ జలవనరుల సరిహద్దును దాటివచ్చారని వారిని అరెస్టుచేసి వారి పడవలను కూడా స్వాధీనం చేసుకున్నారు. దీనితో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖరాసి వారిని దౌత్యపరమైన సంప్రదింపులతో విడుదల చేయించాలని కోరారు. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నేవీ అరెస్టుచేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ఈసంఘటన వారి కుటుంబాల్లో కూడా అలజడి రేపుతున్నాదని, తక్షణమే దౌత్యపరమైన చర్చలు జరిపి వారిని విడుదల చేయించాలని కోరారు.

# లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఓకే: ఇజ్రాయెల్



**టెల్‌అవీవ్, నవంబరు 10:** ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉత్తర సరిహద్దులోని లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా సంస్థల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిమిత కాల్పుల విరమణకు సంబంధించిన ఒప్పందం వివరాలు తెలియరాలేదు. గాజాలో ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలని లేకుంటే టెల్‌అవీవ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి పలు ఆంక్షలు విధించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ఉత్తర లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఆలోచిస్తున్నట్లు ఆ కథనాల సారాంశం. ఇప్పటివరకు లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 3,136 మంది మృతి చెందగా, 13,978 మంది గాయపడినట్లు అక్కడి మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీరిలో 619 మంది మహిళలు, 194 మంది చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది.

**గాజాపై ఇజ్రాయెల్ దాడులు:** మరోవైపు ఉత్తర గాజా స్ట్రిప్‌లో జబాలియాలోని ఓ ఇంటిపై ఇజ్రాయెల్ ఆదివారం తెల్లవారుజామున దాడులు చేసింది. ఈ దాడుల్లో సుమారు 32 మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి.

# నిజ్జర్ సన్నిహితుడు డల్లా కెనడాలో అరెస్టు



**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత్‌కు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాది అర్షదీప్ సింగ్ అలియాస్ ఆర్ష్‌దల్లా పోలీసులకు చికానకడు. కెనడా పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు తేలింది. గతనెల కెనడాలోని ఒక పట్టణంలో ఉగ్రవాదులు కాల్పులుజరిపిన సంఘటనలో డల్లాప్రమేయం ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌కు అర్షదీప్‌సింగ్ సన్నిహితుడు. గతనెల 27,28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో ఉగ్రవాదులు కాల్పులుజరపిన ఘటనలో ఆతడిప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు జంటగాఈ దర్యాప్తుచేసారు. తాజాగా ఆతడిని అరెస్టుచేసినట్లు అక్కడి అధికారవర్గాలు ధృవీకరించారు. ప్రస్తుతం ఆతడు భార్యతో కలిసి కెనడాలో నివసిస్తున్నాడు. అక్కడినుంచే పంజాబ్‌లో నేరకార్యకలాపాలకు పాల్పడినట్లు తేలింది. కాంగ్రెస్‌నేత బల్జిందర్‌సింగ్ బల్లి హత్యకు కారణం అయ్యాడు. తన తల్లి పోలీసుల కస్టడీలో ఉండటానికి కాంగ్రెస్ నాయకుడే కారణమని అందుకే హత్యచేసినట్లు పోస్టుకూడా చేసారు. మరిన్ని నేరాలకు పాల్పడుతుండటంతో భారత్ హోంశాఖ ఆతడిని 2023లోనే నిషేధిత

# నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా జస్టిస్ గవాయి



**న్యూఢిల్లీ, నవంబరు 10:** జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా) కార్యనిర్వా హక చైర్మన్‌గా సుప్రీంకోర్టు న్యాయమూర్తిజస్టిస్ బిఆర్ గవాయి నియమితులయ్యారు. ఈనెల 11నుంచి ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు కేంద్ర న్యా యశాఖ ప్రకటించింది. ఈఅథారిటీ సమాజంలోని బలహీనవర్గాలకు ఉచితంగా న్యాయసేవలను అందిస్తుంది. అథారిటీకి ప్యాట్రన్ ఇన్ ఛీఫ్‌గా చీఫ్ జస్టిస్ వ్యవహరిస్తారు. సిజెఐ తర్వాత సీనియర్‌మోస్ట్ జడ్జి ఎగ్జిక్యూటివ్‌చైర్మన్‌గా ఉంటారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా సిజెఐ కావడంతో ఇపుడు జస్టిస్‌గవాయి సిజెఐ తర్వాత అత్యంత సీనియర్ జడ్జిగా ఉన్నారు. అందుకే న్యాయశాఖ ఆయన్ను నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమించింది.

# మాస్కోపై ఉక్రెయిన్ 17 డ్రోన్ దాడులు: రష్యా

**మాస్కో, నవంబరు 10:** రష్యా–ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ యుద్ధం కొనసాగుతోంది. రష్యా రాజధాని మాస్కోను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు పేర్కొన్నారు. రామెన్‌స్కోయ్, కొలోమెన్‌స్కీ జిల్లాలతో పాటు మాస్కోకు నైరుతి దిశలో ఉన్న డొమోడెడోవో నగరంలో 12 డ్రోన్లను ధ్వంసం చేశామని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కాగా కొద్ది రోజులుగా రష్యా ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. క్షిపణులు, డ్రోన్లు, బాంబులతో రష్యా దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురుదాడులకు పాల్పడుతోంది.





## బొలేరో వ్యాన్ బోల్తా

# ఒకరి మృతి, 15 మందికి గాయాలు

**శృంగవరపుకోట (విజయనగరం జిల్లా) నవంబరు 10 ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఎస్ఆర్ పురం ప్రాంతంలో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టివాని పాలెం గ్రామానికి చెందిన సుమారు 40 మంది రెండు బొలేరో వాహనాల్లో ఎస్ఆర్ పురం సమీపంలో ఎగువ కొండపర్తిలో ఉన్న వైకుంఠగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ఆదివారం ఉదయం వెళ్ళారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవాలయం నుంచి తిరిగి వస్తుండగా ఒక వ్యాన్ ముందుగా వెళుతూ ఒక మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద బండరాయిని ఢీ కొని బోల్తా పడింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 20 మందిలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో సూరెడ్డి కిరణ్ (25) అనే యువకుడు తలకు తీవ్రమైన గాయం తగలడంతో ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.కాగా ఈ వాహనం వెనుక వస్తున్న మరో వాహనంలో ఉన్న వారు తమ ముందు వాహనం బోల్తా పడడాన్ని గమనించి గాయపడిన వారిని వెంటనే ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మరో నలుగురు వ్యక్తులకు కూడా తలకు తీవ్ర గాయాలవ్వడం, పరిస్థితి విషమించడంతో వైద్యులు వారికి ప్రథమ చికిత్సచేసి అనంతరం విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. గాయపడిన మరో పది మందికి కూడా ప్రాథమిక చికిత్స చేసి అనంతరం వారిని కూడా మెరుగైన వైద్య ్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీట మునిగిన అయ్యప్ప భక్తుడు

## కాపాడే ప్రయత్నంలో మరో యువకుడు మృతి

**చిల్లకూరు, నవంబరు 10, ప్రభాతవార్త :** స్నానానికి వెళ్ళి అయ్యప్ప భక్తుడు నీట మునగడంతో మరో యువకుడు కాపాడే ప్రయత్నంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం అన్నంబాక దళితవాడలో ఆదివారం చోటు చేసుకుంది. చిల్లకూరు మండల పరిధిలోని అన్నంబాక దళితవాడకి చెందిన నెల్లూరు శ్రీకాంత్ (16), అయ్యప్ప మాల ధరించి ఉన్నాడు. కాకి ఆనందబాబు (17) మరో యువకుడుతో కలిసి ఆదివారం మధ్యాహ్నం మర్రిగుంట చెరువులో స్నానం చేస్తుండగా అయ్యప్ప మాల ధరించి ఉన్న శ్రీకాంత్ అదుపుతప్పి నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన ఆనందబాబు స్వామిని కాపాడే ప్రయత్నంలో అతను కూడా నీటిలో మునిగిపోయాడు. మూడో వ్యక్తి జరిగిన విషయాన్ని గ్రామంలో తెలపగా వెంటనే గ్రామస్తులు వచ్చి చెరువు మొత్తం వెతకగా ఇద్దరి యువకుల మృతదేహాలను బయ టకు తీశారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం గుడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా తల్లిదండ్రులు బోరుమని విలపించారు.ఆ గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సామాన్యభక్తులకు దర్శనం ప్రశ్నార్థకం



**శ్రీకాళహస్తి,నవంబరు 10 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు.ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 30 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ,నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది.రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి.అయితే దళారులు అడ్డదారుల్లో తీసుకెళ్ళి వారికి ఇబ్బందికరంగా మారింది. అంతేకాక స్థానికంగా పాలన మారింది.ఇక్కడ గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు సుదర్శనం అవకాశం కల్పించాలని మళ్ళీ మళ్ళీ రావాలనే భావన కలగాలని ఎందుకొచ్చామబ్బా అనే నిరాశ ఉండరాదని సూచనలు చేసారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది.శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2724 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1092, రూ.1500ల టిక్కెట్లుతో 319మంది., రూ.2500ల టిక్కెట్లు 260, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 69 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 108 మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 54. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది.ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షించారు.

# పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత ముఖ్యం

## ఇష్టాగోష్టి కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్త:** పాత్రికేయ రంగంలో యాజమాన్యం విధానాలు ఎంత ముఖ్యమో, పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత అంత ముఖ్యమని సీనియర్ పాత్రికేయుడు సాహితీవేత్త కె.శ్రీనివాస్ ఉద్ఘాటించారు. విజయవాడ ప్రెస్ క్లబ్లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పాత్రికేయ ప్రస్థానం విజయవాడలో సబ్ ఎడిటర్‌గా మొదలైందన్నారు. వృత్తి పరంగానే కాక, సాహిత్యపరంగా, పుస్తక ప్రదర్శన కోసం విజయవాడకు వస్తూ ఎంతోమంది మిత్రులను సంపాదించుకున్నానని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ వాసిగా ఆ ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరిస్తానని కొందరు అనుమానం వ్యక్తం చేశారని, పాత్రికేయులు కుల,మత, ప్రాంతాలకు అతీతంగా సమాజంకోసం బాధ్యతతో మెలగాలని, అందుకే తన రాతల పట్ల అనుమానం వ్యక్తం చేసిన వారు సైతం తర్వాత అభిమానించారని పేర్కొన్నారు. పాత్రికేయులు ఏ స్థాయిలో ఉన్నా నిత్యం నేర్చుకుంటూ ఉండాలని సూచించారు. మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంలోని కవితలు విశాఖపట్నంలో ఏయే ప్రాంతాల్లో కూర్చుని రాశారనే కథనం ప్రచురించడం తన పాత్రికేయ జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందని వివరించారు. ప్రస్తుత సమాజంలో పరిశోధనాత్మక జర్నలిజం లేకుండా పోయిందని, ప్రభుత్వాల్లో అవినీతి జరుగుతోందని ప్రజలకూ తెలుసని అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ చేసినా పాత్రికేయ రంగంతో అనుసంధానాన్ని కొనసాగిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీనివాస్ సతీమణి సుధ మాట్లాడుతూ వ్యక్తిగతంగా సున్నిత మనస్కులైన ఆయన ఒక గొప్ప తండ్రిగా పిల్లలను పెంచారన్నారు. శ్రీనివాస్ అరెస్టైనప్పుడు పాత్రికేయులంతా తమతో ఉన్నారు కాబట్టే ఇంత సాధించగలిగారని వివరించారు. సభాధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో అభిమానులను సంపాదించుకున్న శ్రీనివాస్ మీడియా, జర్నలిస్టుల మీద ఎక్కడ దాడులు జరిగినా వ్యతిరేకించి పోరాడటంలో ముందుం డేవారని వివరించారు. ఐజేయు కౌన్సిల్ సభ్యులు షేక్‌బాబు, విజయవాడ అర్బన్ అధ్య క్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, చిన్న పత్రికల సంఘం సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు చిగురుపాటి సతీష్, వడ్లమూడి పద్మావతి, వీరపనేని కృచ్చేవ్ మాట్లాడారు. సభకు యూనియన్ విజయవాడ అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు స్వాగతం పలు కగా సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ దంప తులకు శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీ కృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, కోశాధికారి సయ్యద్ అహ్మద్ హుస్సేన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు సాంబశివరావు, సుబ్బారావు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. ?నగరంలోని వివిధ సామాజిక సాంస్కృతి సంస్థలు పాత్రికేయడు,సాహితీవేత్త కె.శ్రీనివాస్‌ను సన్మానించారు.

# నేటి నుండి భవానీ మండల దీక్షలు

## దుర్గమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యులు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 10, ప్రభాతవార్త :** నేటి నుండి భవానీ దీక్షాపరుల మండల మాల ధారణలు ప్రారంభవుతాయని ఇఓ కెవిస్ రామారావు తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్ధమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 న సత్యనారాయణపురం లోని శ్రీ శృంగేరీ శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6.30 గంటలకు కలశ జ్యోతి మహోత్స వం నగరోత్సవంగా ప్రారంభమై శ్రీ అమ్మవారి దేవస్థానంకు చేరుతుందన్నారు. అలాగే డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న అగ్ని ప్రతిష్టాపన, శతచండీయాగము, గిరి ప్రదక్షణ, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**ఆదిత్యునికి ప్రత్యేక పూజలు:** గ్రహమండలాధిపతి ఆదిత్యునికి దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆదిత్యుని పేరిట ప్రారంభమయ్యే ఆదివారం నాడు లోక కళ్యాణార్థం నిర్వంచించిన ఈ సూర్యోపాసన సేవలో ద్వాదశాదిత్యులను మంత్ర పఠనాలతో పూజించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**భక్తులరద్దీపై ఇఓ చర్యలు:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా పెద్దఎత్తున తరలివచ్చిన భక్తుల రద్దీపై ఇఓ కెవిస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. వన్‌టౌన్ సిఐ గురుప్రసాద్ రెడ్డితో చర్చించారు.

**దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఇఓ కెవిస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, శ్రీ అమ్మ వారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యులు:** ఆదివారం దుర్గమ్మవారిని టిటిడి నూతన పాలక వర్గం సభ్యులు ఆర్ఎస్ దర్శన్, తమ్మిశెట్టి జనకీ దేవి దంపతులు, అనుగోలు రంగశ్రీ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెవిస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు ఆదివారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెవిస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెవిస్ రామారావు ప్రకటించారు.

**నిత్యాన్నదానానికి రు.లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన సట్టూరి కావ్య, రాఘవేంద్ర లు ఆదివారం ఇఓ కెవిస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మవారికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సత్సంగోత్సవాంజలి:** దుర్గమ్మ ఆలయంలో మహాసత్సంగం పేరున ఆర్ట్‌ఆఫ్ లివింగ్ నేతృత్వంలో వన్‌టౌన్ వీధుల నుండి బ్రాహ్మణ వీధిమీదుగా కనకదుర్గానగర్ అక్కడినుండి కళావేదికకు పాదయాత్రగా భక్తిసంగీతం ఆలపిస్తూ బృందాలు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన ఈ అపురూప భక్తిసంగీతం, భజనల కార్యక్రమంలో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ద్వితీయ గురువులు రిషి దేవప్రీత్, సాధిక అమృత భారతి, గాయకులు ప్రత్యూష, ధీరజ్, రఘువీర, శ్రావణి, ఇందిర, రామకృష్ణల గానామృతానికి చిట్టిబాబు తబలాతో, యజ్ఞేశ్ గిటార్‌తో సహకరించారు. కార్యక్రమం అనంతరం ఇఓ కెవిస్ రామారావు వారిని సత్కరించి దుర్గమ్మవారి ప్రసాదాలు, మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుర్గమ్మ భక్తులు జేజేలతో శివ నామస్మరణ, దుర్గమ్మ నామస్మరణలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు.







అన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు అనుగోలు రంగశ్రీ దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెవిస్‌రామారావు



ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సత్సంగం బృందాన్ని సత్కరిస్తున్న ఇఓ

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

## ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కూనపరెడ్డి కన్నబాబు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పలువు రు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, మున్సి పల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కూనపరెడ్డి కన్నబాబు పూర్తి అదనపు బాధ్యతలు, స్వచ్ఛంధాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, కార్మిక ,ఫ్యాక్టరీలు, బాయిలర్లు, ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అదరపు కార్యదర్శిగా గంధం చంద్రుడు, వ్యవసాయ,సహకార శాఖ డిప్యూటీ కార్యదర్శిగా డి,హరిత నియమితులయ్యారు.

# అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ స్కీం జీవోను అమలు చేయాలి

## ఎపిడబ్ల్యూయుజె డిమాండ్

**విజయవాడ, నవంబరు 10:** జర్నలిస్టుల హౌసింగ్ స్కీం విషయంలో గతంలో అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ పేరిట ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలని ఏపీయుడబ్ల్యూజే విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. ఏపీయుడబ్ల్యూజె విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గ సమావేశం ఆదివారం అర్బన్ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు పాల్గొని కొత్త అక్రెడిటేషన్లు, జర్నలిస్టుల హౌసింగ్ స్కీం తదితర అంశాలపై రాష్ట్ర నాయకత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా హౌసింగ్ స్కీం విషయంలో గత తెలుగు దేశం ప్రభుత్వ హయంలో జారీ చేసిన ఉత్తర్వులపై చర్చించారు. గతంలో రాజధాని ప్రాంతంలో 30 ఎకరాలు అమరావతి సొసైటీకి కేటాయిస్తూ సీఆర్డీయే హ్యాపీనెస్ట్ 3కింద నాలుగు కేటగిరీల్లో అపార్ట్మెంట్‌లను నిర్మాణం చేసి ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి జర్నలిస్టుల వాటా కింద చెల్లించాల్సిన నగదుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం భరించే రాయితీని కూడా ఖరారు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. తిరిగి ఆ ఉత్తర్వులను పునరుద్ధరించడం ద్వారా జర్నలిస్టుల ఇంటి కల నిజం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు నిబంధనల పేరిట కొర్రీలు వేయకుండా అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని తీర్మానించారు. రాష్ట్ర స్థాయి ఎన్నికల నిర్వహణకు యూనియన్ అర్బన్ తరుపున మోదుమూడి మురళీ కృష్ణ ను ఎన్నికల అధికారిగా నియమిస్తూ మరో తీర్మానం చేశారు. సంయుక్త కార్యవర్గ సమావేశంలో యూనియన్ కార్యదర్శి దారం వేంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఐజేయు కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, ఏపీ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్, రెండు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఇక ఇళ్ళ స్థలాల కేటాయింపు అంశంలో గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఏ విధానాన్ని అను సరించిందో అదే విధానం,సంబంధిత జీవోను అమలు చేయాలని ఏపీ మేధావుల సంఘం అధ్యక్షుడు విజయ కుమార్ ఘంటా సీఎం చంద్రబాబుకు పంపిన ప్రత్యేక మెయిల్‌లో డిమాండ్ చేసారు.

# సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరో ఘనత

## తెలంగాణలో ఆరు నెలల వ్యవధిలో కరుడుగట్టిన 165 మంది సైబర్ నేరగాళ్ల పట్టివేత

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరో ఘనతను అందుకుంది. గత ఏప్రిల్ నుంచి ఆరు నెలల వ్యవధిలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 165 మంది కరుడుగట్టిన సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. రాష్ట్రంలో గత ఏప్రిల్ నెలలో కొత్తగా ఆరు సైబర్‌క్రైం పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసిన తరువాత ఆయా ప్రాంతాల్లో నమోదవుతున్న సైబర్ నేరాలను హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్వయంగా విచారించసాగారు. ఈ ఆరు పోలీసుస్టేషన్లకు అధికారులున్నా అజమాయిషీ అంతా హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారు లదే కావడం గమనార్హం. ఈ పోలీసు స్టేషన్లు ఏర్పాటైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులకు సంబంధించి సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వేగంగా విచారణ చేబట్టి దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో వున్న నేరగాళ్లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపు తుండడంతో మెరుగైన ఫలితాలు రాసాగాయి. ఈ క్రమంలోనే తక్కువ వ్యవధిలో 165 మంది నేరగాళ్లు పట్టుబడ్డారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో నమోదైన 76 కేసుల్లో వీరు నిందితులుగా తేలగా మొత్తం మీద తెలంగాణవ్యాప్తంగా వున్న 795 కేసులు, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న 3357 కేసుల్లో వీరు నిందితులుగా తేలింది. పట్టుబడ్డ నేరగాళ్లలో తెలంగాణతోపాటు ఎపి, అసోం, ఢిల్లీ, ఒడిశా, గుజరాత్, రాజస్తాన్, జార్ఖండ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, బెంగాల్‌కు చెందిన వారుగా తేలింది. కాగా అరెస్టయిన నేరగాళ్లలో 45 శాతం మంది డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారు కాగా 34 మంది పదవ తరగతి అంతకన్నా తక్కువ చదివిన వారు వున్నారు. 21 శాతం మంది సొంతంగా ఉపాధిపొందిన వారు కాగా తొమ్మిది శాతం మంది విద్యా ర్థులు ఉన్నారు. మూడు శాతం నేరగాళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు, 14 శాతం నిరుద్యోగులు ఉన్నారు. ఇక నేరగాళ్ల వయో పరిమితి వరకు వస్తే 49 శాతం మంది 21 నుంచి 30 యేళ్లలోపు వుంటే 28 శాతం మంది 31 నుంచి 40 యేళ్ల మధ్య వున్నారు. 10 శాతం మంది 41 నుంచి 50 యేళ్ల వయస్సు కలిగిన వారు వున్నారు. సైబర్ నేరాల వివరాలను పరిశీలిస్తే ఎక్కువగా పార్ట్‌టైం ఉద్యోగాలు, పెట్టుబడుల స్కాం వున్నాయి. దీంతోపాటు డిజిటల్ అరెస్టు, లోన్ ఫ్రాడ్, వ్యాపారం మోసాలు, సైబర్‌స్లావెరి, హ్యాకింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్ ఫ్రాడ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్, డేటింగ్ యాప్‌కు సంబంధించిన నేరాలు కూడా ఉన్నాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించడంతోపాటు అన్నివర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ల విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్లు ఏ రకంగా అయినా మోసాలకు పాల్పడే వీలుండడంతో అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.

# బిసి కులగణనకు బిజెపి అనుకూలం


## తెలంగాణ బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్



**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగణన చేయడం బిజెపి అందరి కంటే అనుకూలం అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిసి గణనకు బిజెపి అనుకూలమా? ప్రతికూలమా? అని, ఎంపి డా.లక్ష్మణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. బిసిల పట్ల వ్యతిరేకంగా నెహ్రూ నుంచి మొదలై ఇందిరా, రాజీవ్, మన్మోహన్‌సింగ్ వరకు కేంద్రంలో మీ ప్రభుత్వ విధానాలు ఉన్నారయన్నారు. 1955లో నెహ్రూ ప్రభుత్వం వెనుబ డిన తరగతుల కోటాను సిఫార్సు ను కాకా కలేకర్ కమిషన్ నివేదికను తిరస్కరించింది మీ నెహ్రూ ప్రభుత్వం కాదా అంటూ ప్రశ్నించారు. కులగణనపై ఏయే విషయాలు బిసి, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేయాలి అని అనుకుంటున్నారో స్పష్టం చేయాలన్నారు. వ్యక్తిగత విషయాలను తెలుసుకుని దాని ద్వారా ప్రభుత్వం ఏమి చేయాలి అనుకుంటున్నారో బహిరంగంగా చెప్పాలన్నారు. మీరు పేద ప్రజలకు మేలు చేయాలి, అంటే మీకు సొంత ఇళ్లు ఉందా లేదా? రేషన్‌కార్డు ఉందా లేదా అన్న విషయాలు ఎందుకన్నారు. మంత్రి బిసి సంక్షేమానికి పాటుపడి మీ ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెచ్చి మేలుచేయాలని, అంతేగానీ, లక్ష్మణ్ మీద, కిషన్‌రెడ్డిమీ ప్రకటనలు మానుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రభుత్వం ద్వారా ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కార్యాలయ ఇంచార్జ్ ప్యారసాని వెంకటేష్, కోశాధికారి ఆకారం రమేష్‌లు పాల్గొన్నారు.

# హసీనా కోసం ఇంటర్‌పోల్ సాయం

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం వెల్లడి



**ఢాకా, నవంబరు 10:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమెను స్వదేశానికి తీసుకు వచ్చేందుకు ఇంటర్‌పోల్ సాయం కోరతామని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. నేరారోపణలకు సంబంధించి ఆమెతోపాటు దేశం వీడి వెళ్లిన అనేకమంది స్వదేశంలో విచారణ ఎదుర్కొనాల్సిందేనని ప్రకటించింది. ఇంటర్‌పోల్ ద్వారా త్వరలోనే రెడ్ కార్నర్‌నోటీసులు జారీచేస్తామని పారి పోయినవారు ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా తిరిగి స్వదేశానికి తీసుకువచ్చి కోర్టులో నిలెబడతామని బంగ్లాదేశ్ ప్రభుత్వ న్యాయవ్యవహారాల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరిగిన విద్యార్థుల ఉద్యమంపై షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం అణచివేత ధోరణి తీవ్ర హింసకు దారితీసింది. ఈ క్రమంలో వందలాది మంది మృతిచెందారు. అధికార గణాంకాలప్రకారం 753 మంది చనిపోగా వేలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. అందుకు సంబంధించి హసీనాతోపాటు ఆమెపార్టీ నేతలపైనా అనేక కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. హసీనా ప్రస్తుతంభారత్ ప్రభుత్వ శరణార్థిగా ఆశ్రయం పొందుతున్నారు.

# తెలంగాణ విజయ డెయిరీ బకాయిల్లో రూ.50 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పాడి రైతులకు పాల బకాయిలు చెల్లించనుంది. ఈ మేరకు ఒక నెల పెడింగ్ బిల్లుల చెల్లింపు కోసం 5 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ పెండింగ్ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరో నెల బకాయిలను కూడా త్వరలోనే చెల్లించనున్నట్లు వెల్లడించారు. కాగా పాడి రైతుల నుండి 4.4 లక్షల లీటర్లను విజయ డయిరీ కొనుగోలు చేస్తోంది.

అయితే ఇటీవల కాలంలో నిధుల సమస్య ఏర్పడింది. దీంతో పాల బిల్లు పెండింగ్‌లో పడ్డాయి. తాజాగా వాటిని ఒక్కొక్కటిగా అధికారులు విడుదల చేస్తున్నారు.

# కర్ణాటకకు తెలంగాణ ఫిషరీస్ బృందం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** చేపల పెంపకం, విక్రయం, మార్కెట్లకు సంబంధించి అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మత్స్య శాఖ అధికారుల బృందం కర్ణాటకలో పర్యటిస్తోంది. ఆదివారం ప్రారంభమైన పర్యటన ఈ నెల 13వ తేదీ వరకూ కొనసాగనుంది.

## అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గవర్నర్ ఆదేశాల నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ జనరల్ ఢిల్లీలో ఉన్న సమయంలో, ఆయన పేరుతో డీజీపీ కార్యాలయానికి విజయ రాజు లేఖ రాసినట్టు గుర్తించారు. గత అసెంబ్లీ చీఫ్ మార్షల్ దియో ఫిలిప్స్ పై అసెంబ్లీలో ఎలాంటి రిమార్కు లేదని విజయరాజు ఆ లేఖలో పేర్కొన్నారు. అప్పటికే దియో ఫిలిప్స్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక వచ్చినప్పటికీ, విజయరాజు డీజీపీకి లేఖ రాయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తన పేరు మీద లేఖ రాయడం, దియో ఫిలిప్స్ సత్ప్రవర్తనతో కూడిన వ్యక్తి అని విజయరాజు పేర్కొనడం పట్ల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై వివరణ జరిపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆ మేరకు నివేదికను గవర్నర్‌కు పంపించారు. గవర్నర్ సిఫారసుల మేరకు అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి విజయ రాజుపై సస్పెన్షన్ వేటు వేశారు.

## తెలుగు రాష్ట్రాలకు కొత్త రైల్వే ప్రధాన వైద్యాధికారి

**గుంతకల్లు రైల్వే,నవంబరు 10,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రధాన వైద్యాధికారిణి (పిసియండి) గా ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసు క్యాడర్‌కు చెందిన డాక్టర్ నిర్మలా నరసింహన్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్మెంట్ ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ సికె వెంకటేశ్వర్లు ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో సదరన్ రైల్వే పిసిఎండిగా పనిచేస్తున్న నిర్మలా నరసింహన్‌ను రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ సిఎండిగా నియమించింది. కాగా డాక్టర్ నిర్మలా నరసింహన్ స్థానంలో ప్రస్తుతం సదరన్ రైల్వేలో పనిచేస్తున్న డాక్టర్ రంగనాథన్ కళ్యాణి మునుస్వామి(యస్ కళ్యాణి)ని సదరన్ రైల్వే సిపిఎండిగా నియమించినట్లు ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు.



## వ్యవస్థీకృత నేర రాజకీయాల్లో చంద్రబాబు బరితెగింపు: జగన్

**విజయవాడ నవంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్గనైజ్డ్ క్రైమ్‌తో కూడిన పాలిటిక్స్ సాగిస్తూ చంద్రబాబు మరింతగా బరి తెగించారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు.ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలన, మోసాలు, వైఫల్యాల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చంద్రబాబు సృష్టించిన అబద్దాన్ని ఎల్లో మీడియా మోయడం ఆ తర్వాత ఆ పార్టీల నాయకులు ,వారిని మోస్తున్న అధికారులు ప్రజల్లో అశాంతిని రేపేలా చేయడం ఒక పన్నాగం ప్రకారం జరిగాయని ఎత్తి చూపారు. సోషల్ మీడియాపై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ఎండగడుతూ శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే దొంగే ఎదుటివారిని పట్టుకుని దొంగా అన్నట్టుగా చంద్రబాబు తీరు ఉంది. నలభై ఏళ్లుగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న చంద్రబాబు ఇప్పుడు కూడా అదే చేస్తూ ఎదుటివారి మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తన స్కాంలు బయట పడుతున్నాయని తాను చేసిన అవినీతి బయటకు వస్తోందని తన పాలనా వైఫల్యాలను ప్రజలముందు ఉంచుతున్నారనే దురహంకారంతో ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా గొంతు విప్పుతున్నవారిని, ముఖ్యంగా చంద్రబాబు తప్పులను నిలదీస్తున్న యువతను లక్ష్యంగా చేసుకుని చట్టవిరుద్ధంగా అన్యాయంగా అక్రమంగా అరెస్టుఉ చేస్తున్నారు. తన అడుగులకు మడుగులొత్తే పోలీసులను వాడుకుంటూ వారిపై భౌతికదాడులు చేయిస్తూ హింసిస్తున్నారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైం కాదా? ఎలాగూ చంద్రబాబు చేతిలోనే దాదాపుగా అన్ని పేపర్లు ఉన్నాయి. కాస్తోకూస్తో ప్రజాసమస్యలపై గొంతు విప్పే టీవీలను కూడా వ్యవస్థీకృతంగా దెబ్బతీశారు. కేబుల్ ఆపరేటర్లపైఒత్తిడి తెచ్చి వాటి ప్రసారాలను ప్రజలకు చేరనీయకుండా పలుమార్లు కట్ చేశారు. ఒక చంద్రబాబు కొరుకుడుపడనిది ఒకే ఒక్కటి. అదే సోషల్ మీడియా. అందుకే చంద్రబాబు ఇలా బరితెగిస్తున్నారు. ఇలా ఒక చేత్తో తన మీడతియాను మరో చేత్తో వ్యవస్థలను ఆ వ్యవస్థల్లోని తన మనుషులను వాడుకుని నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు చేస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చూస్తూనే ఉన్నాం. మరి ఆర్గనైజ్డ్ క్రైమ్స్‌కు పాల్పడుతున్నది ఎవరు? అనేది తెల్చి చెప్పాలన్నారు.

# పదవులను బాధ్యతగా భావించాలి

### అహంకారం వద్దు: నామినేటెడ్ పదవులు పొందినవారికి సిఎం చంద్రబాబు సూచన



**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సిఎం చంద్ర బాబునాయుడు సూచించారు. టెలికాన్ఫరెన్స్‌ద్వారా ఆయన నామినేటెడ్ పదవులు పొందినవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. అందుబాటులో ఉన్నవారికి పలు మార్గ దర్శకాలు జారీ చేసారు. పోరాటం, కష్టం, త్యాగం, పని తీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇవ్వడాన్ని వెల్ల డించారు. 30వేల దరఖాస్తులు పరిశీలించి తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో అవకాశం కల్పించామన్నారు. వేధింపులకు గురైన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చామన్నారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు జరిగాయని పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 ఛైర్మన్ పోస్టులు, ఒక వైస్ ఛైర్మన్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేసింది. రెండో లిస్టులో ఏకంగా 62 మందికి ఛైర్మన్ పదవులు సలహాదారు పదవులు కట్టబెట్టిందన్నారు. 60 రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు కాగా క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత 5 ఏళ్ల పార్టీ పబ్లిక్ కార్యక్రమాల నిర్వహణతో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన్నట్లు గుర్తు చేశారు.

# చేనేతలను అన్ని విధాలా ఆదుకుంటాం

### కొలనుకొండలో పద్మశాలి భవన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,నవంబరు 10,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుం టామని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి-విజయవాడ బైపాస్ లోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇం టర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకు స్థాపన కార్యక్రమానికి విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్‌కు శంకుస్థాపన చేశారు.పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు పిఐడబ్ల్యూఏ సభ్యులు,కూటమి నేతలు,కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.17ఏళ్ళక్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తుంది.పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు.చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని తెలిపారు.

పిఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలసి ఫోటోలు దిగారు.

# ఫిబ్రవరి 23న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష

### త్వరలో అధికారిక ప్రకటన

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2 ప్రధాన పరీక్షను ఫిబ్రవరి 23న నిర్వహించాలని ఏపీపీఎస్సీ ఆలోచిస్తున్నట్లు సమాచారం ఇందుకుగాను అసెంబ్లీ మీడియా పాయింట్ నుండి అసెంబ్లీ శాసన మండలి సమావేశాల ప్రత్యక్ష ప్రసారాలు ప్రభుత్వాన్ని సంప్రదించిన తరువాత అధికారిక ప్రకటనను విడుదల చేయనున్నట్లు సమాచారం. గ్రూప్ 2 ప్రధాన పరీక్ష తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 5వ తేదీన జరగాల్సి ఉంది. డీఎస్సీ నోటిపికేషన్ జారీ, పరీక్షా కేంద్రాల గుర్తింపు. అభ్యర్థుల సన్నద్ధతను దృష్టిలో పెట్టుకొని ఈ తేదీని నిర్ణయించినట్లు ఏపీపీఎస్సీ గతంలో వెల్లడించింది. అయితే డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా పడడంతో పాటు అభ్యర్థుల నుంచి వస్తున్న వినతులు మేరకు గ్రూపు 2 ప్రధాన పరీక్ష తేదీని జనవరి 5వ తేదీనుంచి ఫిబ్రవరి 23వ తేదీకి మార్చేందుకు ఏపీపీఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతేడాది డిసెంబర్ 7న 897 ఉద్యోగాల భర్తీకి గత ప్రభుత్వం గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రూప్2 కు 483535 మంది అభ్యర్థులు అప్లికేషన్లు పెట్టుకోగా ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 4 లక్షల 4వేల 37 మంది హాజరయ్యారు వారిలో 92250 మంది అబ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హతసాధించారు.ఈ ఏడాది జులై 28న మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే అభ్యర్థుల విజ్ఞప్తితో కూటమి సర్కార్ పరీక్ష తేదీని వాయిదా వేశారు. పెండింగ్‌లో ఉన్న ఖాళీల భర్తీకి కార్యాచరణ రూపొందించి వచ్చే ఏడాది జనవరి 5న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. అయితే సమయం తక్కువగాఉండటం వల్ల మరింత సమయం ఇవ్వాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాప్రతినిధులు సైతం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్ పర్సన్‌ను కలిసి ఫిబ్రవరిలో మెయిన్స్ పరీక్షను నిర్వహించాలని కోరారు. నిరుద్యోగ అభ్యర్థులు ప్రజా ప్రతినిధుల నుంచి పెద్దెత్తున విజ్ఞప్తులు రావడంతో గ్రూపు 2 మెయిన్స్ పరీక్ష తేదీని మార్చేందుకు సిద్దమైనట్లు తెలిసింది. జనవరి 5వ తేదీ జరగాల్సిన పరీక్షను నెలరోజులకుపైగా గడువు పెంచి ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని ఏపీపీఎస్సీ యోచిస్తోంది. దీనిపై ప్రభుత్వాన్ని సంప్రదించాక అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరిట రూ.18లక్షలు స్వాహా

### ఈ స్కామ్‌లో సిబిఐ కోర్టు సంచలన తీర్పు

### నిందితులకు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష

**గుంతకల్లురైల్వే,నవంబరు 10,ప్రభాతవార్త:** అత్యాశ ఎప్పుడు అనర్థమే" అన్నారు పెద్దలు. తమ ఆశలను,కలలను సాకారం చేసుకొనేందుకు కష్టించి చెమటోడ్చి పనిచేసి తమ కలలను సాకారం చేసుకోవాలి గానీ అన్నం పెట్టే కన్నతల్లి లాంటి మాతృసంస్థ కళ్లకే గంతలు కట్టి మోసంతో అక్రమంగా రూ.18లక్షలను స్వాహా చేసిన రైల్వే సిబ్బందికి బెంగళూరు సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2.35లక్షల జరిమానాను విధించారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నైరుతి రైల్వే,బెంగళూరు డివిజన్, పెనుకొండ రైల్వే స్టేషన్‌లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో పర్సనల్ బ్రాంచ్ క్లర్క్‌గా పనిచేస్తున్న షాదాబ్ ఖాన్‌తో పాటు బెంగళూరులోని సీనియర్ డిపిఓ కార్యాలయంలో డిస్పాచ్ సెక్షన్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న యం నాగరాజ్,సీనియర్ డిఎఫ్ఎం కార్యాలయంలో అకౌంట్స్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పద్మినీలు ముగ్గురు కలిసి రైల్వేకు నష్టం కలిగించే మోసపూరిత ముందస్తు వ్యూహంలో భాగంగా పెనుకొండలోని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేసే 16మంది కార్మికుల పేరిట దరఖాస్తులు, ట్యూషన్,హాస్టల్ సబ్సిడీ ఫీజులకు సంబంధించి ఎలాంటి బిల్లులు,రశీదులు లేకుండానే రీయింబర్స్‌మెంట్ పేరిట ఫీజుల మొత్తం రూ.18లక్షలను ఎడిట్ లిష్టు,వేతనాలకు సంబంధించిన బిల్లులలో మోస పూరితంగా చేర్చి స్వాహా చేశారన్న ఆరోపణలపై సిబిఐ 2016ఏప్రిల్ 27న కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అనంతరం అదేఏడాది నవంబరు 21న విచారణ అనంతరం సిబిఐ నింధితులపై నమోదైన అభియోగాలపై విచారణ చేసి దోషులుగా గుర్తించి చట్టప్రకారం తగిన శిక్ష విధించాలని పేరొ ౖంటు చార్జ్‌షీటు దాఖలు చేసింది. దీంతో సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయ స్థానం ట్రైల్స్ నిర్వహణ అనంతరం నిందితులను దోషులుగా నిర్ధారించి నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2.35లక్షల జరిమానాను విధించిందని సిబిఐ అధికార వర్గాలు తెలిపాయి.

# కోర్టు భవనాల నిర్మాణం పటిష్టంగా జరగాలి

### హైకోర్టు న్యాయమూర్తులు

**విజయనగరం, నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ లేని విధంగా విజయనగరం జిల్లా కోర్టుకు ఆధునిక వసతులతో భవన సముదాయం నిర్మాణానికి రూ.వంద కోట్లుమంజూరైన నేపథ్యంలో ఈ జిల్లాకు గతంలో అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా పని చేసిన పలువురు న్యాయమూర్తులకు, జిల్లా వాసులైన హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా బార్‌అసోసియేషన్ మానవేంద్రనాద్‌రాయ్ మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ దృఢ సంకల్పం వల్లే ఈ ప్రాజెక్టు ఇంత వేగంగా కార్యరూపం దాల్చిం దన్నారు. బార్ సభ్యుల కృషితో పాటు తన తోటి హైకోర్టు న్యాయమూర్తుల సహకారం, జిల్లా వాసిగా



న్యాయమూర్తులను సత్కరిస్తున్న విజయనగరం బార్ అసోసియేషన్ సభ్యులు

కూడిన నూతన భవన సముదాయం మంజూరైందని, భవన నిర్మాణాలు సుదీర్ఘకాలం పాటు నిలిచేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు సూచించారు. ముఖ్యంగా యువ న్యాయవాదులే ఈ భవనాల్లో న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేయనున్నందున వారిపైనే భవనాల నిర్మాణం, నిర్వహణ బాధ్యత అధికంగా ఉంటుందన్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ చూపిన ఐక్యత, పట్టుదల, సంకల్పంతోనే నూతన భవనాల మంజూరు సాకారమైందని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులుగా, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా తమవంతు పాత్రను నిర్వర్తించామని హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రానికి న్యాయమూర్తులను అందించడంలో విజయనగరం ముందంజలో ఉందన్నారు. విజయనగరంజిల్లా కోర్టు నూతన ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక అభినందన సభ ఆదివారం నిర్వహించారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాద్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దోనాడి రమేష్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ కె.మన్మధరావు, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తదితరులను శాలువ, మెమెంటోతో విజయనగరం, విశాఖ, పార్వతీపురం జిల్లాల బార్ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ చీకటి సొంత జిల్లాకు న్యాయవ్యవస్థ పరిధిలో ఏదైనా చేయాలనే తపన తోడై భవనాల మంజూరు త్వరగా సాకారమైందన్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యతగా జరిగేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. యువ న్యాయవాదులకు నూతన కోర్టు భవనం ఒక దేవాలయం, విద్యాలయం వటిదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.హరీష్ తదితరులు కూడా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి ఆశీస్సులతో ఆనందం: పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ భతృహరిమహతాబ్,సభ్యులు తెలిపారు.ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ శుభాలు కలగాలి: మంత్రి పార్థసారథి



**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ బాగుండాలని, అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని నిరతంరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారధి ఆకాంక్షించారు. ప్రజలకు అన్ని విధాలా మంచిజరగాలని ప్రార్థించారు. ఆదివారం ఉదయం మంత్రి దంపతులు తలనీలాల మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శిం చుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 13న కైశికద్వాదశి ఆస్థానం

### వేకువజామునే ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో 13వతేదీ బుధవారం వేకువజామున కైశిక ద్వాదశి ఆస్థానం జరగనుంది. ఆ రోజు సూర్యోదయానికి ముందే ఆలయంలో కొలువైన శ్రీదేవిభూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు వేంచేపుచేసి మాఢవీధుల్లో ఊరేగిస్తారు. ఏడాదిలో ఒక్క కైశికద్వాదశిరోజు మాత్రమే ఈ ఊరేగింపు ఉంటుంది. అనంతరం ఆలయం లోపల బుధవారం ఉదయం 6గంటల నుండి 7.30వరకు ఆస్థానం పురాణపారాయణం నిర్వహిస్తారు.

## అభివృద్ధి,సౌకర్యాలు కల్పనపైనే తొలి ప్రాధాన్యత

### 18న టిటిడి ధర్మకర్తలమండలి తొలి సమావేశం

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణ, పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకమైన తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి తొలిసమావేశం ఈనెల 18వతేదీ తిరుమలలో జరగనుంది. తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పలు అభివృద్ధికి సంబంధించి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన టిటిడి బోర్డు ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇదేగాక తిరుమల తిరుపతిదేవస్థానం ఉద్యోగుల సంక్షేమం, ఇళ్లస్థలాల అంశం , డిసెంబర్ 31వతేదీ అర్ధరాత్రి 2025 నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభం దర్శనాలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ప్రధానంగా సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యం చేసే అంశం, శాశ్వతతాగునీటి సమస్య పరిష్కారం, స్వతహాగా నెయ్యి తయారీ వంటి అంశాలపై చర్చించ నున్నారు. గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తల మండలిలో కల్తీ నెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారి పట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది. మరీ ఛైర్మన్ బిఆర్‌నాయుడు నేతృత్వంలో జరగనున్న తొలిసమావేశంలో ఎలాంటి నిర్ణయాలకు ప్రాధాన్యత ఉంటుందనేది చూడాల్సిందే. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాయుడు తన తొలి ప్రసంగంలోనే తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే కొలువుదీరిన నూతన బోర్డులో సభ్యులకు దర్శనాలకు సంబంధించి కోటా కూడా వెల్లడైంది.

ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయిం చేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగు నెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

## రేపు దత్తక్షేత్రంలో శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం



**తిరుమల,నవంబరు10ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో వెలసిన అవధూత శ్రీదిగంబర దత్తాక్షేత్రస్వామి మందిరంలో 12వతేదీ రేపు ఉదయం శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం నిర్వహిస్తున్నారు. ఆలయం ప్రాంగణంలో ఉదయం 9గంటల నుండి దత్తాత్రేయ స్వామి బృందావనాన్ని భక్తుల చేతులమీదుగా 108 ఘటాలతో క్షీరాభిషేకం చేసే అవకాశం ఉందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

## 15న కొండపై కార్తీకదీపం



**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారు వాకిలిలోపల కులశేఖరపడి, రాముల వారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహ స్వామి ఆలయం, వరదరాజ స్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్క రిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు.

## అసెంబ్లీ సమావేశాలకు జగన్‌తప్పనిసరిగా హాజరుకావాలి: సిపిఐ కార్యదర్శి రామకృష్ణ



**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రభుత్వం తొలిరోజే పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో వైకాపా అధినేత జగన్ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుల తరపున ప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో అధికార పార్టీని ప్రశ్నించే వారే లేరని తెలిపారు. తెదేపా, భాజపా, జనసేన కూటమిగా అధికార పక్షంలో ఉన్నారని చెప్పారు. వైకాపా ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రజల తరపున సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. దురదృష్టవశాత్తు రాష్ట్ర రాజకీయాల్లో వ్యక్తిగత మహిళలపై విమర్శలు ఎక్కువైపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత విమర్శలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలంటే జగన్ తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలన్నారు.

# 'మట్కా' పూర్తి కమర్షియల్ మాస్ ఫిల్మ్

## హీరో వరుణ్ తేజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'మట్కా' కథ ఎలా ఉండబోతోంది ?**

వాసు అనే అబ్బాయి కథే మట్కా. తను బర్మా నుంచి శరణార్థిగా వైజాగ్ వస్తాడు. 1958 నుంచి 82 వరకు తను అంచెలంచెలుగా ఎలా ఎదిగాడు అనేది చూపిస్తాం. వాసు అనే అబ్బాయి లైఫ్ స్టోరీ ఇది.

**మట్కా కింగ్ రతన్ ఖత్రి క్యారెక్టర్‌తో వాసుకి పోలిక ఉందా?**

డైరెక్టర్ గారు ఈ కథని తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చేద్దామని భావించారు. రతన్ ఖత్రి ది ముంబై నేపథ్యం. తను పాకిస్తాన్ నుంచి ముంబై వచ్చారు. పైగా ఆయన చేసిన పనులను జనాలు రూమర్స్‌లా మాట్లాడుకోవడమే తప్పితే కొన్నిటికి ఆధారాలు లేవు. సెల్ ఫోన్స్ లేని రోజుల్లో దేశం మొత్తం ఒకే నెంబర్‌ని ఒకే రోజు పంపించడాన్ని చెప్తుంటారు. తను ఎలా పంపించాడో ఎవరికీ తెలియదు. మా డైరెక్టర్ గారు ఒకవేళ తనే మట్కా కింగ్ అయి ఉంటే తను ఎలా చేసేవారో అని ఆలోచించి ఆయనకు వచ్చిన ఐడియాస్‌తో వాసు క్యారెక్టర్‌ని డిజైన్ చేశారు.

**వాసు క్యారెక్టర్ కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?**

మేజర్ హోంవర్క్ అంటే డైరెక్టర్ గారితో చాలా టైం స్పెండ్ చేశాను. చాలాసార్లు స్క్రిప్ట్ చదివాను. క్యారెక్టర్‌లోకి తీసుకురావడానికి అది చాలా హెల్ప్ చేస్తుంది. చదువుతున్నప్పుడే వాసు క్యారెక్టర్ ఎలా ఉంటుందో ఒక అంచనాకొస్తాం. దానితో ఒక స్ట్రక్చర్ బిల్డ్ అవుతుంది. తను ఎలా కూర్చుంటాడు? ఎలా నడుస్తాడు? ఎలా సిగరెట్ కాలుస్తాడు? ఇవన్నీ ఒక చదువుతున్నప్పుడే ఐడియా వచ్చేస్తుంది. ఇక ఉత్తరాంధ్ర యాస విషయానికి వస్తే వాసు బర్మా నుంచి వస్తాడు కాబట్టి తను ఆ యాస మాట్లాడాల్సిన అవసరం బిగినింగ్ లోనే ఉండదు. ఆ క్యారెక్టర్ జర్నీ జరుగుతున్న కొద్దీ అక్కడ యాస పడుతుంది. తన ఏజ్ పెరిగిన కొద్దీ తన క్యారెక్టర్ తో పాటు బ్యాడీ లాంగ్వేజ్, యాస పాలిష్ అవుతుంది.

**ఇందులో ఎలాంటి పాయింట్ ని టచ్ చేశారు?**

మట్కా సందేశాత్మక చిత్రం కాదు. ఇది ప్రాపర్ కమర్షియల్ మాస్ ఫిలిం. వాసు క్యారెక్టర్‌లో తనకి ఎవడూ హెల్ప్ చేయడనే ఒక బాధ, కోపం కనిపిస్తుంది. వాసు క్యారెక్టర్‌తో ట్రావెల్ చేస్తున్న కొద్దీ తను చెప్పేది కొన్నిసార్లు నిజం అనిపిస్తుంది. కొన్నిసార్లు పాపమనిపిస్తుంది. కొన్నిసార్లు ఆ క్యారెక్టర్ మీద కోపం కూడా వస్తుంది. ప్రతి ఈ మనిషిలో ఐదేళ్లకు ఒకసారి తన వ్యక్తిత్వం ఎక్కడో చోట మారుతూ ఉంటుంది. వాసు క్యారెక్టర్‌లో ఇవన్నీ కనిపిస్తాయి.

**జీవి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ గురించి?**

ఇది ఒక గ్యాంగ్ స్టర్ తరహా సినిమా. మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎవరిని తీసుకోవాలి అన్న ఆలోచిస్తున్నప్పుడు.. గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్ సినిమాకి చేసిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఆ సినిమాకి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసింది జీవి ప్రకాష్ అని చాలామందికి తెలియదు. ఇలాంటి జోనర్ సినిమాలకి ఆయన పర్ఫెక్ట్‌గా ఇవ్వగలుగుతారని నమ్మకంతో జీవి గారితో ట్రావెల్ అయ్యాం. ఇందులో నాలుగు సాంగ్స్ ఉన్నాయి. ఆ పాటలు కథలోచాలా ఇంపార్టెంట్. బిజిఎం స్టన్నింగ్‌గాఇచ్చారు.

**డైరెక్టర్ కరుణ కుమార్ గురించి?**

కరుణ కుమార్ గారి సెన్సిబిలిటీస్ నాకు చాలా నచ్చాయి. ఆయన చాలా మంచి రైటర్. సెట్లో అప్పటికప్పుడే ఇంప్రవైజ్ చేసి చాలా అద్భుతమైన మాటల్ని రాయగలరు. ఇందులో ధర్మం అనే టాపిక్‌పై వచ్చే డైలాగ్ అప్పటికప్పుడు రాసిందే. 'నీకు ఏది అవసరమో అదే ధర్మం' అనే డైలాగ్‌ని ఆయన సెకండ్స్‌లో చెప్పారు. ఆయనకి చాలా నాలెడ్జ్ ఉంది. అలాంటి డైలాగులు ఇందులో చాలా ఉన్నాయి. కరుణ కుమార్ మంచి విజన్ వున్న డైరెక్టర్. ఆయనకి మ్యూజిక్ మీద కూడా మంచి కమాండ్ వుంది. ఆయనకు మంచి టీం దొరికితే అద్భుతాలు చేయగలరు. ఆయన డైరెక్షన్ టీం, డీవోపీ కిషోర్ ఇలా అందరూ కలసికట్టుగా చాలా అద్భుతంగా వర్క్ చేశారు. ఆయన విజన్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళే టీం దొరికింది.

**మీనాక్షి చౌదరి క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

తనది వాసుతో పాటు ట్రావెల్ అయ్యే క్యారెక్టర్. ఒకరిని ఒకరు సపోర్ట్ చేసుకునే క్యారెక్టర్. ఒక ఎమోషనల్ ట్విస్ట్ వుంటుంది. ఆమె లక్కు మాకు ఫేవర్ అవుతుందని అనుకుంటున్నాను. నోరా ది కూడా మంచి క్యారెక్టర్. అద్భుతంగా చేసింది

# శంకర్‌తో పని చేయడం అదృష్టం..

## గేమ్ చేంజర్ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జనవరి 10, 2025న మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. నవంబర్ 9న లక్నోలో ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ చరణ్ మాట్లాడుతూ.. మా కోసం ఇక్కడి వరకు వచ్చిన మీడియా, ఫ్యాన్స్ అందరికీ థాంక్స్. శంకర్ గారిని ఈ రోజు మిస్ అవుతున్నాం. ఆయన ఫైనల్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఆయనతో కలిసి పని చేయడం అదృష్టం. ఇండియాలో లక్నో చాలా పెద్ద నగరం. ఇక్కడ మనుషులు మనసులు కూడా చాలా పెద్దవి. మా గత చిత్రాన్ని ఇక్కడ పెద్ద మనసుతో ఆదరించారు. ఈ రోజు ఇక్కడ టీజర్ లాంచ్ జరగడం ఆనందంగా ఉంది అని అన్నారు.ఎస్‌జే సూర్య మాట్లాడుతూ.. 'గేమ్ చేంజర్' సినిమాలో టీజర్‌ను మాత్రమే చూశారు. ఇక అసలు సినిమా ముందుంది. ఈ రోజు శంకర్ గారు కూడా ఇక్కడకు రావాల్సి ఉంది. కానీ ఎడిటింగ్‌లో ఆయన బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, శంకర్ కలిసి చేసిన ఈ చిత్రం అద్భుతంగా ఉండబోతోంది. గేమ్ చేంజర్ సంక్రాంతికి రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.

అంజలి మాట్లాడుతూ. 'గేమ్ చేంజర్'లో నా పాత్ర విని వెంటనే ఒకే చెప్పాను. చాలా కొత్తగా ఉంటుంది. నాకు ఎంతో ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ మూవీ ఒప్పుకోవడానికి రామ్ చరణ్, శంకర్ గారు, దిల్ రాజు గారు కూడా కారణం. సంక్రాంతికి ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.


కియారా అద్వానీ మాట్లాడుతూ.. 'లక్నోలో మా చిత్ర ప్రయాణం ప్రారంభించడం ఆనందంగా ఉంది. నేను ఇక్కడకు రావాలని చాలా రోజుల నుంచి ఎదురుచూశాను. శంకర్ గారి వల్ల ఈ రోజు మేం ఇక్కడకు వచ్చాం. రామ్ చరణ్‌తో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

దిల్ రాజు మాట్లాడుతూ.. మా ప్రొడక్షన్‌లో 50వ చిత్రమిది. శంకర్ గారితో పని చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నాను.

పైగా అది రామ్ చరణ్‌తో అవ్వడం మరింత ఆనందంగా ఉంది అని అన్నారు.



# ఇండియాలోని ఏడు మేజర్ సిటీల్లో పుష్ప2 ది రూల్ మాసివ్ ఈవెంట్స్



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్న ఇండియన్ ఫిల్మ్ 'పుష్ప2 ది రూల్'. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 12 వేల స్క్రీన్స్‌లో అత్యంత భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్. డిసెంబరు 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రం యూఎస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులను నెలకొల్పుతుంది. అయితే ఈ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్స్ కోసం భారతదేశంలోని సినీ ప్రేమికులు, ఐకాన్ స్టార్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. అయితే ఈ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్స్‌ను ఇండియాలోని ఏడు మేజర్ సిటీస్‌లో నిర్వహించబోతున్నట్లుగా మేకర్స్ అఫీషియల్‌గా విడుదల చేసిన ఓ వీడియో ద్వారా తెలియజేశారు. పాట్నా, కలకత్తా, చెన్నయ్, కొచ్చి, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్‌లో ఈ మాసివ్ ఈవెంట్స్‌ను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం ఒకవైపు చివరి దశలో వున్న చిత్రీకరణతో పాటు మరో వైపు నిర్మాణానంతర పనులను ఈ చిత్రం జరుపుకుంటోంది. ఇక బాక్సీఫీస్ రికార్డులను రూపుమాపడానికి, ఇండియాను కలెక్షన్ల తుఫాన్ షేక్ చేయడానికి ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల వండర్‌ఫుల్ ఫిల్మ్ పుష్ప2 ది రూల్ సర్వాంగ సుందరగా ముస్తాబు అవుతుంది.

# 'క' మూవీ టీమ్‌ను అభినందించిన మెగాస్టార్



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లేటెస్ట్ మూవీ 'క' బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్ గా నిలిచిన ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు అందించారు. 'క' సినిమాను చూసిన మెగాస్టార్ మూవీ టీమ్‌కు తన బ్లెస్సింగ్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి గారికి తమ కృతజ్ఞతలు తెలిపారు 'క' సినిమా టీమ్. 'క' సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. 'క' సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ తో "క" సినిమా దిగ్విజయంగా రెండో వారంలోకి అడుగుపెట్టింది.

# 'ధూం ధాం' సక్సెస్ మీట్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా సకుటుంబంగా ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్‌ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపీ మోహన్ మాట్లాడుతూ మా 'ధూం ధాం' సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. యూఎస్ నుంచి కూడా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. మంచి సినిమా చేశామని ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సినిమాను మీడియా మిత్రులు మరింతగా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నా. థియేటర్స్‌కు వస్తే తప్పకుండా ప్రతి ఒక్కరూ ఎంటర్ టైన్ అవుతారు. అన్నారు. దర్శకుడు సాయికిషోర్ మచ్చా మాట్లాడుతూ 'ధూం ధాం' సినిమా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అనే పేరు వస్తోంది. ఈ సినిమాకు పనిచేసే అవకాశం మా గోపీ మోహన్ గారి వల్ల వచ్చింది. 'ధూం ధాం' సినిమా రిలీజైన ప్రతి సెంటర్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాలో వెన్నెల కిషోర్, బెనర్జీ, సాయి శ్రీనివాస్ వంటి వారి క్యారెక్టర్స్ చూస్తూ ప్రేక్షకులు బాగా నవ్వుతున్నారు. మా మూవీని మీడియా ఫ్రెండ్స్ మరింతగా ఆడియెన్స్‌కు రీచ్ చేయాలి. అన్నారు.




నటుడు గిరిధర్ మాట్లాడుతూ 'ధూం ధాం' సినిమాలో నా క్యారెక్టర్ కు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతున్నారు. ఇలాంటి మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సాయికిషోర్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే మా ప్రొడ్యూసర్ రామ్ కుమార్ గారు మాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. నా క్యారెక్టర్ బాగుందంటూ ఎంతోమంది ఫోన్ చేసి చెబుతుండటం హ్యాపీగా ఉంది. అన్నారు.

నిర్మాత రామ్ కుమార్ మాట్లాడుతూ పెద్ద సినిమాల పోటీలో 'ధూం ధాం' లాంటి చిన్న సినిమా నిలదొక్కుకోవడమే గొప్ప విషయం. మేము ఇంకా పరుగు స్టార్ట్ చేయలేదు. నిలబడ్డాం అంతే. మా మూవీని ఆడియెన్స్ దాకా రీచ్ చేసిన క్రెడిట్ మీడియా మిత్రులదే. తర్వాత ఓటిటిలో చూద్దాంలే అని అనుకోకుండా 'ధూం ధాం' సినిమాను థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయండి అన్నారు.


హీరో చేతన్ కృష్ణ మాట్లాడుతూ మా'ధూం ధాం' సినిమాకు ప్రేక్షకుల దగ్గర నుంచి ఎక్సలెంట్ రెస్పాన్స్ వస్తోంది. మీడియా నుంచి కూడా చాలామంచి రివ్యూస్ వచ్చాయి. నిన్న (ఫ్రైడే) మార్నింగ్ నుంచి రాత్రి వరకు ప్రతి షోకు థియేటర్స్‌లో ఫుట్ ఫాల్స్ పెరిగాయి. సినిమా చాలా బాగుందంటే తప్ప ఆడియెన్స్ బయటకు రాని ఈ ట్రెండ్‌లో మామూలీకి 70, 80 పర్సెంట్ హౌస్ ఫుల్స్ కావడం సంతోషంగా ఉంది. సినిమాలో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ ఉంటుందని మేము ముందునుంచీ చెబుతూ వస్తున్నాం. ఆ ఎంటర్ టైన్ మెంట్ కే ఆడియెన్స్ కనెక్ట్‌అవుతున్నారు. సినిమాచూసి తమ రెస్పాన్స్ చెబు తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. చూడని వాళ్లు థియేటర్స్‌లో చూడమని రిక్వెస్ట్ చేస్తున్నా అన్నారు.

# 'రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్' సినిమా ఘనంగా ప్రారంభం

తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీని అనౌన్స్ చేశారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్.ఎమ్ ఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైన సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈరోజు రామానాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు హీరో శ్రీవిష్ణు క్లాప్ కొట్టారు, సురేష్‌బాబు కెమెరా స్విచాన్ చేశారు. దర్శకులు శ్రీకాంత్ ఓదెల, శౌర్యవ్, మహేష్ బాబు పి తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్‌ని అల్లు అరవింద్ మేకర్స్‌కి అందజేశారు. ఈ వేడుకకు సునీల్ నారంగ్ కూడా హాజరయ్యారు. యంగ్ టీం సక్సెస్ ఫుల్‌గా ముందుకు సాగాలని అతిథులందరూ ఆశీర్వదించారు.

ఈ ప్రాజెక్ట్‌లో నిధి ప్రదీప్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్‌రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను రోహిత్‌కృష్ణ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తు న్నారు. మూవీ లాంచింగ్ ఈవెంట్ లో హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ.. నేను చేసిన ఫస్ట్ సినిమా 'మేం ఫేమస్'ని అందరూ చాలా గొప్పగా ఆదరించారు అన్నారు. హీరోయిన్ నిధి ప్రదీప్ మాట్లాడుతూ ఈ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం కావడం చాలా హ్యాపీగా ఉంది. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది అన్నారు. డైరెక్టర్ సుభాష్ చంద్ర మాట్లాడుతూ.. ఇది అమ్మ ప్రేమ లాంటి ఒక చక్కటి ఊరు కథ. గోదారి గట్టున కూర్చొని ఫ్రెండ్స్‌తో కబుర్లు చెప్పుకుంటే ఎలా ఉంటుందో ఈ సినిమా అంత [illegible] ఉంటుంది. ఇందులో రెండు ప్రేమ కథలు ఉన్నాయి. సుమంత్, హీరోయిన్‌ది ఒక లవ్ స్టోరీ అయితే, తండ్రి కూతుర్లది ఒక లవ్ స్టోరీ. ఇందులో ఫాదర్ క్యారెక్టర్ జగపతి బాబు గారు చేస్తున్నారు. ఇది అందరికీ నచ్చే సినిమా అన్నారు.





నితికా శర్మ

# 'డ్రింకర్ సాయి' ఫస్ట్ లుక్, టైటిల్ లాంచ్



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈరోజు 'డ్రింకర్ సాయి' సినిమా ఫస్ట్ లుక్, టైటిల్‌ను స్టార్‌డైరెక్టర్ మారుతి లాంఛ్ చేశారు. 'డ్రింకర్ సాయి' ఫస్ట్ లుక్, టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయని ప్రశంసించిన మారుతి మూవీ టీమ్ కు తన బెస్ట్ విషెస్ అందించారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

# మ్యాక్ ఆర్థర్ ఫెలోషిప్‌కు ఎంపిక..



అమెరికాలో స్థిరపడిన భారతీయ చరిత్రకారిణి, రచయిత శైలజ పాయిక్ ప్రఖ్యాత మ్యాక్‌ఆర్థర్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. తమ విజ్ఞానం, సృజనాత్మకతలతో అత్యుత్తమ స్థాయిలో పరిశోధనలూ, రచనలూ చేసేవారికి ఈ అవార్డు అందిస్తారు. దీనికే 'జీనియస్ గ్రాంట్' అనే పేరుంది. శైలజ రూ.6.7కోట్ల విలువైన గ్రాంట్‌ను అందుకోనున్నారు. ఆధునిక భారతదేశంలో. దళితులు, జెండర్, సెక్సువాలిటీ అంశాలపై అధ్యయనానికి ఈ నిధులు కేటాయించబడ్డాయి. శైలజ. మహారాష్ట్రలోని పేద దళిత కుటుంబంలో పుట్టిన ఆమె... పుణెలోని ఓ మురికివాడలో పెరిగారు. అక్కడే సావిత్రిబాయి పులే యూనివర్సిటీ నుంచి పీజీ చేసి, ఫోర్డ్ స్కార్‌షిప్ తో యూకేలోని వార్విక్ యూనివర్సిటీలో పీహెచ్‌డి చేశారు. ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీ సిన్సినాటిలో చరిత్ర బోధిస్తున్నారు. తన రచనలతో దళిత స్త్రీల గురించి లోతైన అంశాలని వెలుగులోకి తెస్తుంటారు శైలజ. ఆంగ్లం, హిందీ, మరాఠీ పత్రికలూ, పరిశోధిస్తూ, గ్రామీణ మహిళలను ఇంటర్వ్యూలూ చేస్తూ ఆ వివరాల్ని పుస్తక రూపంలో అందించారు. 'దళిత్ విమెన్స్ ఎడ్యుకేషన్ ఇన్ మోడరన్ ఇండియా: డబుల్ డిస్క్రిమినేషన్' శైలజ మొదటి పుస్తకం. దీన్‌లో 20వ శతాబ్దంలో మహారాష్ట్రలో దళిత మహిళలు చదువుకోవడానికి పడ్డ కష్టాలను కళ్లకు కట్టారు 'వల్గారిటీ ఆఫ్ క్యాస్ట్: దళితులు, సెక్సువాలిటీ అండ్ హ్యూమానిటీ ఇన్ మోడ్రన్ ఇండియా' పుస్తకం! మహారాష్ట్రలో ప్రఖ్యాత జానపద నాటకం ఖితమాషాఖి ప్రదర్శించే దళిత మహిళల కష్టాలు, వారిపై జరిగే కార్యక్రమాల గురించి వివరించారు. తన తల్లిదండ్రులే జీవితంలో స్ఫూర్తి అంటారు శైలజ ఈమె తండ్రి పగటి పూట పనిచేసుకుంటూనే, నైట్ కాలేజీలో చదువుకుని డిగ్రీ పూర్తిచేశారు. తల్లి చదివింది ఆరో తరగతే! అయినా, ముగ్గురు అమ్మాయిల్నీ స్కూల్ నుంచి వచ్చాక దగ్గరుండి చదివించేది. 'దళిత మహిళలు తమపైన జరుగుతున్న అణచివేతను అధిగమించి ఎలా ముందడుగు వేస్తున్నారో నేటితరానికి తెలిసేలా పుస్తకాలు రాస్తున్నా. నన్నెవరూ 'జీనియస్' అని పిలవలేదు. కానీ ముళ్లు, రాళ్లతో నిండిన దారిలో ప్రయాణించి ఇక్కడ వరకూ చేరుకున్నా. కాబట్టి ఎవరైనా అలా పిలిస్తే వినయంగా స్వీకరిస్తా' అంటారు శైలజ. ఈ అవార్డు అందుకున్న నాలుగో భారతీయురాలు, మొదటి మహిళ.

# 60 రకాల కళలను నేర్పిస్తున్నాం..



వీణ

**కళలంటే కాలక్షేపానికి అనుకుంటారు చాలామంది. కానీ, అవి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే సాధనాలు అంటారు వీణ పుప్పాలు, 'మల్టీ ఆర్ట్స్' పేరుతో ఆర్ట్ టెక్ కంపెనీ ప్రారంభించి, ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని బహుముఖ ప్రజ్ఞావంతులుగా తయారు చేస్తున్నారు. అందుకోసం తన ఐటీ కెరియర్ వదులుకున్నారు. ఆ ప్రయాణాన్ని మనం తెలుసుకుందాం. ..**

ఒకప్పుడు కళలు నేర్చుకోవడమన్నది కోరిక. కానీ, ఇప్పుడది తప్పనిసరి అని అనుకున్నాను. రోజులో కనీసం గంట అయినా మొబైల్ చూడకుండా మనతో మనం గడపాలి. అలా చేయాలంటే ఏదో ఒక ఆర్ట్ వచ్చి ఉండాలి. పైగా ఇప్పుడు మొబైళ్లకు బాగా అలవాటు పడ్డారు. ఒక గంట ఫోన్ చూడడానికి, ఒక గంట ఏదైనా నేర్చుకోవడానికి బ్రెయిన్‌లో చాలా తేడా ఉంటుంది. కళలవల్ల పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది. భావోద్వేగాలు అదుపులో ఉంటాయి. పిల్లలనే కాదు, నన్నడిగితే అన్ని వయసుల వాళ్లూ ఏదో ఒక కళ తప్పక నేర్చుకోవలంటు. నేనూ తరగతి అమ్మ ప్రోత్సాహంతో తొమ్మిదిలోనే గ్రాఫాలజీ (చేతిరాతను అధ్యయనం చేయడం) నేర్చుకున్నా. ఇప్పుడే నా వృత్తి అయ్యింది. మాది కదిరి, నాన్న ప్రభుత్వోద్యోగి, అమ్మ గృహిణి, విజయవాడలో బీటెక్ చేశా. మొదట్లో స్టేజి మీద మాట్లాడాలంటే చాలా భయం. ఎప్పుడన్నా మాట్లాడాల్సి వస్తే ఆరోజు కాలేజీ కూడా మానేసేదాన్ని. అలాంటి నాలో గ్రాఫాలజీ ఆత్మవిశ్వాసం పెంచింది. ఇది కూడా ఒక సైకాలజీనే. చేతిరాతను చూసి వారికి కోపం ఎందుకు వస్తుంది? ఇరిటేషన్ స్థావరాలు ఎంత ఉన్నాయి? పుదీనా కాదా? వీళ్ల మహిళలను చూస్తే ఎలా ఉంటుంది? అమ్మానాన్నల్లో ఎవరికి దగ్గరగా ఉంటారు... ఇలా అన్నీ తెలుసుకోవచ్చు. చదువుకుంటూనే కలిసి స్కూళ్లు, కాలేజీల్లో ఈ గ్రాపాలజీ తరగతులు చెప్పేదాన్ని. చివరకు క్యాంపస్‌ఇంటర్వ్యూలో కూడా ఈ సబ్జెక్టు గురించి ఎక్కువగా చెప్పాను ఆ నైపుణ్యాలకు మెచ్చి, టెక్నికల్గా యావరేజ్‌గా ఉన్నా కూడా ఓ బహుళజాతి సంస్థలో నాకు ఉద్యోగం ఇచ్చారు. చదువు పూర్తయిన వెంటనే పెళ్లి, తరవాత ఏడాదికి బాబు. అయితే, ఏడో నెలలోనే డెలివరీ కావడంతో చాలా సీరియస్ అయ్యింది. మూడు రోజులు స్పృహలో లేను. అదృష్టం కొద్దీ ఇద్దరం బతికి బయటపడ్డాం. అప్పుడు బాబు బరువు కేజీ మాత్రమే. సరిగ్గా నా చేతిలో పట్టేంత. రోజూ డాక్టర్ రావడం, ఈ రోజు పది గ్రాములు పెరిగాడని చెప్పడం... మర్నాడు ఎలా ఉంటుందో అన్న ఆందోళన. ఇలా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా. అయినా అలానే ఐదేళ్ల ఉద్యోగం చేశా. ఆ తరవాత బాబు బాధ్యత అమ్మకు అప్పగించి, 2019లో 'మల్టీ ఆర్ట్స్'ను ప్రారంభించా. సంగీతం, డ్రాయింగ్, బేకింగ్, యోగా, కాలిగ్రఫీ... వంటి 60 రకాల కళలను నేర్పిస్తున్నాం. ఆ ఒక్క ఏడాదే. పదివేల మందికి తరగతులు చెప్పా. 'ట్రైన్ ది ట్రైనర్' పేరుతో శిక్షకులకూ శిక్షణ ఇస్తున్నాం. పిల్లలకు క్యాంపులూ, వర్క్షాపులూ నిర్వహిస్తున్నాం. వ్యాపారం బాగా జరుగుతోంది అన్న సమయంలోనే కొవిడ్ వచ్చింది. దాంతో 2020లో ముగ్గురు టీచర్లు, పన్నెండు మంది విద్యార్థులతో ఆన్లైన్ తరగతులకి మారా. అంతా బాగుంది అనుకుంటుండగానే బాబుకి మరో సమస్య. మాటలు రావడం ఆలస్యమైంది. దాంతో ఎక్కువ సమయం బాబుతో గడిపేదాన్ని. మూడు నాలుగు గంటలు మాత్రమే సంస్థ కోసం పనిచేసేదాన్ని. అయితే, స్పీచ్ థెరపీ ద్వారా బాబు ఇప్పుడు చక్కగా మాట్లాడగలుగుతున్నాడు. శ్లోకాలు చెబుతున్నాడు. అలా అన్నింటినీ మేనేజ్ చేసుకుంటూ 100కు పైగా శిక్షకులు, డీపీఐటీ(డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్) సర్టిఫికెట్ తెచ్చుకునే స్థాయికి ఎదిగాం ప్రపంచవ్యాప్తంగా నీ వేలమందికి శిక్షణ ఇచ్చాం. మరో మూడు నెలల్లో పూర్తిగా వెబ్సైట్లోకి మారబోతున్నాం. మా సంస్థలో తొంభైశాతం మంది. మహిళలే అది కూడా ఇంటి నుంచే పని బెంగళూరు, విజయవాడ హైదరాబాద్ ఇలా అన్ని చోట్లా శిక్షకులు ఉన్నారు. నాళ్ళు కూడా రకరకాల బాధ్యతలతో బయటకువెళ్లి పనిచేయలేనివాళ్లే ఇలా మా బందరి కృషి కారణంగా సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్ట్ ఆఫ్ ఇండియా (ఎస్టీపీఐ) మైటీ వంటి సంస్థం. నుంచి రూ. 4.లక్షల పండింగ్ కూడా అందుకున్నాం. ఇవి నాకు మరింత ప్రోత్సాహాన్నిచ్చాయి. వాటితోపాటు ఈ ఏడాది అందుకున్న షె ఇన్స్పైర్, హాల్ ఆఫ్ ఫేమ్‌ఖి వంటి అవార్డులూ నాలో ధైర్యాన్ని నింపాయి మాట్లాణాలంటే కాలేజీ బంక్ కొట్టి స్థాయి నుంచి ఇంపాక్ట్ ఐపోదు కు స్క్రీమ్లోనూ వెళ్లే స్థాయికి ఎదిగానంటే నేనే నమ్మలేకపోతున్నా భవిష్యత్తులో మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించాలన్నదే నా లక్ష్యం.

# ఆరోగ్యానికి ఆరు సూత్రాలు..



ఇంటివంట అంటే ఎవరికి నచ్చకుండా ఉంటుంది... ఐతే, రుచికి దాసోహమై ఒక్కోసారి అదుపు లేకుండా తినేస్తూ ఉంటాం. ఫలితంగా బరువు పెరగడంతోపాటు ఇతర సమస్యలూ తలెత్తుతాయి. మరి ఇంట్లో ఆహారాన్ని పరిమితంగా తింటూ ఆరోగ్యంగా ఉండాలంటే...

**ఇవి పాటించాల్సిందే!** పాటిస్తే ఎన్నో ప్రయోజనాలు

ఆరోగ్యానికి ఆరు సూత్రాలు.. పాటిస్తే ఎన్నో ప్రయోజనాలు

ఆహారంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండేలా చూసుకోండి. ఇవి బరువు పెరుగుదలకు కారణమవుతాయి. బ్రౌన్‌రైస్, బ్రౌన్ బ్రెడ్‌లకు ప్రాధాన్యం ఇవ్వండి. వీటిలోని సంక్లిష్ట పిండిపదార్థాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జంక్‌ఫుడ్ అంటే వెంటనే నోరూరుతుంది. కానీ వాటితో ఆరోగ్య సమస్యలూ వస్తాయి. బదులుగా తాజా కాయగూరలు, పండ్లు, ఆకుకూరలకు ప్రాధాన్యం ఇస్తే సరి. గుడ్డు, పాలు, పెరుగు తీసుకున్నా మంచిదే.

నీళ్లు తాగడంవల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. రోజుకి కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం మర్చిపోకండి. తినేటప్పుడు టీవీ, సెల్‌ఫోన్ చూడొద్దు. తిండిపైనే దృష్టి పెట్టండి. రంగు, రుచి, వాసనను ఆస్వాదిస్తూ తింటేనే అది వంటపడుతుంది. నిద్ర అలవాట్లు కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం అలవర్చుకోవాలి. అలాగే నిద్రకు గంట ముందు ఫోన్‌కు దూరంగా ఉంటే మంచిది.

# పొట్టలోని బ్యాక్టీరియా వల్లే..

చిన్న వయస్సులో అనారోగ్యం !

పడుతుంటారు. దీనికి గల కారణం.. జన్యు పరంగా సంక్రమించే వాళ్ల పొట్టలోని బ్యాక్టీరియానే అంటోంది యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ. ఇందుకోసం వీళ్ల రకరకాల వ్యాధులతో బాధపడుతోన్న వాళ్ల పొట్టలోని బ్యాక్టీరియాని పరిశీలించి చూశారట. వాళ్లలో అది ఒక్కొక్కరిలో



చిన్న వయస్సులోనే బీపీ, రక్తంలో కొవ్వులు, అధిక బరువు.. ఇలా రకరకాల అనారోగ్యాల బారిన ఒక్కో రకమైన సమ్మేళనంతో ఉందట. ముఖ్యంగా పదకొండు రకాల బ్యాక్టీరియా శాతంలోని హెచ్చు తగ్గుల కారణంగా శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, ఎగ్జిమా, బీపీ, కొవ్వు, అధిక బరువు... ఇలా 28 రకాల వ్యాధులు వస్తున్నట్లు గుర్తించారు. ఉదాహరణకు రుమినోకాకస్ బ్యాక్టీరియా అధికశాతంలో ఉంట బీపీ పెరుగుతున్నట్లు తేలింది. దీని ఆధారంగా ఆ మైక్రోబయోమ్ సమ్మేళనంలో మార్పులు చేయగలగడం ద్వారా వ్యాధుల్ని నిరోధించగలిగేందుకు ప్రయత్నిస్తున్నారు సంబంధిత శాస్త్రనిపుణులు.

## చెలి చిట్కా

★ మధుమేహానికి నాగముషిణిచెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు. ★ నారింజ పెచ్చులు 4 గ్రాములను సుమారు 150 నీటిలోవేసి నీరు నాలుగవ వంతువరకు ఇగురునట్లు కాచి వడబోసి ఆ కషాయాన్ని సేవిస్తే గర్భస్రావం జరగకుండా నివారిస్తుంది. ★. ఉలిపిరి వుననవారు పులిపిర్తు వున్నచోట ఉత్తరేణి ఆకు రుద్దాలి. ఇలా ప్రతిరోజూ కొంతకాలం చేసేనత మంచి ఫలితం

# బకెట్టే పూలవాజుగా..







ఇంట్లో మొక్కలు, పూలు ఉంటే వచ్చే అందమే వేరు కదా! వాటిని చూస్తుంటే వాతావరణం ప్రశాంతంగా అనిపించడమే కాదు, ఆకర్షనీయంగానూ ఉంటుంది. అందుకోసమే.. ఇంట్లోనూ, ఆఫీసుల్లోనూ భిన్న ఆకృతుల్లో ఉండే వాజుల్ని ఎంచుకుని వాటిల్లోపూల కొమ్మల్ని అందంగా సర్దేస్తారు. అలాగని అందులో వైవిధ్యం కనిపించకపోతే ఏం బాగుంటుంది అంటోంది ఈ తరం. ఇంట్లో ఉండే ప్రతి వస్తువవూ ఓ అందమైన కళాఖండంగా ఉండాలని కోరుకుంటోంది. ఫ్లవర్ వాజుల్ని ఎంచుకునే విషయంలో తమ సృజనాత్మకతకు పదునుపెడుతోంది. స్టీలు, ఇత్తడి బకెట్లను ఇందుకోసం ఎంచుకోవడంతో.. ఇప్పుడు ఈ బకెట్ వాజులే ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఆ మధ్య సోనమ్ కపూర్ తన హోమ్ టూర్‌లో భాగంగా స్టీల్ బాల్టీ(బకెట్) గురించి ప్రత్యేకంగా చెప్పుకొచ్చింది. వీటిలో పూలు, మొక్కలను ఉంచి టేబుల్ మీద ఉంచితే చాలు. అటు సంప్రదాయం, ఇటు ఆధునికత కలబోతగా కనిపిస్తుంది. ఇత్తడి, స్టీలుని అంటే ఖరీదేమో అని ఆలోచించక్కర్లేదు. ప్రత్యేకించి కొనకున్నా, ఇంట్లో ఉన్న వాటినే ఇందుకు ఉపయోగించుకోవచ్చు. భలే చూడముచ్చటగా ఉన్నాయి కదూ..
















# దీపదానం

## ఆధ్యాత్మికం

పరమ పవిత్రమైన కార్తీక మాసం ఆధ్యాత్మిక సాధనకు, మోక్షసాధనకు విశిష్టమైనది. ఆధ్యాత్మిక పరంగా ఈ మాసానికి అపారమైన ప్రాముఖ్యత ఉంటుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం కార్తీకమాసంలో స్నానం, దానం, జపం, ఉపవాసం, దీపారాధన, దీప దానం వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. అసలు దీప దానం అంటే ఏమిటి? దీపదానం చేయడం వల్ల ఎలాంటి ఫలితాలు ఉంటాయి శివకేశవుల ప్రీత్యర్థంశివకేశవులకు ప్రీతికరమైన కార్తీకమాసం నెల రోజుల పాటు భక్తులు విధిగా దీపాలు వెలిగించి పరమేశ్వరుడి అనుగ్రహం కోసం పూజలు చేస్తారు. అలాగే విష్ణువు, లక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తారు. ఈ మాసంలో ఆలయాల్లో, తులసి దగ్గర నెయ్యి దీపం వెలిగించడం, దీప దానం చేయడం ద్వారా మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. అసలు దీప దానం ఎందుకు చేస్తారు? దీని వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నాయి. జ్ఞానోదయాన్ని కలిగించే దీపం కార్తీకమాసంలో దీపం దానం చేయడం వల్ల విశేషమైన ఫలితాలు లభిస్తాయి. దీప దానం ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందిస్తుంది. జ్వాల మనలోని జ్ఞానాన్ని సూచిస్తుంది. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం ప్రసాదించమని కోరుకుంటూ దీప దానం చేస్తారు. శివాలయంలో కాని విష్ణు ఆలయంలో కానీ నెయ్యి దీపాలు దానం చేయడం వల్ల అంతర్గత శాంతి పెరుగుతుంది. శ్రేయస్సు, అదృష్టాన్ని ఇచ్చే దీపదానం కార్తీకమాసంలో దీప దానం చేయడం వల్ల శ్రేయస్సు, అదృష్టం వృద్ధి చెందుతాయి. తలపెట్టిన అన్ని పనుల్లో విజయం చేకూరుతుంది. ఆర్థిక ఇబ్బందులను తొలగించి ఐశ్వర్య ప్రాప్తిని కలిగిస్తుంది. తొలగిపోయే ప్రతికూలతలుకార్తీక మాసంలో దీప దానం చేయడం వల్ల తరతరాల నుంచి వస్తున్న పాపాలు తొలగిపోతాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతికూలతల నుంచి విముక్తి కలుగుతుంది. దీపదానం వలన పాపపరిహారం కలిగి మనసు, శరీరం, ఆత్మ శుద్ధి అవుతుంది. ఆరోగ్య కారకం దీపదానం కార్తీకమాసంలో ఆలయాలలో దీపం దానం చేయడం వలన అనారోగ్య సమస్యల నుంచి విముక్తి లభించి స్వస్థత చేకూరి, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మనోభీష్ట సిద్ధి కార్తీక మాసంలో చేసే దీపదానం వలన దైవానుగ్రహంతో తెలిసీ తెలియక చేసిన పాపాలు నశించిపోయి, సానుకూల శక్తులు పుంజుకుంటాయి. ప్రతి పనిలో అనుకూలత లభించి సకల మనోభీష్టాలు నెరవేరుతాయి. దీపదానం చేయాలనుకునే వారు తలారా స్నానం చేసి సమీపంలోని శివాలయానికి కానీ విష్ణువు ఆలయానికి కానీ వెల్లి రెండు మట్టి ప్రమిదలు కానీ, వెండి కాని, ఇత్తడి కాని రెండు కుందులలో ఆవు నీటిని పోసి రెండు వత్తులు వేసి దీపారాధన చేసి సమంత్రక పూర్వకంగా బ్రాహ్మణుల సమక్షంలో దీపాలను దానం చేయాలి.



# పట్టు చీరలు పదిలంగా ఉండాంటే..

**ఎంతో ఖరీదైన పట్టు చీరలను మహిళలు కట్టుకోవటం కంటే అల్మారాల్లోనే ఎక్కువ రోజులు దాచుకుంటూ ఉంటారు.** ఏదో ఫంక్షన్‌కు కాసేపు కట్టుకుని మళ్లీ అల్మారాకే పరిమితం చేస్తారు. మరి అలాంటి పట్టుచీరలను పదేపదే ఉతకటం సాధ్యం కాదు. కాబట్టి... కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మనసుకు నచ్చిన చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవచ్చు. అదెలాగంటే...పట్టు చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవాలంటే...



ఒకసారి వాడిన చీరను రెండు మూడు గంటలసేపు నీడలో గాలి తగిలేలా ఆరేయాలి. ఆ తరువాత పైట చెంగు లోపలివైపు వచ్చేలా మడతపెట్టాలి. పైటంచు భాగం లోపలివైపు ఉంటే మంచిది. పొడిగా ఉండే తెల్లటి కాటన్ లేదా మస్లిన్ వస్త్రంలో చుట్టి బీరువాలో పెట్టాలి.

పట్టుచీరలను మూడు నెలలకోసారి బయటకు తీసి కాసేపు నీడపట్టున ఆరేయాలి. ఆ తరువాత గతంలో వేసిన మడతను మార్చాలి. ఒకే మడతలో ఎక్కువ రోజులుంటే పోగులు తెగిపోవచ్చు.

వీటిని డ్రైక్లీనింగ్‌కు ఇవ్వాలి. చీర మీద కాఫీ, టీ మరకలు పడితే అక్కడ రెండు చుక్కలు షాంపూ వేసి చన్నీటితో శుభ్రం చేయాలి.

పట్టుచీరలను హ్యాంగర్‌లకూ తగిలించొచ్చు. కానీ హ్యాంగర్‌కు ఒక్క చీరే ఉండాలి. వేరే హ్యాంగర్లకు మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. స్టీలు/ ఇనుప హ్యాంగర్ల వల్ల చీరలపై మెటల్ మరకలు పడే ప్రమాదముంది కాబట్టి చెక్క హ్యాంగర్లనే వాడాలి. నాఫ్తలిన్ ఉండలను వేసి మూటకట్టి చీరల మధ్య పెడితే పురుగుల బెడద ఉండదు. మంచి పరిమళమూ వస్తుంది. అలాగే ఎండు వేపాకులను మూటకట్టి చీరల అడుగున పెట్టాలి. దీనివల్ల చిన్నచిన్న పురుగులు దరిచేరకుండా పట్టుచీరలకు చిల్లులు పడకుండా ఉంటాయి.

# ఎముకల దృఢత్వానికి గుమ్మడి గింజలు

గుమ్మడి గింజలను మిఠాయిల్లో వేస్తాం కానీ., విడిగా పెద్దగా తినం. నిజానికి ఇవి కూడా బాదం, జీడిపప్పుల్లానే బలాన్నిస్తాయి. వీటిలో భాస్వరం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, మాంగనీస్, కాపర్, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్లు ఉన్నాయి. గుమ్మడి గింజలు తినడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుంది. టైప్ 2 మధుమేహం నుంచి ఉపశమనం లభిస్తుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. ఊబకాయం రాదు. ఆరోగ్యంగా ఉంటాయి. వీటిలోని పీచు జీర్ణప్రక్రియను మెరుగుపరిస్తే ట్రిప్టోఫాన్, అమినో యాసిడ్స్ చక్కగా నిద్రపట్టేలా చేస్తుంది.



గుమ్మడి గింజలు రొమ్ము క్యాన్సర్ను నివారించడంలో తోడ్పడతాయి. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. వీటిలో ప్రొటీన్ల శాతం ఎక్కువగా ఉండటాన తగినంత మోతాదులోనే తినాలి. ఒక్కోసారి ఇవి గొంతులో అడ్డుపడి ఊపిరాడకుండా చేసే అవకాశం ఉంది. కనుక నెమ్మదిగా తినాలి. ఈ గింజలను పచ్చిగానూ తినొచ్చు, వేయించి తినొచ్చు. స్వీట్లు, కూరలు, సలాడ్స్, స్మూథీస్లో వేస్తే అదనపు రుచి, బలం.




# వన్డే సిరీస్ పాకిస్థాన్ కైవసం

## 2-1 తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో పాక్ చాలా రోజుల తర్వాత తమ స్థాయి మేర రాణించింది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై మట్టి కరిపించి వన్డే సరీస్‌ను కైవసం చేసుకోవడం విశేషం. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను పాకిస్తాన్ 2-1 తేడాతో ఆధిక్యం సంపాదించింది. ఆదివారం జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 31.5 ఓవర్లలో 140 పరుగులకే కుప్ప కూలింది. పాక్ పేసర్లు షాహీన్ అఫ్రిది 3/32, నసీం షా 3/54, హారీస్ రౌఫ్ 2రు24, మోహ్మద్ హస్నైన్ 1/24తో ఆస్ట్రేలియా పతనాన్ని శాశించారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో సీన్ అబాట్ 30 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, మాథ్యూ షార్ట్22 పరుగులు, ఆరోన్ హార్డీ 12 పరుగులు, ఆడమ్ జంపా 13 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 12 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోరు చేశారు. జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ 7 పరుగులు, కెప్టెన్ జోస్ ఇంగ్లీస్ 7 పరుగులు, కూపర్ కన్నోలీ 7 పరుగులు, మార్కస్ స్టోయినిస్ 8 పరుగులు చేయగా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, లాన్స్ మోరిస్ ఒక్క పరుగు కూడా దారుణంగా విఫలమయ్యారు. అనంతరం 141 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్ 26.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింఇ. పాక్ ఇన్నింగ్స్‌లో సైమ్ అయూబ్ 42 పరుగులు, అబ్దుల్ల షఫీక్ 37 పరుగులతో రాణించగా, బాబర్ అజమ్ 28 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 30 పరుగలు చేసి అజేయంగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో లాన్స్ మోరిస్‌కు 2 వికెట్లు దక్కాయి. కాగా, ఈ సిరీస్‌లో తొలి వన్డేలో ఆస్ట్రేలియా గెలుపొందగా, పాకిస్థాన్ వరుసగా రెండు, మూడు వన్డేల్లో జయకేతనం ఎగురవేసింది.



# ప్రపంచ ఛాంపియన్ పంకజ్

## 28వ సారి టైటిల్ సాధించిన భారత్ స్టార్

**హైదరాబాద్:** భారత్ దిగ్గజ క్యూయిస్టు, స్టార్ ఆటగాడు పంకజ్ అధ్వానీ ప్రపంచ ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించాడు. తనకు సాటి మరెవరూ లేరని మరోసారి నిరూపించారు. ఒకటి కాదు, రెండు కాదు, పది కాదు, 28 సార్లు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌గా నిలిచి కొత్త చరిత్ర లిచంచాడు. దోహ వేదికగా ముగిసిన ఐబీఎస్ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో పంకజ్ 4-2తో ఇంగ్లండ్‌కు చెందిన రాబర్ట్ హాల్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. ఆసక్తికరంగా సాగిన తుది పోరులో హాల్ తొలి గేమ్‌ను కైసవం చేసుకోగా, ఆ తర్వాత పంకజ్ అద్భుతంగా పుంజుకున్నాడు. రెండు, మూడు గేములు గెలిచి జోరు మీదున్న పంకజ్‌కి రాబర్ట్ హాల్ నాలుగు, ఐదు గేముల్లో చెక్ పెట్టాడు. దీంతో వీరిద్దరి మధ్య పోరు ఉత్కంఠభరితంగా మారింది. చివరి గేమ్‌లో గెలిచిన పంకజ్ టైటిల్‌ను తన ఖాతాలో మరోసారి వేసుకున్నాడు. కాగా 2016 నుండి వరుసగా ప్రపంచ టైటిళ్లు కొల్లగొడుతున్న పంకజ్‌కు ఇది వరుసగా 7వ ప్రపంచ టైటిల్ కావడం విశేషం. పంకజ్ సుదీర్ఘ ఫార్మాట్‌లో 9 సార్లు టైటిల్‌ను గెలుచుకున్నాడు. గతంలో అతడు పాయింట్ల ఫార్మాట్‌లో 10 సార్లు, లాంగ్ ఫార్మాట్‌లో 8 సార్లు, స్నూకర్‌లో 8 సార్లు, టీమ్ ఫార్మాట్‌లో ఒకసారి ప్రంచ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక 1999లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన పంకజ్ ఇంగ్లండ్‌లో జరిగిన ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నడు. 2005లో ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. గ్రాండ్ డబుల్ సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించి భారత్‌కు బంగారు పతకాన్ని అందించాడు. 2010 ఆసియా క్రీడల్లో సింగిల్స్‌లో పాల్గొని స్వర్ణాన్ని సాధించాడు. 2006 ఆసియా క్రీడల్లోనూ స్వర్ణం కైవసం చేసుకున్నాడు.



## ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ సూపర్ లీగ్‌లో..

# 1000వ మ్యాచ్ డ్రా

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) చరిత్రలో 1000 ఫుట్‌బాల్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్, చెన్నాయిస్ ఫుట్‌బాల్ క్లబ్ మధ్య జరిగిన పోరులో 1-1 గోల్స్‌తో డ్రా అయింది. ముంబై జట్టు తరపున నాదన్ రోడ్రిగ్స్ 53వ నిమషంలో ఒక గోల్ సాధించగా, చెన్నైయన్ జట్టు తరపున కెప్టెన్ ర్యాన్ ఎడ్వర్డ్స్ 60వ నిముషంలో ఏకైక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్లు పోరాడాయి. ఇరు జట్లు చెరో 14 షాట్లు ఆడగా, అందులో ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా నాలుగేసి సార్లు దాడులు చేశాయి. ముంబై జట్టు చిన్న చిన్న పాస్‌లతో ముందుకు సాగగా, చెన్నాయన్ జట్టు 15 ఫౌల్స్ చేసింది. ఈ ఫలితంతో 8 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 3 పరాజయాలు, 2 డ్రాలు నమోదు చేసుకున్న చెన్నాయన్ జట్టు 12 పాయింట్లతో పట్టికలో 4వ స్థానానికి చేరగా, 10 పాయింట్లు ఖాతాలో ఉన్న మంబై జటుటన 8వ స్థానంలో ఉంది. ఇక ఈస్ట్ బెంగాల్, మొహమ్మదాన్ స్పోర్ట్స్ క్లబ్ మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కూడా 0-0తో డ్రాగా ముగిసింది. ఇరు జట్లు గోల్ సాధించడంలో విఫలమయ్యాయి.







# టి20లో ఇంగ్లండ్ శుభారంభం

## 8 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. బార్బోడస్ వేదికగా జరిగిన తొలి టీ20లో వెస్టిండీస్‌పై 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. విండీస్ బ్యార్లలో నికోలస్ పూరన్ 38 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రస్సెల్ 30 పరుగులు, రొమారియో షెపర్డ్ 35 పరుగులతో రాణించారు. మిగిలిన బ్యాటర్లలో బ్రాండన్ కింగ్ 3 పరుగులు, ఈవెన్ లీవ్స్ 13 పరుగులు, రూథర్‌ఫర్డ్ 2 పరుగులు, అచల్ హుస్సేన్ 2 పరుగులుతో సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, సిమ్రాన్ హెట్‌మయర్, షామర్ జోసెఫ్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. ఇక ఇంగ్లండ్ బౌలర్లలో షకీబ్ మహ్మద్ 4 వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ 3 వికెట్లు, ఓవర్టన్, లివింగ్ స్టోన్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 183 పరుగుల భారీ లక్ష్యాన్ని 16.5 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయిన ఇంగ్లండ్ ఊదిపడేసింది. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. 54 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, జాకబ్ బెతల్ 58 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు. వెస్టిండీస్ బౌలర్లలో మోటీ, షెపర్డ్ తలా ఒక వికెట్ మాత్రమే సాధించారు.




## ఐపిఎల్ మెగా వేలంలో..

# ఈ ప్లేయర్లు టూ మచ్ కాస్ట్

## టీమిండియాలో వీరు లక్కీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి ఆటగాళ్ల మెగా వేలానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల చివరి వారంలో మెగా వేలం జరగనున్నందున ఫ్రాంచైజీలు సత్తా కలిగిన ఆటగాళ్లపై దృష్టి సారించాయి. ఈ మెగా వేలం కోసం మొత్తం 1,574 మంది ప్లేయర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 1,165 మంది భారత్‌తో పాటు, మరో 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. వీరిలో కొందరు ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఎదురుకానుంది. దీంతోఅత్యంత ఖరీదైన ఐదుగురుప్లేయర్లపై వివిధ ఫ్రాంఛైజీలు దృష్టిసారించాయి. ఐపీఎల్-2016 నుండి ఢిల్లీ క్యాపిటల్స్‌లో రిషబ్ పంత్ కీలకంగా వ్యవహరించాడు. అయితే అనూహ్యంగా ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకోకుండా అతడిని విడుదల చేసింది. ఈసారి వేలంలో రిషబ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ భారీగా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది. రిషబ్ కోసంఇతర ఫ్రాంచైజీలు సైతంకొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నాయి. వేలంలో పెద్ద బిడ్‌లు వేయడానికి కూడా వెనుకాడని పరిస్థితి ఉంది. పంత్ ఎలాంటి ప్రమాదరకమైన ఆటగాడో అనేది తెలిసిన ఫ్రాంచైజీలు అతని కోసం ఎదురు చూస్తున్నాయి. అలాగే గత ఐపీఎల్ లో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ 3వ టైటిల్ గెలుచుకుంది. అయినప్పటికీ కోల్‌కతా అతనిని ఉంచుకోలేదు. పెద్ద ఫ్రాంచైజీలు ఇప్పటికే శ్రేయస్‌తో టచ్‌లోఉన్నాయి. అతనిని తమజట్టుకు కెప్టెన్సీ చేయాలని కోరుతున్నాయి. దీంతో వేలంలో ఈ భారత్ ఆటగాడిపై కోట్లు కురిపించేందుకు రెడీ అవుతున్నాయి. ఇక చాలా కాలం తర్వాత ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్ జోస్ బట్లర్ కూడా వేలంలో అమ్మకానికి రానున్నాడు. ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టులోబట్లర్ వంటిప్రమాదకరమైన బ్యాట్స్‌మన్‌ను చేర్చుకోవాలని చూస్తున్నాయి. ఈ సారి అతడిని రిటైన్ చేయకూడదని రాజస్థాన్ రాయల్స్ నిర్ణయించుకోవడం ఆశ్చర్యపరిచింది. బట్లర్ ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో ఆడిన 17 మ్యాచ్‌ల్లో 7 సెంచరీలు, 19 హాఫ్ సెంచరీలతో కలిపి మొత్తం 3582 పరుగులు చేశాడు. ఇతనికోసం వివిధ ఫ్రాంఛైజీలు ఎంత సొమ్ము అయినా ఖర్చు చేసేందుకు వెనుకాడడం లేదు. కాగా ఐపీఎల్-2025 కోసం లక్నో సూపర్ జెయింట్స్ కేఎల్‌రాహుల్‌ను రిటైన్ చేయలేదు. ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుని రాహుల్‌ను బయటకు పంపించింది. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యహరించిన అనుభవం రాహుల్‌కు ఉంది. అతని సామర్థ్యాన్ని చూసి చాలా ఫ్రాంచైజీలు అతడిని తమ జట్టులో భాగం చేయాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. అలాగే లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ గత 6 సీజన్లలో పంజాబ్ కింగ్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. కానీ ఈ సారి ఫ్రాంచైజీ అతన్ని రిటైన్ చేయలేదు. ఇది పంజాబ్ పెద్ద తప్పిదం చేసినట్లయింది. మెగా వేలంలో అర్షదీప్ వంటి ప్రతిభావంతులైన బౌలర్‌ను కొనుగోలు చేయడం ఆ ఫ్రాంఛైజీకి అంత సులభం కాదు. అతడు 65 మ్యాచ్‌ల్లో 76 వికెట్లు తీశాడు. అనేక ఇతర ఫ్రాంచైజీలు అర్ష్‌దీప్‌ను కొనుగోలు చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

## వాణిజ్యం

# ఈక్విటీల్లోనూ క్రెడిట్ కార్డు యూసేజ్

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారతదేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగింది. ప్రస్తుతం కార్డుల వినియోగం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంటుందని నిపుణులు సైతం హెచ్చరించిన సంగతి తెలిసిందే. సాధారణంగా షాపింగ్, కిరాణా కొనుగోళ్లు, గృహోపకరణాల కొనుగోళ్లకు ప్రధానంగా క్రెడిట్ కార్డులను భారతీయులు ఉపయోగిస్తుంటారు. వీటిని ఎక్కువగా క్యాష్ బ్యాక్స్, రివార్డ్స్, ఇఎంఐ ఎంపికల కోసం ఉపయోగిస్తుండటం మనకు సాధారణంగా తెలిసిందే. క్రెడిట్‌కార్డులు సాధారణంగా 40రోజులు క్రెడిట్ సైకిల్ కలిగి ఉంటాయి. ఈ కాలంలో యూజర్లు తమకు అవసరమైన వస్తువులను ధరలు చూడకుండా కార్డు సహాయంతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేయటం మనం గమనిస్తూనే ఉన్నాం. అయితే ఈ ఆర్థిక సాధనాన్ని పెట్టుబడి



కోసం ఉపయోగించవచ్చనే విషయం మనలో చాలా మందికి అస్సలు తెలియదు. అయితే పెట్టుబడులకు దీనిని సద్వినియోగం చేసుకోవటం వల్ల కార్డు ద్వారా అదనపు ఆదాయాన్ని, సంపదను సృష్టించుకోవటానికి వెసులుబాటు ఉంటుంది. ఉదాహరణకు మార్కెట్లో ఆకర్షనీయమైన వాల్యుయేషన్ ఉన్న షేర్లను గమనించినప్పుడు దానిలో ఇన్వెస్ట్ చేయాలని చాలా మందికి అనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో తమ వద్ద లిక్విడిటీ తక్కువగా ఉండటంతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. దీనిని అధిగమించటానికి క్రెడిట్ కార్డును వినియోగించవచ్చు లేదా సదరు మొత్తాన్ని కార్డుపై రుణంగా పొందవచ్చు. అప్పు చేసి డబ్బును పెట్టుబడిగా పెట్టడం సరైనది కానప్పటికీ కొన్ని సందర్భాల్లో మాత్రం ఆచరణీయమైన ఎంపికగా అన్వేషించవచ్చు. స్వల్పకాలిక ఫైనాన్సింగ్: సమీప భవిష్యత్తులో స్టాక్ పెరుగుతుందని మీకు ఖచ్చితంగా తెలిస్తే.. దీని నుంచి మంచి రాబడిని మిస్ కాకూడదు అనుకు న్నప్పుడు మీరు పెట్టుబడి ప్రయోజనం కోసం క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించవచ్చు. అయితే ఇది ప్రమాదకరమైన ఎంపిక ఎందుకంటే ఇన్వెస్టర్ అంచనాలు తప్పితే నష్టాలతో పాటు ఫైనాన్స్ క్రంచ్ లిక్విడిటీ సమస్యలను కలిగించే ప్రమాదం ఉంది. అధిక నిల్వలను నివారించడం: మీరు పెట్టుబడి కోసం క్రెడిట్‌ని ఉపయోగించాలని ఎంచుకుంటే సకాలంలో మొత్తం బిల్లు చెల్లించటానికి డబ్బు ఉండేలా చూసుకోవటం ఉత్తమం. లేకపోతే లేటు పేమెంట్ల వల్ల కట్టాల్సి వచ్చేవడ్డీలభారం స్టాక్ పెట్టుబ డుల నుంచి వచ్చిన లాభాలను ఆవిరి చేస్తుంది. నగదు అడ్వాన్స్: మీరు క్రెడిట్ కార్డ్ నుండి నగదు అడ్వాన్స్ కూడా తీసుకోవచ్చు. పెట్టుబడి కోసం డబ్బును ఉపయోగించవచ్చు. ఇది సాధారణంగా అధిక రుసుములు, వడ్డీ రేట్లతో వచ్చి ఖరీదైన ఎంపికగా మారుతుంది. అందువల్ల క్రెడిట్ కార్డుపై తీసుకునే లోన్ అధిక వడ్డీతో వచ్చినప్పుడు వచ్చే నష్టాలను ఇన్వెస్టర్లు ముందుగానే గుర్తించటం మంచిది. స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం అనేది స్వాభావిక నష్టాలను కలిగి ఉంటుంది. అరువు తెచ్చుకున్న డబ్బును ఉపయోగించడం వలన ఆ నష్టాన్ని పెంచుతుందని గుర్తించాల్సిన అంశం.

# ఎఐ, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో పెరిగిన ఆఫర్లు

**ముంబై, నవంబరు 10:** ఎఐ, మెషిన్ లెర్నింగ్ (ఎఐ) వంటి నూతన టెక్నాలజీతో అక్టోబర్‌లో వైట్ కాలర్ జాబ్స్ 10శాతం పెరిగాయని నౌక్రి జాబ్‌స్పీక్ ఇండెక్స్ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ అండ్ గ్యాస్ (18%), ఫార్మా అండ్ బయోటెక్ (12%), ఎఫ్ఎంసిజి (8%), ఐటి (6%) ఈ నాలుగింటిలో గత ఏడు నెలల్లో ఐటీ ఉద్యోగ నియామకాల్లో గణనీయమైన వృద్ధి నమోదు చేసింది. ఎఐ, ఎంఎల్ రంగాల్లో అసాధారణంగా 39% వార్షిక, 2% నెలవారీ వృద్ధిని సాధించాయి. వైట్ కాలర్ నియామకాల్లో 28% పెరుగుదలతో ఐటి యునికార్న్లు అద్భుత పనితీరును ప్రదర్శిస్తున్నాయి. మొత్తంమీద గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు) 17% వార్షిక పెరుగుదలతో స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. ఈ జిసిసిలలో కోల్‌కతా 68.46% వృద్ధి, అహ్మదాబాద్ 47.68% వృద్ధితో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెంటర్లుగా నిలిచాయి. అంతర్జాతీయ కంపెనీలు భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయని తాజా సూచీలు నిర్ధారిస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో డేటాసెంట్రిక్ రోల్స్ నియామకాలు అక్టోబరులో వృద్ధికి దారితీశాయని ఇండెక్స్ హైలైట్‌చేసింది. 24% వార్షిక వృద్ధితో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో 16 శాతంతో తెలంగాణ, 12 శాతంతో కర్ణాటక, 9 శాతంతో ఆంధ్రప్రదేశ్, 7 శాతంతో కేరళ నిలిచాయి. హైదరాబాద్, చెన్నై రీసెర్చ్ అండ్ అనలిటిక్స్ ఇండస్ట్రీ నియామకాల్లో అగ్రగామిగా ఉన్నాయి. ఇవి వరుసగా 51, 50ఆకట్టుకునే రీతిలో వృద్ధిని కొనసాగిస్తున్నాయి. కొచ్చిన్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ) 40శాతం వార్షిక పెరుగుదలను సూచిస్తుంది. 2024లో మందగమనంలో సాగుతున్న ఫ్రెషర్స్ నియామకాలు అక్టోబర్‌లో 6% వార్షిక పెరుగుదలతో సానుకూలంగా మారింది. ఆర్కిటెక్చర్ అండ్ ఇంటీరియర్ డిజైన్‌లో 57%, కెపిఒ అండ్ అనలిటిక్స్ 39%, అగ్రికల్చర్ అండ్ డైరీ 36% రంగాలు ఫ్రెషర్స్ నియామకాల్లో పెరుగుదలకు దోహదం చేశాయని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫ్రెషర్స్ నియామకాల్లో వేగం వ్యాపార విస్తరణకు బలమైన సూచికని, రాబోయే గ్రాడ్యుయేట్‌లకు మరిన్ని అవకాశాలను అందిస్తుందని నౌక్రి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ అన్నారు.



# పసిడి పెట్టుబడులతో లాభాలే!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారతదేశ ప్రజలకు బంగారంతో అవినాభావ సంబంధం ఉంది. యేళ్లుగా బంగారాన్ని కేవలం పెట్టుబడిగా కాకుండా ఆభరణాలు వాడడం పరిపాటి. భారతదేశంలో బంగారం లేని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఒక్కసారిగా పెట్టుబడిదారులంతా బంగారం బాట పట్టడంతో సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా బంగారం ధర పైపైకి ఎగబాకింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ విశ్లేషణ ప్రకారం బంగారం ప్రస్తుతం సానుకూలంగా స్థిరంగా ఉంది. పెట్టుబడిదారులకు వారి పోర్ట్‌ఫోలియోలలోని ఇతర విభాగాలలో కొనుగోలు శక్తిలో పతనాన్ని భర్తీ చేయడంలో సహాయపడుతుంది. భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు పెరుగుతున్న ఇంధన వ్యయాలు వంటి అంతరాయాల కారణంగా ద్రవ్యోల్బణ ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ కారణంగా, బంగారం చాలా సురక్షితమైన ఎంపిక అవుతుంది. బంగారం పోర్ట్‌ఫోలియో డైవర్సిఫికేషన్‌లో గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా స్టాక్స్‌లో పెట్టుబడికి వెళ్లే వారు తమ పెట్టుబడిని కొంత మేర బంగారంలోకి మళ్లిస్తే తక్కువ నష్టాలతో బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేటు విధానాలు కూడా బంగారం డిమాండ్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. ద్రవ్యోల్బణం సమయంలో ఆర్థిక వ్యవస్థను మందగించడానికి అనేక కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతాయి. అయినప్పటికీ పెరుగుతున్న వడ్డీ రేట్లు రుణ వ్యయాలను పెంచుతాయి. ఇది వినియోగదారుల వ్యయం తగ్గడానికి, అలాగే ఆర్థిక వృద్ధిని మందగించడానికి దారితీస్తుంది. దీంతో పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లుతారు. కాబట్టి బంగారం ధర పెరుగుతుంది. ముఖ్యంగా యువ పెట్టుబడిదారులు బంగారం సామర్థ్యాన్ని గుర్తించడం ఇప్పటికే ప్రారంభించారని నిపుణులు చెబుతున్నారు. క్రిప్టోకరెన్సీ వంటి అధిక అస్థిరత పెట్టుబడులకు ఇది స్థిరమైన ప్రత్యామ్నాయంగా ఉంది. బంగారం అధిక వృద్ధి స్టాక్స్‌లా వేగవంతమైన రాబడిని అందించనప్పటికీ ఇది దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలకు, ప్రత్యేకించి మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వ్యక్తులకు విలువైనదిగా ఉంటుంది. ఇన్వెస్టర్లు ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా హెడ్జ్, అస్థిరతకు వ్యతిరేకంగా బఫర్ లేదా సంపదను సంరక్షించే మార్గాన్ని కోరుకునే వారు బంగారంలో పెట్టుబడికి ముందుకు వస్తారు. భవిష్యత్‌లో ఎక్కువరాబడి కావాలనే దృష్టితో బంగారం కొనుగోలు చేస్తే మాత్రం ఇది మంచి ఎంపిక కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఉన్న బంగారం విక్రయించాలనుకునే వారికి ఈ ధరలో విక్రయించడం మేలని సూచిస్తున్నారు.



# ఐపిఒకు 'పరమేసు బయోటెక్'

**ముంబై, నవంబరు 10:** ఐపీవో ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద దరఖాస్తు చేసుకున్న పరమేసు బయోటెక్ కంపెనీ, సెబి నుంచి ఆమోదం కోసం వెయిట్ చేస్తున్న కంపెనీ మొక్కజొన్న ఉత్పత్తుల తయారీలోఉంది. కంపెనీ తాజా ఐపీవోద్వారా దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.600కోట్లను సమీకరించాలనిచూస్తోంది. అయితే ఇందులో రూ.520కోట్లకు తాజా ఈక్విటీ ఇష్యూ ఉండగా, మిగిలిన రూ.80 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద కంపెనీ విక్రయించాలని చూస్తోంది. పాంటోమత్ కేపిటల్ అడ్వైజర్స్ ఏకైక బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్. కంపెనీ తాజాఐపీవో నుంచి సమీకరించిన సమీకరించే డబ్బుతో రూ.330 కోట్లను మధ్యప్రదేశ్‌లో కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ రోజుకు 1200 టన్నుల ఉత్పత్తి సామర్థంతో ఏర్పాటు చేయబడనుంది. అలాగే ఇదే క్రమంలో ఐపీవో ద్వారా వచ్చిన సొమ్ములో రూ.85 కోట్లను కంపెనీ తన రుణాల చెల్లింపులకు వినియోగించనుంది. మిగిలిన మెత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించాలని చూస్తోంది. వాస్తవానికి 2011లో స్థాపించబడిన పరమేసు బయోటెక్ దేశంలో మొక్కజొన్న ఆధారిత ప్రత్యేక ఉత్పత్తుల తయారీలో అతిపెద్ద ఆటగాడిగా కొనసాగుతోంది. కంపెనీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో దేశీ మొక్కజొన్న స్టార్చ్, మార్పులు చేసిన మొక్కజొన్న స్టార్చ్, లిక్విడ్ గ్లూకోజ్, మాల్టోడెక్స్‌ట్రిన్ పౌడర్, గ్లూటెన్ ఉన్నాయి.




# ఒరాకిల్‌లో ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, నవంబరు 10:** అమెరికాకు చెందిన ప్రముఖ టెక్ సంస్థ ఒరాకిల్ ప్రపంచ వ్యాప్తంగా కస్టమర్లతో పాటు భారతదేశంలో భారీగా ఉద్యోగులను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ఐటీ నుంచి హెల్త్ కేర్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న టెక్ దిగ్గజం తాజాగా నవంబర్ 1 నుంచి ఉద్యోగుల కోతలకు తెర లేపింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఒరాకిల్ కార్పోరేషన్ దాని ఒరాకిల్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారవిభాగంలో ఉద్యోగుల కోతలు ప్రకటించింది. కొన్ని నివేదికల ప్రకారం ఒరాకిల్ తన వ్యాపారం అంతటా వివిధ విభాగాల్లో భారీగా ఉద్యోగుల కోతలు ఉంటాయని సూచించాయి. అయితే ఈ లేఆఫ్స్ ప్రభావం వందల మందిపై ఉండనున్నట్లు సమాచారం. కొంతమంది అధిక పనితీరు ఉన్నవారితో సహా 15 మంది ఉద్యోగులను లేఆఫ్ చేసినట్లు వెల్లడైంది. తాజా లేఆఫ్స్ వల్ల 15,000 మంది ప్రభావితం అవుతారని తెలుస్తోంది. వందలాది మందికి లేఆఫ్స్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రసిద్ధి చెందిన ఒరాకిల్ గతంలోనూ కొన్ని తొలగింపులను ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్లాక్‌లో చాలా మంది ఉద్యోగులు పోవటం చూస్తుంటే వారాంతం నాటికి మరింత మంది ఉద్యోగుల లేఆఫ్ ఉండొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వేతనం ఎక్కువ స్థాయిలో ఉన్న టెక్కీలను తొలగించి వారి స్థానాల్లో ఫ్రెషర్లను తీసుకునే ఉద్దేశ్యంలో కంపెనీ ఉన్నట్లు ఒకరు వ్యాఖ్యానించారు. ప్రస్తుత లేఆఫ్స్ అమెరికా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభావితం చేసినట్లు వెల్లడైంది. ఒరాకిల్ ఇతర ఉద్యోగ కోతలను ప్రకటించిన నెల తర్వాత ఈ తాజా రౌండ్ తొలగింపులు వచ్చాయి. ఇందులో అమెరికా, యూరప్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లోని ఉద్యోగులు ఉన్నారు. అతిపెద్ద కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఒరాకిల్ ప్రతి నెల ఉద్యోగుల తొలగింపులను చేస్తూనే ఉంటుందని ఒకరు పేర్కొన్నారు. కంపెనీ ఈ ఉద్యోగ స్థానాలను భారత్ వంటి మార్కెట్లలో తక్కువ ఖర్చుకు దొరికే ఉద్యోగులతో భర్తీ చేయవచ్చని తెలుస్తోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.